


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# ప్రజా బడ్జెట్

## పయ్యావుల పద్దు రూ.3,32,205 కోట్లు






"మా దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదు. ఇది అంకెలకు అతీతం. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాల్ని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించాలన్న మా దృఢ సంకల్పాన్ని బలంగా చాటిచెప్పే ఒక ప్రకటన"

- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

## జోడెద్ల బండిలా అభివృద్ధి-సంక్షేమం

రూపాయి రాక...




## కేటాయింపులు... ఏ శాఖకు ఎంత!

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం: రూ.91,527 కోట్లు

పాఠశాల విద్య: రూ.32,308 కోట్లు

గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్: రూ.22,942 కోట్లు

జలవనరులు: రూ.18,224 కోట్లు

పట్టణాభివృద్ధి: రూ.14,539 కోట్లు


విద్యుత్: రూ.13,934 కోట్లు

హోం: రూ.9,165 కోట్లు

గృహ నిర్మాణం: రూ.6,357 కోట్లు

వైద్యం: రూ.19,306 కోట్లు

రూపాయి పోక...




సమగ్ర విశ్లేషణ లోపలి పేజీల్లో

## మెరుగైన బడ్జెట్ ప్రవేశపెట్టాం

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్యరథం): 'ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ప్రవేశ పెట్టాం. వైసీపీ విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం



పడుతుంది. ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి. ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ... ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నామని, ఒంగోలు పాలకు, అనంతపురం పండుకు బహిరంగ మార్కెట్లో ఎంతో డిమాండ్ ఉందన్నారు. 'రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడంతో ఎమ్మెల్యేలు అంతా సంతోషంగా ఉన్నారు. రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్లో ఇచ్చే నివేదిక ద్వారా వారిని వారికి అద్దంలో చూపిస్తున్నా... ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి సీఎంగా ఉన్న మాదిరిగానే నిక్కచ్చిగా ఉంటా' అన్నారు. బిల్‌గేట్స్ తొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం వచ్చారు. ఇప్పుడు సంజీవని పథకం కోసం మూడోసారి వస్తున్నారు. దీనికి సంబంధించి ఆర్టీజీ కేంద్రంలో ఓ కార్యక్రమం రూపొందించాం.



## రైతును రాజు చేస్తాం

పంచ సూత్రాలతో సేద్యానికి కొత్త ఊపిరి

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అగ్రిటెక్, నీటి భద్రతపై దృష్టి

రూ.13,598 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు

4

## సకుటుంబ సమేతంగా కనుల 'విందు'



3

మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం మధ్యాహ్నం గుంటూరు, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబసభ్యులతో ఆత్మీయ కలయిక నిర్వహించారు. చిన్న పిల్లలకు కబుర్లు చెబుతూ సరదాగా గడిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో 'విందు' భోజనాలు చేశారు.

## నీట్, ఐఐటీల్లో సీట్లు సాధించేలా

# ఎస్టీ విద్యార్థులకు శిక్షణ





- ఎస్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.9 వేలకోట్లు కేటాయింపు
- సేవాలాల్ స్ఫూర్తితో ఆదివాసీల అభివృద్ధి
- సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): నీట్, ఐఐటీల్లో సీట్లు సాధించేలా గురుకులాల్లో ఎస్టీ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆదివాసీ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుల్లో ముందుంటున్నారని, ఉన్నత కొలువులు సాధించాలనే పట్టుదల వారిలో పెరిగిందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకుంటారనడంలో ఎటువంటి సందేహం లేదని అభిప్రాయపడ్డారు. సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. రూ.50 లక్షలు కేటాయించి సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రసంగించారు.

### సేవాలాల్ సిద్ధాంతాలు ఎప్పటికీ ఆదర్శమే

'ఉమ్మడి అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్‌జీనాయక్ తండాలో భీమానాయక్, ధర్మణి మాత దంపతులకు సంత్ శ్రీ సేవాలాల్ జన్మించారు. సేవాలాల్ దూరమై శతాబ్దాలు గడుస్తున్నా బంజారాల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచారు. బంజారాలలో సేవాలాల్ చైతన్యాన్ని తీసుకొచ్చారు. ఆయన సిద్ధాంతాలు ఎప్పటికీ ఆదర్శంగా ఉంటాయి. దేశమంతా తిరిగి బంజారాలాను ఒకతాటిపైకి తీసుకొచ్చారు. సేవాలాల్ సేవలను నెమరువేసుకునే బాధ్యత మనందరిపై ఉంది. ఆయన మన రాష్ట్రంలో జన్మించడం మన అదృష్టం. చిన్నతనంనుంచే సేవాలాల్ సామాజిక సేవతో మెలిగారు. ఎవరైనా ఆకలితో ఉంటే ఆయన వద్దనున్న ఆహారాన్ని పక్కవారికి ఇచ్చి ఆకలి తీర్చిన గొప్ప వ్యక్తి. జంతుబలిని వ్యతిరేకించారు. జంతువులను బలివ్వాలనుంటే ముందు నన్ను బలి ఇవ్వండని అడ్డం నిలిచారు. కానీ ఈ రోజుల్లో ఫోటోలకు జంతువులను బలిఇచ్చి హింసను సమర్థించుకుంటున్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### గిరిజన బిడ్డల్లో పట్టుదల పెరిగింది

'మహిళా సమానత్వం గురించి మనం ఇప్పుడు మాట్లాడుకుంటన్నాం. ఆనాడే స్త్రీ సమానత్వ ఆవశ్యకతను సేవాలాల్ చెప్పారు. తన జీవితాన్ని అరణ్యవాసులు, సంచార జాతులకోసం కేటాయించారు. సంచార జీవనం కాకుండా తండాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించారు. సాయం చేయడం, ప్రకృతిని ప్రేమించడంతోపాటు ధర్మాన్ని పాటించాలని హిత బోధ చేశారు. ఆయన అందరికీ ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తారు. అదేవిధంగా పేదల కోసం పనిచేసిన వ్యక్తి ఎన్టీఆర్. గిరిజన పిల్లలు ఇబ్బందుల్లో ఉన్నారని, వారికి ఉన్నత విద్యను అందించాలని గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు. తర్వాత తండాలను అభివృద్ధి చేయాలని ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాం. గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చేసేందుకు వారి ఉత్పత్తులను ప్రమోట్ చేస్తున్నాం. అరకు కాఫీ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సాధించింది. గిరిజన ప్రాంతాల్లో వనరులకు కొదవలేదు. వాటిని సద్వినియోగం చేసుకోవాలి. ఆదివాసీ ప్రాంతాల్లో పెద్దఎత్తున మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.9,190 కోట్లు ఎస్టీల కోసం కేటాయించాం. సంత్ శ్రీ సేవాలాల్‌లాంటి మహనీయుడిని నిత్యం తలచుకుని సమాజ హితం కోసం ప్రతి ఒక్కరం పని చేయాలి' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు మిరియాల శిరీషాదేవి, తోయక జగదీశ్వరి, చిర్రి బాలరాజు, గిరిజన నేతలు, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



### మహాశివుడి అనుగ్రహంతో

## మంచి జరగాలి

### సీఎం చంద్రబాబు మహాశివరాత్రి శుభాకాంక్షలు

అమరావతి(చైతన్యరథం): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశైల జ్యోతిర్లింగ క్షేత్రం కొలువై ఉన్న పవిత్ర భూమి మన రాష్ట్రం. భక్త సులభుడైన శివుడు ఈ రోజే లింగాకారంలో ఆవిర్భవించాడని శివపురాణం చెబుతోంది. ఈ పర్వదినాన శివారాధన తో మహాశివుని అనుగ్రహం కలిగి అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాను. శివార్చన, జాగరణలతో మహా శివరాత్రిని భక్తిశ్రద్ధలతో జరుపుకుందాం. పరమశివుని అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.



### వార్షిక బడ్జెట్‌కు

## కేబినెట్ ఆమోదం

అమరావతి (చైతన్య రథం): ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం భేటీ అయ్యింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రతులను సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణకు అందజేశారు. 2026-27 వార్షిక బడ్జెట్‌కు సాంప్రదాయంగా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉపక్రమించారు.



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో శనివారం శాసనసభలో కోలాహలం కనిపించింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ఉపక్రమించిన సమయంలోనే -శాసన సభలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబును కలిశారు. సామాన్యుడి సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా జనాకర్షక బడ్జెట్ రూపకల్పనకు అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.







# సకుటుంబ సమేతంగా కనుల 'విందు'

**గుంటూరు, విజయవాడ పార్లమెంటు సెగ్మెంట్ల ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం**



ఉండవల్లి (చైతన్యరథం): ప్రజాప్రతినిధులంతా సకుటుంబ సమేతంగా తరలిరావడంతో ఆత్మీయ కలయిక కనుల 'విందు'గా జరిగింది. ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం మధ్యాహ్నం గుంటూరు, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, వారి కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కుటుంబసభ్యులను స్వాగతించిన లోకేష్ వారితో ఆత్మీయంగా మాట్లాడారు. చిన్నపిల్లలకు కబుర్లు చెబుతూ సరదాగా గడిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు, రాజకీయాలకు దూరంగా కుటుంబ విషయాలు, బాగోగులు, విద్య, క్రీడల గురించి అర్థవంతమైన చర్చలు సాగాయి. చదువు, కెరీర్ ఒక్కటే జీవితం అని అందరూ భావిస్తున్నారని, స్పోర్ట్స్ కూడా కెరీర్‌గా పిల్లలు ఎంచుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని లోకేష్ సూచించారు. అంతా కలిసి ఒకేచోట భోజనం చేస్తూ, మాట్లాడుకున్నారు. మొత్తం నాయకులంతా తమ కుటుంబాలతో తరలిరాగా ఆహ్లాదకరమైన వాతావరణంలో వన భోజనాల్లా కనుల 'విందు'గా సాగింది. లీడర్లు తనకు ఇచ్చిన వినతుల లేటెస్ట్ స్టేటస్ రిపోర్టులను లోకేష్ స్వయంగా వారికి అందజేశారు. తన నియోజకవర్గమైన మంగళగిరి చేనేతను ప్రమోట్ చేయడంలో ఏ ఒక్క అవకాశాన్నీ వదలని మంత్రి నారా లోకేష్... ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులకు మంగళగిరి చేనేత చీరలను కానుకగా అందించారు.

ఈ ఆత్మీయ కలయికకు గుంటూరు ఎంపీ, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (తెనాలి-జనసేన), ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ), ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు), బూర్ల రామాంజనేయులు (ప్రత్తిపాడు), గల్లా మాధవి (గుంటూరు వెస్ట్), నసీర్ అహ్మద్ (గుంటూరు ఈస్ట్), ఆలపాటి రాజేంద్రప్రసాద్ (ఎమ్మెల్సీ), విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య (నందిగామ), శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట), వసంత వెంకట కృష్ణప్రసాద్ (మైలవరం), కొలికపూడి శ్రీనివాసరావు (తిరువూరు),



బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్), గద్దె రామమోహనరావు (విజయవాడ ఈస్ట్), పంచుమర్తి అనురాధ (ఎమ్మెల్సీ) కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.





















# రైతును రాజు చేస్తాం

- పంచసూత్రాలతో సేద్యానికి కొత్త ఊపిరి
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అగ్రిటెక్, నీటి భద్రతపై దృష్టి
- లాభసాటి సేద్యంతోనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం
- యువతను సాగువైపు తిప్పేలా ప్రోత్సాహకాలు
- డిమాండ్ ఆధారిత పంటలవైపు ప్రోత్సాహం
- పోలవరంనుంచి వెలిగొండ వరకు ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం
- ఖరీఫ్ ముందస్తు సాగు, తుఫానుల ప్రభావం తగ్గింపు లక్ష్యం
- వ్యవసాయ, అనుబంధ శాఖలకు రూ.53,752.12 కోట్లు
- 2026 -27 వ్యవసాయ బడ్జెట్ పెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్య రథం): "స్వేదం చిందించి సేద్యం చేసి జనజీవాలకు అన్నం ప్రసాదించే రైతన్నకు నా వందనాలు. దేశానికి ఆహార భద్రతను అందిస్తూ అహర్నిశలు శ్రమించే రైతన్నలకు హృదయపూర్వక నమస్కారాలు. మూడోసారి వ్యవసాయ బడ్జెట్‌ను గౌరవ సభలో ప్రవేశపెట్టే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు" అంటూ శనివారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను ప్రతిపాదించారు. "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వంనుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో సాగుకు కొత్త ఊపిరి పోస్తున్నామన్నారు. శనివారం శాసనసభలో 2026-27 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యవసాయ, అనుబంధ శాఖలకు మొత్తం రూ.53,752.12 కోట్లు బడ్జెట్ ప్రతిపాదిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, 62 శాతం జనాభా వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడిన రాష్ట్రంలో రైతును "రాజు"గా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో 'ఫార్మర్స్ అగ్రిటెక్' కీలక సూత్రంగా తీసుకొని ఏఐ, ఎల్‌వోటీ, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ సాంకేతికతతో వ్యవసాయాన్ని అధిక ఆదాయ రంగంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిమాండ్ మార్పులకు అనుగుణంగా పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ, పురుగు మందులు, ఎరువుల అవశేషాలు లేని అధిక పోషక విలువల పంటల సాగే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పంట కోత అనంతర నష్టాలు తగ్గించి విలువ జోడింపు పెంచడం, గిట్టుబాటు ధరల కల్పన, ప్రకృతి వ్యవసాయం విస్తరణ, రైతు సేవా కేంద్రాల స్థాయిలో పంట ప్రణాళిక అమలువంటి చర్యలతో రైతు ఆదాయం పెంచేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

## లాభసాటి సాగే.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పరిపుష్టి

"వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో 62 శాతం జనాభా, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షమవుతుంది. ఆర్థిక సౌధానికి మూల స్తంభంగా నిలిచిన వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్ఠం చేసి, రైతును "రాజుగా" నిలబెట్టాలనే సంకల్పంతో, ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు మరింత పురోగతి సాధిస్తున్నాయి. యువత వ్యవసాయం వైపు మరలాలి అంటే, వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారాలి. అందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "స్వర్ణాంధ్ర 2047" సాధన కోసం రూపొందించిన పది సూత్రాలలో వ్యవసాయ రంగానికి సంబంధించి "ఫార్మర్స్ అగ్రిటెక్' ముఖ్యమైన సూత్రంగా ఉంది. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలవంటి ఆధునిక సాంకేతికతల ద్వారా, వ్యవసాయాన్ని లాభదాయకంగా, అధిక ఆదాయరంగంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేస్తున్నారు"

## ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి

"ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పుల ఆధారంగా, డిమాండ్ ఆధారిత పంటలను రైతులు సాగు చేసేలా తగు చర్యలు తీసుకోవాలి. ఒకప్పుడు ప్రజలకి మూడు పూటలా తిండి దొరికితే చాలు, ఆ ప్రభుత్వాలు అత్యంత ప్రభావవంతమైన ప్రభుత్వాలుగా భావించబడేవి. కానీ నేడు అంతకుమించి, మన విజనరీ సీఎం పురుగుమందులు, ఎరువుల అవశేషాలులేని, అధిక పోషక విలువలు కలిగిన పంటలను సాగుచేసే ప్రధాన లక్ష్యంతో వ్యవసాయ రంగాన్ని నడిపించడం జరుగుతోంది. అందుకు, ప్రకృతి వ్యవసాయం, డిజిటల్ పద్ధతులు పాటించడం, సాంప్రదాయ పంటల నుండి అధిక ఆదాయం చేకూర్చే పంటల సాగువైపు పంటల మార్పిడి ప్రోత్సహించడం, పండిన పంటకి గిట్టుబాటు ధర కల్పించడం, పంట కోత అనంతర నష్టాలను తగ్గించడం, తద్వారా అధిక విలువ జోడించడం ఈ ప్రభుత్వం యొక్క ప్రాధాన్యాలుగా స్వీకరించాం"

## సాగునీటి భద్రత, ప్రాజెక్టుల పూర్తి దిశగా..

చేతికి వచ్చే పంటను కాపాడుకోవడానికి చినుకు కోసం రైతు ఆకాశం వైపు ఆశగా చూసే దౌర్భాగ్యం పోవాలి. వ్యవసాయం ఋతుపవనాలతో జూదం అనే నానుడి పోవాలి. అందుకు మా విజనరీ సీఎం గారి ముందుచూపుతో అటు స్థిరమైన సాగునీటి సౌకర్యాల కల్పన మరియు బిందు సేద్యం పై ప్రత్యేక దృష్టిసారించాం. పోలవరం, పట్టిసీమ, హంద్రీనీవా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధార-నాగావళి అనుసంధానం, తోటపల్లి, మహేంద్రతనయ, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వంశధార ఫేజ్-1,2, శ్రీశైలం, ధవళేశ్వరం గేట్ల పునరుద్ధరణ, వెలిగొండ, తారకరామతీర్థసాగరం వంటి ప్రాజెక్టులు పూర్తి చేసి, ప్రతి ఎకరాకీ సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాము"

## రాష్ట్ర వ్యవసాయరంగ ప్రగతి... కీలక గణాంకాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17,62,357 కోట్ల రూపాయలు కాగా వ్యవసాయ రంగం వాటాగా 33.20 శాతంతో 5,39,454 కోట్ల రూపాయలు అందించింది. భారతదేశం యొక్క వ్యవసాయం వృద్ధి రేటు .8 శాతం కాగా, మనరాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలవలన, వ్యవసాయరంగ వృద్ధి రేటు 7.83 శాతంగా నమోదయింది. దేశ వ్యవసాయరంగ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటా 10శాతమని గర్వంగా తెలియజేస్తున్నాను.

### 1. వ్యవసాయ శాఖ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిఎస్‌డీపీకి వ్యవసాయం రూ.57406 కోట్ల రూపాయలు (2025-26 మొదటి ముందస్తు అంచనా ప్రస్తుత ధరలలో) అందించింది. వృద్ధి రేటు పరంగా చూస్తే 3.91 శాతంగా నమోదయింది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా, ఈ రంగంలో 15 శాతం వార్షిక వృద్ధిని సాధించేందుకు 11 వ్యవసాయ పంటలను గ్రోత్ ఇంజన్లుగా గుర్తించాం. ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి ఇరవై వేల చొప్పున "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం కింద, 2025-26లో రెండవ విడత వరకు 46.86 లక్షల మంది రైతు కుటుంబాలకు 6,309.44 కోట్ల రూపాయలు చెల్లించాం. 2026-27కుగాను 6,600 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ప్రతిపాదించాం.

ధాన్యం సేకరణకు సంబంధించిన పాత బకాయిలు 1,674.47 కోట్ల రూపాయలను చెల్లించి రైతులను ఆదుకున్నాము. గత ప్రభుత్వంలో, రైతుకు ఉన్న చేదు అనుభవాలను తొలగించి, 2025-26 సీజన్లో 51 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంతో పనిచేశాము. 11.02.2026 నాటికి 10,571 కోట్ల రూపాయలను 7,31,957 మంది రైతుల ఖాతాల్లో జమ చేశాము. అందులో 55 శాతం డబ్బులు 8 గంటలలోపు, 38 శాతం డబ్బులు 8 నుంచి 24 గంటలలో జమ చేశాము. "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో రైతుకి ఆదాయం పెంచేలా, రైతుసేవా కేంద్ర స్థాయిలో ప్రస్తుత రబీ, రాబోయే ఖరీఫ్, రబీ మూడు సీజన్లకు పంట ప్రణాళికను తయారు చేసి అమలు చేయడం జరుగుతుంది. కృష్ణా, గోదావరి డెల్టాలలో ఖరీఫ్ సాగు కాలాన్ని ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. దీనికి రైతుల సహకారం అవసరం. తద్వారా, కోత కాలంలో పంటలు తుఫానుల నుండి రక్షించబడతాయి. భూసారాన్ని అంచనా వేయడానికి ఆరు లక్షల భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశాం. 1,250 మెట్రిక్ టన్నుల సూక్ష్మపోషకాలను ఉచితంగా సరఫరా చేశాం. "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించాం. ఇప్పటివరకు 310 కోట్ల రూపాయలు పెట్టుబడి రాయితీ రైతులకు చెల్లించాము. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 50 శాతం రాయితీతో 136.62 కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ యంత్రాలను సరఫరా చేస్తున్నాము. 80 శాతం రాయితీతో 90.4కోట్ల రూపాయలతో 1,130 కిసాన్ డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాము. ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాలు అద్దె ప్రాతిపదికన రైతులే స్వయంగా పొందే అవకాశం కల్పించాం. 2026-27 బడ్జెట్‌లో వ్యవసాయ యాంత్రీకరణకు మొత్తం 139.65 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. గత సంవత్సరం 182 కోట్ల రూపాయల రాయితీతో నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశాం. 2026-27లో విత్తన రాయితీకి 240 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. 2025-26లో 37.53 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేయగా, 2026-27లో ఎరువుల బఫర్ స్టాక్ నిర్వహణకు 40 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ, సేంద్రీయ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నాము. ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ల నిర్వహణకు 4.66 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం. వరి పంట దిగుబడిని శాస్త్రీయంగా అంచనా వేయడానికి ఉపగ్రహ సాంకేతిక సాయంతో యస్-టెక్ విధానాన్ని రాష్ట్రంలోని 10 జిల్లాలలో అమలు చేస్తున్నాము. 2026-27లో పంటల బీమా పథకం అమలు కొరకు 250 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం 8,489 రైతు సేవా కేంద్రాల నిర్వహణకు 2026-27లో 15.68 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం, వడ్డీ లేని రుణాల పథకానికి 250 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం.

## స్మార్ట్, ప్రెసిషన్ అగ్రికల్చర్

"ఈ -పంట యాప్‌లో తీసుకువచ్చిన కొత్త ఫీచర్ల ద్వారా రైతు తమకు తామే పంట నమోదు చేసుకోవడానికి, ధృవీకరించుకోవడానికి, ఫిర్యాదులు చేయడానికి అవకాశం కల్పించాం. భవిష్యత్తులో రైతులకు సంబంధించిన అన్ని పథకాలను పారదర్శకంగా అందించడానికి, ప్రతీ రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇస్తున్నాము. దీనిద్వారా ఇప్పటికి 46.59 లక్షల మంది రైతుల వివరాలు నమోదు చేశాము. పంటల ఆరోగ్య పర్యవేక్షణలో భాగంగా, 40 లక్షల రైతులకు పంట దశలు, చీడ పీడల హెచ్చరికలు, వాతావరణ సూచనలు మరియు నివారణ చర్యలపై 5 కోట్ల ఎస్ఎంఎస్‌లు పంపి పంట నష్టాన్ని తగ్గించడంలో సహకరించాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉదహరించిన విధంగా "రాజకీయ నాయకత్వం, అనుకూల విధానాలు, రైతుల నేతృత్వంలోని సంస్థలు సమన్వయంగా పనిచేస్తే, విస్తృత స్థాయిలో మార్పు వాస్తవంగా రూపుదిద్దుకుంటుంది. ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది. పురుగు మందులు, ఎరువుల అవశేషాలు లేని అధిక పోషకాహార విలువ కలిగిన ఆహార ధాన్యాలు అందించడానికి, రైతుకు అధిక ఆదాయం కల్పించడానికి, ప్రకృతి వ్యవసాయాన్ని గత దశాబ్ద కాలంగా మన ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వస్తోంది. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ పథకం సాయంతో రాష్ట్రంలోని అన్ని మండలాల పరిధిలో 8,357 గ్రామాల్లో ఏపీసీఎన్ఎఫ్ (ఏపీ కమ్యూనిటీ బేస్డ్ నేచురల్ ఫార్మింగ్) కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబిస్తున్న 12,319 మంది ఛాంపియన్ రైతులను క్షేత్ర స్థాయి రైతు శిక్షకులుగా తయారు చేశాం. వారిలో 66 శాతం మంది మహిళలు ఉండడం విశేషం. ప్రకృతి వ్యవసాయ ఉపకరణాలు అందుబాటులో ఉంచడానికి 1,712 బయో సెంటర్లు ఏర్పాటు చేశాం. 2.83 లక్షల మంది రైతులు, 3.55 లక్షల ఎకరాలలో రసాయన రహిత ఎస్ టు ఎస్ వ్యవసాయాన్ని అనుసరించారు. 10.38 లక్షలమంది ప్రకృతి వ్యవసాయ రైతులు పీజీఎస్ సర్టిఫికేషన్లో నమోదు చేసుకున్నారు. 33 వేల మంది రైతులు స్కోప్-ఆర్గానిక్ ధృవీకరణ పత్రాన్ని పొందారు. 2026-27లో ఏపీసీఎన్ఎఫ్ మొత్తం బడ్జెట్ ప్రతిపాదనలు-208.05 కోట్ల రూపాయలు. రైతు సంక్షేమానికి,

- (మిగతా వివరాలు 5లో)

# రైతును రాజు చేస్తాం

(4వ పేజీ తరువాయి)

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కీలకంగా నిలుస్తున్న వ్యవసాయ శాఖకు 2026-27 వార్షిక బడ్జెట్‌లో మొత్తం రూ12,152.32 కోట్లు ప్రతిపాదిస్తున్నాం"

**2. ఉద్యాన శాఖ:**

పంట పండించే రైతుకు స్థిరమైన ఆదాయ భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. దీనికి ఉద్యాన పంటలే కీలకం. సంప్రదాయ సాగు నుంచి అధిక ఆదాయం ఇచ్చే ఉద్యాన పంటల వైపు రైతులను ప్రోత్సహించడంలో ఉద్యానశాఖ నిబద్ధతతో పనిచేస్తోంది. ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత పెంపుపై దృష్టి సారించి ఉద్యాన రంగాన్ని ప్రభుత్వం ప్రాధాన్య శాఖగా గుర్తించింది. రాష్ట్ర జీఎస్‌డీపీకి ఉద్యాన శాఖ రూ.1,52,952 కోట్లు సమకూరుస్తోంది. పండ్ల ఉత్పత్తిలో 15.6 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉంది. ఆయిల్ పామ్, బొప్పాయి, నిమ్మ, కోకో, టమోటా, కొబ్బరి ఉత్పాదకతలో రాష్ట్రం ప్రథమ స్థానంలో, మిరపలో రెండో స్థానంలో నిలిచింది. 2016లో ముఖ్యమంత్రి చొరవతో అరటి ఎగుమతులు ప్రారంభమై, ప్రస్తుతం 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ఎగుమతులతో రాష్ట్రం ప్రపంచ అరటి మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. రైతుల ఆదాయం పెంచేందుకు కొబ్బరి, పామాయిల్ తోటల్లో కోకోవంటి అంతర పంటలను ప్రోత్సహిస్తున్నాం. పామాయిల్ తోటల పెంపకానికి 2026-27లో 204 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. పశ్చిమ గోదావరి జిల్లాను కోకో హబ్‌గా అభివృద్ధి చేసి, కోకో సిటీ ఏర్పాటు చేసి చాక్లెట్ పరిశ్రమలను రాష్ట్రంలో నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సూక్ష్మసేద్యం అమలులో దేశంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత 5.5 లక్షల ఎకరాలను కొత్తగా సూక్ష్మసేద్య పరిధిలోకి తీసుకొచ్చాం. 2026-27 నాటికి మరో 3.75 లక్షల ఎకరాల లక్ష్యం పెట్టుకున్నాం. ఆటోమేషన్ విధానంతో 18,750 ఎకరాలకు ఈ ఏడాది సబ్సిడీ అందించి, నీరు-ఎరువుల ఆదాతో పాటు రైతుకు అధిక ఆదాయం కల్పిస్తున్నాం. పంటల వైవిధ్యం ద్వారా 2026-27 లో సంప్రదాయ పంటల నుంచి ఉద్యాన, వాణిజ్య పంటల కిందకు 5 లక్షల ఎకరాలు మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2026-27లో సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకానికి 176.50 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు లక్ష కోట్ల విలువైన ప్రాజెక్టును ప్రైవేటు పెట్టుబడులు, కేంద్ర సహకారంతో అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇందులో ప్రభుత్వ వాటా రూ. 30 వేల కోట్లు కాగా, ఉద్యాన అభివృద్ధికి రూ.15 వేల కోట్లు వెచ్చించనున్నారు. ఎనిమిది రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 22 ప్రధాన ఉద్యాన పంటలపై దృష్టి సారించి, నాణ్యమైన మొక్కల సరఫరా నుంచి ఎగుమతుల వరకు సమగ్ర అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉద్యాన విస్తీర్ణాన్ని 8.4 లక్షల హెక్టార్ల నుంచి 14.4 లక్షల హెక్టార్లకు పెంచడం లక్ష్యం. రాబోయే మూడు సంవత్సరాలలో 6 లక్షల హెక్టార్లు, ప్రతి సంవత్సరం 2 లక్షల హెక్టార్ల చొప్పున విస్తరణ జరుగుతుంది. సూక్ష్మసేద్యం, కోత అనంతర మౌలిక వసతులు, మార్కెటింగ్, బ్రాండింగ్, ప్రాసెసింగ్, ఎగుమతుల ప్రోత్సాహం ద్వారా రైతు ఆదాయం పెంపే ఈ ప్రాజెక్టు లక్ష్యం. 2026-27లో ఉద్యానశాఖకు రూ.1,123.86 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ, రైతు సంక్షేమం, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ఉద్యాన రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం"

**3. పట్టుపరిశ్రమ శాఖ**

"సాంప్రదాయంగా పట్టు ఉత్పత్తిచేసే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రెండవ అతి పెద్ద రాష్ట్రం. రాష్ట్రంలో 1.52 లక్షల ఎకరాల్లో పట్టు సాగు చేస్తున్నారు. 2025-26లో 90 శాతం రాయితీతో షెడ్యూల్ తెగల పట్టు రైతులకు 2.98 కోట్ల రూపాయలు, షెడ్యూల్ కులాల పట్టు రైతులకు 1.92 కోట్ల రూపాయలు ఖర్చు చేయడమైనది. 2026-27లో పట్టుపరిశ్రమకు 95.87 కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతిపాదించాం".



**4. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ:**

"రైతు శ్రమ దోపిడీకి గురి కాకూడదు. ఆయన శ్రమ సంపదగా మారాలి." మార్కెటింగ్ శాఖ రైతులకు సరైన ధర కల్పించడానికి, ధరలు స్థిరీకరించడానికి కృషి చేస్తోంది. రాష్ట్రంలో మొత్తం 129 రైతు బజార్లు ఉన్నాయి, మరో 11 రైతు బజార్లు పురోగతిలో ఉన్నాయి. డిజిటల్ రైతు బజార్లను ప్రారంభించి ఇంటివద్దకే నాణ్యమైన కూరగాయలను సరసమైన ధరలకు సరఫరా చేస్తున్నాము. ప్రస్తుతం మార్కెట్లో టమాటా ధరలు తగ్గటంతో రైతులను ఆదుకోవడం కోసం నో లాస్-నో ప్రాఫిట్ క్రింద టమాటాలను సేకరించి రైతుబజార్లలో అమ్ముతున్నాం. దీనికి అదనంగా 8 జిల్లాలలో ప్రధాన పట్టణాలలో మొబైల్ రైతుబజార్ల ద్వారా టమాటా అమ్మకాల్ని ప్రారంభించాము.

రాష్ట్రంలో 5 ప్రాంతాలలో అనగా (1) విశాఖపట్నంలో ఎంవీపీ కాలనీ, (2) గోపాలపట్నం, (3) విజయవాడ, (4) గుంటూరు, (5) తిరుపతిలలో పీపీపీ పద్ధతిలో అత్యాధునిక రైతు బజార్లను నిర్మిస్తున్నాము. ఇందులో వినియోగదారులకు అవసరమైన ఆధునిక సదుపాయాలు, కోల్డు స్టోరేజిలు, డిజిటల్ యాప్ ద్వారా లావాదేవీలు మొదలగు సదుపాయాలు కల్పిస్తాము. రాష్ట్రంలో 5.92 కోట్ల రూపాయలతో 25 రైతు బజార్లను ఆధునీకరణ చేపట్టడంతో మొట్టమొదటిసారిగా ఈ రైతు బజార్లకు ఐఎస్‌వో సర్టిఫికేషన్ లభించింది. గత 20 నెలల్లో రాష్ట్రంలో ఏ పంట ధర తగ్గినా.. ఏ ఒక్క రైతూ నష్టపోకూడదన్న లక్ష్యంతో ధరల స్థిరీకరణకు గత బడ్జెట్‌లో 300 కోట్ల రూపాయలు పెట్టినప్పటికీ, దాదాపు రెట్టింపుగా 588 కోట్ల రూపాయలు ఖర్చుచేసి సుమారు లక్ష మంది రైతులను ప్రభుత్వం ఆదుకుంది. ఇది రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియపరచుచున్నది. ఇందులో తోతాపూరి మామిడి రైతులకు 190 కోట్ల రూపాయలు, కడప కర్నూలు ఉల్లి రైతుల నుంచి ఉల్లి కొనుగోలుకు 17.56 కోట్ల రూపాయలు, ఉల్లి పంట నష్ట పరిహారం కింద హెక్టారుకు రూ.25 వేలు ఉన్న పరిహారాన్ని 50 వేల రూపాయలకు పెంచి ఉల్లి రైతులకు 128.33 కోట్ల రూపాయలు చెల్లించాము. అలాగే, పొగాకు రైతులకు 240 కోట్ల రూపాయలు, కోకో రైతులకు 12 కోట్ల రూపాయలు చెల్లించాం. 2026-27లో ధరల స్థిరీకరణ నిధి కింద 500 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం, కానీ అవసరమైతే అదనంగా ఎంతైనా ఖర్చుపెట్టడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 2026-27లో మార్కెటింగ్ శాఖకు 515.39 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాం".

**5. సహకార శాఖ:**

"రాష్ట్రంలో 2021 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో (ప్యాక్స్) 2017 సంఘాలు 62.34 కోట్ల రూపాయల వ్యయంతో వ్యాపార కేంద్రాలుగా మార్పుచెందాయి.ఇవి డిజిటల్ విధానంలో రోజు వారీ లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఏఐఎఫ్)తో పీఏసీఎస్‌లను బహుళ ప్రయోజన సౌకర్య కేంద్రాలుగా మారుస్తున్నాము. 4.37 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో 780 గోదాములు నిర్మించబడ్డాయి. 2026-27 సంవత్సరానికి సహకారశాఖకు రూ. 209.30 కోట్ల బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాం".

**6. పశుసంవర్ధక శాఖ:**

"రైతులకు వ్యవసాయ ఆదాయంతోపాటు, పాడితో అదనపు ఆదాయం చేకూరుతుంది. మన రాష్ట్రం అపారమైన పశువనరులకు ఆలవాలం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు, పుంగనూరు గోజాతులు, శ్రేష్టమైన నెల్లూరు, మాచెర్ల జాతి గొర్రెలు, అశీల్ జాతి కోళ్ళు సైతం మన రాష్ట్రంలో ఉండడం మనకు గర్వకారణం. గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రోత్సాహంతో పశుపోషకులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 2026-27 నాటికి దేశంలో పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తిలో మొదటి మూడు స్థానాల్లో నిలవాలని మన ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఈ ప్రభుత్వం వచ్చాక, 13,750 పశుఆరోగ్య శిబిరాలను నిర్వహించి 7.34 లక్షల పశువులకు చికిత్స అందించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 26.55 లక్షలకు పైగా కృత్రిమ గర్భధారణలు చేశాము. లింగ నిర్ధారిత వీర్య నాళికల పంపిణీ ద్వారా 9,793 పెయ్య దూడలు ఉత్పత్తి చేయడం జరిగింది. పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఈ సంవత్సరంలో 3.68 కోట్ల వ్యాధి నిరోధక టీకాలు వేశాం. అలాగే 1.71 కోట్ల గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేసి పశు సంపద ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేశాము. పశువుల పోషణకు 1,826 మెట్రిక్ టన్నుల నాణ్యమైన పశుగ్రాస విత్తనాలు, అలాగే 10,007 మెట్రిక్ టన్నుల పశు దాణాను సరఫరా చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో 36,016 గోకులాలు మంజూరు చేశాము. బహువార్షిక పశుగ్రాసం సాగు పథకం ద్వారా 8,193 ఎకరాలలో పశుగ్రాసాలను అందుబాటులోకి తెచ్చాము.

**2026-27 ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదనలు:**

షెడ్యూల్డు కులాలు/ షెడ్యూల్డు తెగలు, పేద పశు పోషకులకు 50,000 గోకులాలను నిర్మించాలని ప్రతిపాదించాం. నూరు శాతం రాయితీపై 2.65 లక్షల ఎకరాలలో బహువార్షిక పశుగ్రాసాల అభివృద్ధికి ప్రతిపాదించాము. వీధి పశువులకు రక్షణ కొరకు 10 లక్షల రూపాయల యూనిట్ ఖరీదుతో జిల్లాకు ఐదు చొప్పున ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో గోశాలలను నిర్మించాలని, ప్రతిపాదించాము. పశుగ్రాస భద్రతకొరకు 22 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. రాయితీపై పాలు పితుకు యంత్రాలు, గడ్డి కత్తిరించు యంత్రాలు, మాగుడు గడ్డి తయారీ యంత్రాలు, పశు దాణా, మాగుడుగడ్డి, పశుగ్రాస విత్తనాలు, ఖనిజ లవణ మిశ్రమాలు సరఫరా చేయడం జరుగుతుంది. పశు వులు/జీవాలు మరణించినట్లైతే పరిహారం చెల్లించడం జరుగుతుంది. 380 పశువైద్యశాలల మరమ్మత్తులు, 400 కొత్త పశువైద్యశాలలు నిర్మాణం దశల వారీగా చేపడతాము. మనుషులకు ఆధార్ ఉన్నట్లుగా పశు వుల గుర్తింపుకు గో-ఆధార్ పథకాన్ని తీసుకువస్తున్నాము. ఫింగర్ ప్రింట్‌వలే పశువుల ముక్కుమీద చర్మం ప్రింట్ ఆధారంగా గుర్తింపుని నమోదు చేస్తాము. దీని ఆధారంగా పశుబీమా ఇతర పథకాలు వర్తిస్తాయి. 2026-27లో పశుసంవర్ధక శాఖకు 1121.26 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదించాం"

**7. మత్స్యశాఖ:**

"చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ 29 శాతం వాటాతో, సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 34 శాతం (21,246 కోట్ల రూపాయలు) వాటాతో దేశంలో ప్రథమ స్థానంలో ఉంది. సుమారు 75 శాతం రొయ్యల ఉత్పత్తి మన రాష్ట్రం నుంచి జరుగుతోంది. 2025-26కు 66.62 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికిగాను జనవరి 2026 నాటికి 53.25 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించబడింది. 2025-26 సంవత్సరానికి మత్స్యరంగంలో 19 శాతం వృద్ధి రేటు సాధించగలమని అంచనా వేయడమైంది. 2026-27 కి 20 శాతం వృద్ధి రేటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. జోన్, నాన్ జోనింగ్ తో సంబంధం లేకుండా అర్హులైన ఆక్వా రైతులకు యూనిట్ కు రూ.1.50పైసలు చొప్పున విద్యుత్ సరఫరా చేస్తున్నాము. 2025-26 సంవత్సరంలో (జనవరి 2025 వరకు) ఆక్వా కల్చర్ రైతులకు విద్యుత్ సబ్సిడీగా 627 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడింది. 2026-27 సంవత్సరానికి అవసరమైన సబ్సిడీ మొత్తం 1,145 కోట్ల రూపాయలు. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 2705 కొత్త ఆక్వా కనెక్షన్లు ఇవ్వబడ్డాయి. సముద్ర మత్స్య అభివృద్ధి: "మత్స్యకార సేవ" పథకం కింద వేట నిషేధ కాల భృతిని కుటుంబానికి 10 వేలు నుండి 20 వేల రూపాయలకు పెంచి 1,21,433 కుటుంబాలకు 242.86 కోట్ల రూపాయలు విడుదల చేశాం. డీజిల్ సబ్సిడీగా 50 కోట్ల రూపాయలతో 21,574 పడవలకు లబ్ధి చేకూరింది. భద్రత కోసం 4,274 పడవలకు ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేసి 27,626 మత్స్యకారులకు రక్షణ కల్పించాం. గ్రావీహ్ కింద 823 పడవ యూనిట్లు సరఫరా చేశాం. జీవవైవిధ్య పెంపు కోసం 22 కృత్రిమ రీఫ్‌లు 7.7 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశాము. ఫేజ్-2లో 162 యూనిట్లకు 50.22 కోట్ల రూపాయలు మంజూరు చేయబడింది.. అత్యంత లాభదాయకమైన సముద్ర నాచు సాగుకు 7 పైలెట్ ప్రాజెక్టులను ప్రారంభించి 1440 మహిళా ఎస్‌హెచ్‌జీలకు శిక్షణ ఇచ్చాము. భవిష్యత్తులో దీనిని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాము. ఆక్వాకల్చర్ అభివృద్ధి: బాపట్ల జిల్లాలో 88.08 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణంలో ఉంది. ఎఫ్ఏవోలతో కలిసి జీఈఎఫ్-8 కింద 110 కోట్ల రూపాయలతో ఐదేళ్ల ప్రాజెక్టు అమలు చేయనున్నారు. మంచినీటి మత్స్య అభివృద్ధి: 481.78 లక్షల చేప పిల్లలను 3,458 జలాశయాల్లో విడుదల చేయడంతో 2.17 లక్షల మత్స్యకారులకు లబ్ధి చేకూరింది. 102 పీఎఫ్‌సీఎస్‌లను ఎఫ్ఎఫ్‌పీవోలుగా తయారుచేసాము.

***2026-27 ప్రతిపాదనలు:*** చేప పిల్లల విడుదల, ఐస్ బాక్సులు, ఫిష్ సీడ్ ఫామ్‌ల నిర్వహణ, పడవల మరమ్మత్తులు, ఏరేటర్లు, కోల్డు స్టోరేజ్‌లు, చెరువుల ఆటోమేషన్ వంటి కార్యక్రమాలు ప్రతిపాదించాం.

***సీఎస్ఎస్ -పీఎంఎంఎస్‌వై:*** హ్యాచరీలు,బయోఫ్లాక్ యూనిట్లు, ఐస్ ప్లాంట్లు, ఫీడ్ మిల్లులు, హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, కృత్రిమ రీఫ్‌లకుగాను 398 కోట్ల రూపాయిలను ప్రతిపాదించాం. పీఎంఎంఎస్‌వై -2 క్రింద కొత్త బోట్లు, వలలు, ఇంజన్లు సరఫరా చేయటానికి చర్యలు తీసుకుంటున్నాము. 2026-27లో మత్స్యరంగ అభివృద్ధికి మొత్తం 523.525 కోట్ల రూపాయిలను ప్రతిపాదించాం.

**8. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం:**

"వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో సాంప్రదాయ విద్య మరియు పరిశోధనలో మార్పులు తీసుకువస్తూ క్లాసు రూము అభ్యసనాన్ని తగ్గిస్తూ క్షేత్రస్థాయి అభ్యసనానికి ప్రాధాన్యత ఇస్తున్నాము. అధిక దిగుబడి ఇచ్చే కొత్త వంగడాల పరిశోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాము. వ్యవసాయ డ్రోన్ పైలెట్ శిక్షణలో డి.జి.సి.ఎ. ధృవీకరణను పొందిన మొదటి వ్యవసాయ విశ్వవిద్యాలయం. ఇప్పటి వరకు 534మంది డ్రోన్ పైలెట్‌లకు శిక్షణ ఇచ్చాం. కుప్పం, బాపట్ల, పల్నాడు,విజయనగరంలో కొత్త కృషి విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను ఐ.సి.ఎ.ఆర్.కు పంపించాం. 2026-27లో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి కోసం రూ.504.11 కోట్లు బడ్జెట్ ప్రతిపాదించబడ్డాయి"

**9. డాక్టర్ వైఎస్ఆర్ ద్యాన విశ్వవిద్యాలయం:**

"నూతన పరిశోధన ప్రాజెక్టుల కొరకు 10.86 కోట్ల రూపాయలతో 11 వేనెటీగల అభివృద్ధి ప్రాజెక్టులను చేపడుతున్నాము.

- (మిగతా వివరాలు 6లో)

# ఇది పురోగతి బడ్జెట్

- విధ్వంసం నుంచి వికాసంవైపు పయనం
- బడ్జెట్ కేటాయింపులతో సూపర్ సిక్స్‌కి ధోకా లేదు
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్




అమరావతి (చైతన్య రథం): ఏపీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్.. గాడితప్పిన వ్యవస్థను ఆర్థిక సంక్షోభంనుంచి పురోగతి వైపు, విధ్వంసంనుంచి వికాసం వైపు నడిపించే విధంగా ఉందని పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. మూలధన వ్యయం విషయంలో గత సంవత్సరం రూ.39,498 కోట్ల నుండి 16 శాతం పెంచి రూ.53,917 కోట్లకు చేర్చడం ప్రభుత్వం అభివృద్ధిపట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. పన్నుల ద్వారా రెవెన్యూ వసూళ్ళు గత సంవత్సరం రూ.98,025 కోట్ల నుండి రూ.1,25,846 కోట్లకు పెరగడం రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణలో జరుగుతున్న నిరంతర కృషికి రుజువన్నారు. సంక్షేమ రంగంలో సూపర్ సిక్స్ పథకాలకు ఎటువంటి రాజీ లేకుండా నిధులు కేటాయించడం, ముఖ్యంగా దీపం పథకం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లువంటి కార్యక్రమాలను నిరంతరాయంగా అమలు చేస్తున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.10,950 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే 93 శాతం మంది రైతులకు నేరుగా చెల్లింపులు జరపడం భారత దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా నిలిపిందని ఆయన వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.57,000 కోట్లతో 98 ప్రాజెక్టులు వేగంగా సాగుతున్నాయని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో 60 శాతం పురోగతి సాధించి గోదావరి పుష్కరాల నాటికి జాతికి అంకితం చేయనున్నారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. నీతి ఆయోగ్ సహకారంతో మూడు ఎకనామిక్ గ్రోత్ కారిడార్లు ఏర్పాటు చేయడం, రాయలసీమలో దేశంలోనే తొలిసారి హార్టికల్చర్ హబ్ స్థాపించడం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మిలుపైన అడుగులని ఆయన అన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి దోహదపడే ప్రత్యేకమైన సావరిన్ వెల్త్ ఫండ్‌ని రూ.100 కోట్లతో ప్రారంభించడం భారతదేశంలో ఇదే తొలిసారని, ఇది పారిశ్రామికవేత్తలు మరియు పెట్టుబడిదారులకు విశ్వాసం కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని ఆయన ప్రశంసించారు. డేటా లేక్ ఏర్పాటు ద్వారా 36 శాఖల నుండి 900 సేవలను మీసేవ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించడం స్పీడ్ ఆఫ్ గవర్నెన్స్ నినాదాన్ని ఆచరణలో చూపిస్తోందని అన్నారు. వ్యవసాయ రంగానికి రూ.53,752 కోట్లు కేటాయించి ఉద్యానవనాలు, ఆక్వాకల్చర్, ఫిషరీస్, యానిమల్ హస్బెండరీ రంగాలలో కొత్త ఆలోచనలతో మార్పు తీసుకొస్తున్న వ్యవసాయ మంత్రి అచ్చెన్న నాయుడు, పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు సాధించి గ్రామసభలు మరియు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పెట్టుబడుల ఆకర్షణలో అద్భుతాలు సృష్టిస్తున్న మంత్రి నారా లోకేష్‌ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, భారతీయ జనతా పార్టీ అండదండలు, కేంద్ర ప్రభుత్వ మద్దతుతో కూటమి ప్రభుత్వం గత ఐదేళ్ళలో విధ్వంసమైన రాష్ట్రాన్ని 19 నెలల్లోనే పురోగతి పథంలో పెట్టగలిగిందని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఈ సమగ్ర మరియు పురోగమన బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు జనసేన పార్టీ తరఫున మంతి మనోహర్ అభినందనలు తెలిపారు.

# ప్రజాకాంక్షకు నిలువుటద్దం

- సంక్షేమాన్ని వేగవంతం చేసే ప్రయత్నం
- అమరావతికి చట్టబద్ధత కల్పించే యత్నం
- పోలీస్ గౌరవ పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం
- మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టడం నా అదృష్టం
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు



అమరావతి (చైతన్య రథం): 2026-27 రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రజాకాంక్షలకు అద్దంపట్టేదిగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. శాసన మండలిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను శనివారం హోంమంత్రి అనిత ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ కేవలం జమా-ఖర్చుల లెక్క మాత్రమే కాదన్నారు. రాష్ట్రంలోని 5 కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే అభివృద్ధి బడ్జెట్‌గా అభివర్ణించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని వేగవంతం చేయాలన్న ధృడసంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. అమరావతికి శాశ్వత రాజధానిగా చట్టబద్ధ హోదా కల్పించే ప్రక్రియ ప్రారంభమైందని వెల్లడించారు. అమరావతికి అండగా నిలుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతిలో రూ.57,868 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు వివరించారు. గత పాలనలో దెబ్బతిన్న పోలీసు వ్యవస్థ గౌరవాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. పోలీసు శాఖకు త్వరలోనే 3,000 కొత్త వాహనాలను అందించనున్నట్లు ప్రకటించారు. డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలువంటి ఆధునిక నేరాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. శాసన మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణలకు హోంమంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు.

# రైతును రాజు చేస్తాం






*(5వ పేజీ తరువాయి)*

అరకు కాఫీ ప్రొడక్షన్ అండ్ వాల్యూ ఎడిషన్, కోకో బీన్స్ ప్రాసెసింగ్ అండ్ చాక్లెట్ మేకింగ్, వాల్యుయేషన్ ఆఫ్ బనానా సూడో స్టెమ్ మొదలైన కార్యక్రమాలు చేస్తున్నాము. నాణ్యమైన మొక్కల, విత్తనాల అభివృద్ధి కొరకు, కొబ్బరి (22346), టిష్యూకల్చర్ అరటి (10495), కోకో (74345), అంటు మామిడి మొక్కలు (1930), అంటు జీడిమామిడి మొక్కలు (26151) మొదలగు అధిక దిగుబడిని ఇచ్చే మొక్కలను రైతులకు సరఫరా చేశాం. ఆర్.కే.వి.వై. ప్రాజెక్టు కింద విశ్వవిద్యాలయం పరిధిలో13.13 కోట్ల రూపాయలతో నూతన కార్యక్రమాలు చేపట్టాము. 2026-27లో డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం కోసం బడ్జెట్ రూ.97.99 కోట్లు ప్రతిపాదించబడ్డాయి"

**10. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం:**

"దేశంలోనే మొట్టమొదటిగా పశుసంవర్ధక డిప్లొమా కోర్సును ఈ విశ్వ విద్యాలయంలో ప్రారంభించాం. రేబిస్ వ్యాధిని గుర్తించడానికి అత్యాధునిక పరిశోధన శాలను విశ్వవిద్యాలయానికి కేటాయించబడినది. ఈ విశ్వవిద్యాలయానికి 2025-26 సంవత్సరానికి 113.04 కోట్ల రూపాయిలు వివిధ విభాగాల అభివృద్ధికి కేటాయించబడింది. సుమారు 208 లక్షల ఒంగోలు జాతి, 132 లక్ష పుంగనూరు జాతి వీర్యనాళికలు, 900 వనరాజా కోళ్ళను రైతులకు అందజేసాము. స్వజాతి పశువులు అంతరించి పోకుండా, వాటి ద్వారా ఎక్కువ పాలు ఉత్పత్తి చేసేవిధంగా తయారు చేయడానికి పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానముతో ఒప్పందం కుదుర్చుకుంది. 2026-27లో శ్రీ వేంకటేశ్వరపశువైద్య విశ్వవిద్యాలయంకోసం బడ్జెట్ రూ.163.01 కోట్లు ప్రతిపాదించబడ్డాయి".

**11. ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం:**

"విశ్వవిద్యాలయ ప్రధాన లక్ష్యం మత్స్య మరియు ఆక్వాసాగురంగాలలో నాణ్యమైన వృత్తిపర విద్యను అందించడం, మరియు పరిశోధనలను ప్రోత్సహించడం. రాష్ట్రంలో ఆర్ఎస్‌కెలకు సాంకేతిక సాయం అందించడం. 2026-27లో ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయంకోసం రూ.39.20 కోట్లు బడ్జెట్ ప్రతిపాదించబడ్డాయి".

**12. విద్యుత్:**

"ఆంధ్రప్రదేశ్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం రాష్ట్రంలో 22.5 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు రోజుకు 9 గంటలపాటు నిరంతర పగటి ఉచిత విద్యుత్ సరఫరా అందించబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (31 డిసెంబర్ 2025 నాటికి) ఈ పథకానికి 13,241.17 కోట్ల రూపాయల సబ్సిడీ వ్యయం జరిగింది. ఈ పథకం కింద గ్రామీణ ఉద్యాన నర్సరీలు, చెరకు రైతులకు కూడా ఉచిత విద్యుత్ అందించబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 68,988 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. 2026-27లో విద్యుత్ సబ్సిడీ అవసరాలకు 13,722.00 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం.'

**13. వీబీ జీ రామ్ జీ (వ్యవసాయ రంగానికి ఉపాధిహామీ అనుసంధానం):**

"2025-26 ఆర్థిక సంవత్సరంలో, వ్యవసాయ మరియు అనుబంధ పనుల కోసం 2,783 కోట్ల రూపాయల వ్యయంతో 831 లక్షల పని దినాలు కల్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి, వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) (వీబీ జీ రామ్ జీ) కింద వ్యవసాయం, అనుబంధ పనుల కోసం 500 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాం."

**14. ఎన్.టి.ఆర్ జలసిరి:**

"2026-27లో ఎన్.టి.ఆర్ జలసిరి కార్యక్రమం కోసం బోర్లను ఉచితంగా వేయడానికి మోటార్లను ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసాము."

**15. నీటి వనరుల శాఖ:**

"రైతన్నా మీ కోసం కార్యక్రమంలోని పంచ సూత్రాలలో మొదటిదైన "నీటి భద్రత"కు అధిక ప్రాధాన్యతనిస్తూ అసంపూర్తిగా ఉన్న సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి, అవసరమైన చోట కాలువల పూడిక తీతకు నీటి వనరులశాఖ చర్యలు తీసుకుంటుంది. సాగు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు 2026-27లో రూ.14,276.89 కోట్లు ప్రతిపాదిస్తున్నాం."

**మొత్తం వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్ ప్రతిపాదన**

రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్ 2026-27 సంవత్సరానికిగాను మొత్తం రూ.53,752.12 కోట్లు ప్రతిపాదిస్తున్నాను అని మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

# ప్రజా బడ్జెట్

**పయ్యావుల పద్దు**
**రూ.3,32,205 కోట్లు**
**అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**

అమరావతి (చైతన్యరథం): ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ రూపొందించామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన అసెంబ్లీలో 2026-27 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ-భవిష్యత్‌కు ఒక బ్లూ ప్రింట్ అన్నారు. ఇది గణాంకాల పుస్తకం కాదు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్ అన్నారు. మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పాటు చేసింది అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దశను, దిశను చూపే విధంగా రూపొందించామన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ రంగాలను బలోపేతం చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూ లేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించామన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దంపడుతుందన్నారు. గత ఏడాది బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయించి మామిడి, ఉల్లి, కోకో, పొగాకు రైతులకు కేటాయింపులకు మించి



రూ.1,200 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి కింద ఆదుకున్నామన్నారు. ఈ ఏడాది కూడా రూ.500 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలిచామని చెప్పారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో ధరల స్థిరీకరణకు ఖర్చు చేసింది రూ.880 కోట్లు మాత్రమేనన్నారు. సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.18,224 కోట్లు కేటాయించామని, గత ఏడాదితో పోలిస్తే రూ.4వేల కోట్లు అధికమన్నారు. పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. గత ఏడాది బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.6,357 కోట్లు కేటాయించినట్టు వివరించారు.

సంక్షేమానికి గత ఏడాది రూ.41,726 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.53,190 కోట్లు కేటాయించామన్నారు.

బీసీల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.51,021 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.20,644 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.9,190 కోట్లు, మైనారిటీల సంక్షేమం కోసం రూ.6,090 కోట్లు, మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమానికి రూ.4,582 కోట్లు... మొత్తం సంక్షేమానికి రూ.91,527 కోట్లు కేటాయించామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంత భారీగా సంక్షేమానికి నిధులు కేటాయించిన దాఖలాలు లేవని చెప్పారు.

పాఠశాల విద్యకు రూ.32,308 కోట్లు కేటాయించడం విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతకు అద్దం పడుతుందన్నారు.

మౌలిక వసతుల కల్పనకు రూ.1,500 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,567 కోట్లు, నైపుణ్యాభివృద్ధికి రూ.1,232 కోట్లు కేటాయించారు.

పంచాయితీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయించారు. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ రూ.11వేల కోట్లు ప్రభుత్వమే ఇస్తుంది.

ఆక్వా సబ్సిడీగా రూ.890 కోట్లు ఖర్చు చేసింది.

గృహనిర్మాణ శాఖకు రూ.6,357 కోట్లు, వైద్య శాఖకు రూ.19,306 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.3,821 కోట్లు కేటాయించారు.

గత ప్రభుత్వం 12.3% వడ్డీతో అప్పులు చేయగా కూటమి ప్రభుత్వం దానిని 9%కు తగ్గించింది.

కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు 20 లక్షల నుంచి 45 లక్షల వరకు ఉచిత బీమా కవరేజ్ కల్పించే గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించారు.

కోర్టు భవనాలు, నివాస గృహాల నిర్మాణానికి, న్యాయ వ్యవస్థకు రూ.349 కోట్లు కేటాయించారు. 100 కొత్త కోర్టులను కూడా ఆమోదించారు.

మున్సిపల్ పట్టణాభివృద్ధికి రూ.14,539 కోట్లు కేటాయించారు.

కూటమి ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది.

కార్మిక శాఖకు రూ.735 కోట్లు కేటాయించారు.

ప్రతిఏటా మార్పు వచ్చేలా అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకునేలా... బలహీనవర్గాల జీవన ప్రమాణాల్లో మార్పు జరిగేలా బడ్జెట్‌ను తయారు చేశామన్నారు.

విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ వ్యవసాయం, సాగునీటి రంగం, విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ యువతకు ఉపాధినిచ్చే పెట్టుబడులను ఆకర్షిస్తూ బడ్జెట్ రూపొందించినట్టు వివరించారు.

# ఇది ప్రగతి బడ్జెట్

- **2026 -27 వార్షిక బడ్జెట్‌పై మంత్రి జనార్థన్‌రెడ్డి**
- **రోడ్లు భవనాలకు రూ.9,856 కోట్లు కేటాయింపు**
- **అన్ని రంగాలు, వర్గాలకు సమ ప్రాధాన్యత అని వ్యాఖ్య**



అమరావతి (చైతన్య రథం): అభివృద్ధిపరంగా అన్ని రంగాలకు, సంక్షేమపరంగా అన్ని వర్గాలకు 2026-27 వార్షిక బడ్జెట్‌లో సమ ప్రాధాన్యత లభించిందని రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్థన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రవాణా, రోడ్లు భవనాలకు రూ.9,856 కోట్లు కేటాయించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఈ నిధులతో రహదారుల ముఖచిత్రమే మారనుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో రోడ్లన్నీ అధ్వానంగా మారడంతో ప్రజలంతా నరకయాతన అనుభవించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కేవలం 9 నెలల్లో రాష్ట్రాన్ని గుంతలరహితంగా తీర్చిదిద్దిందని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడులేని విధంగా ఒక్క ఏడాదిలో రహదారుల అభివృద్ధికి రూ.3 వేల కోట్ల కేటాయింపులు చేశామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన రోడ్లను కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1280 కోట్లు కేటాయించడం ముదావహమన్నారు. 20 నెలల పాలనలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనతో కూటమి ప్రభుత్వంపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని స్పష్టం చేశారు. నేడు చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచస్థాయి పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వేదికగా మారుతుందని, దేశంలో 25వ వంతు జనాభాలేని ఏపీలో నేడు దేశంలో 25శాతం పెట్టుబడులు సాధించడం చంద్రబాబు కృషి, దూరదృష్టికి నిదర్శనమన్నారు. అభివృద్ధి -సంక్షేమాల కలబోతగా రూపొందించిన బడ్జెట్ కేటాయింపుల్లో సమతుల్యత కనిపిస్తోందన్నారు. నిరుపేదలకు అండగా నిలిచేందుకు సంక్షేమ పథకాలకు 91 వేల కోట్లు కేటాయింపులు చేశారని, రాయలసీమను హార్టికల్చర్ గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.30 వేల కోట్ల కేటాయించడం సీమ సమగ్రాభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు చంద్రబాబు నాయకత్వంలో సుస్థిరమైన, నమ్మకమైన, బలమైన ప్రభుత్వం ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని బీసీ జనార్థన్ రెడ్డి పేర్కొన్నారు.

# బడ్జెట్‌లో మైనార్టీలకు పెద్దపీట

మైనార్టీల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందనేందుకు శనివారం ప్రతిపాదించిన బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతోంది. దాదాపు 20 నెలల బడ్జెట్‌లో రూ.15,900కోట్లు కేటాయించగా... 2026-27 బడ్జెట్‌లో రూ.6,090 కోట్లు కేటాయించడంపట్ల ముస్లిం మైనార్టీల తరపున సీఎం చంద్రబాబుకు మైనారిటీ వర్గాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశాయి. గత ఐదేళ్లపాటు మైనార్టీలకు మోసం జరిగింది. 11 సంక్షేమ పథకాల రద్దయ్యాయి. ఇమామ్ మౌజమ్‌లకు వేతనాల్లో కోతలు పెట్టారు. హజ్ యాత్రికులకు సాయం అందించలేదు. ఇచ్చిన ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయని జగన్ పాలనలో మైనారిటీలు సంక్షోభాన్నే ఎదుర్కొన్నాయి.

జగన్ ఐదేళ్ల పాలనలో... విజయవాడ హజ్ భవన్, కడప హజ్ హౌస్‌ల రద్దు. మైనార్టీ విద్యార్థులకు ఉపయోగపడే పీఎం జీవీకే 78 పనులు రద్దు చేశారు. 32 వేల ఎకరాల వక్ఫ్ భూముల అన్యాక్రాంతమయ్యాయి.

కూటమి పాలనలో 2025-26లో 5,434 కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేయగా... 2026-27లో రూ.6,090 కోట్లు కేటాయింపులు చేశారు. 20 నెలల్లో ఇమామ్ మౌజమ్‌లకు రూ.180 కోట్ల గౌరవ వేతనం అందించారు. హజ్ యాత్రకు రూ.లక్ష సాయం చేశారు. రూ.100 కోట్లతో దూదెకుల నూర్ బాషా సహకార సంఘం ఏర్పాటైంది. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, డిజిటలైజేషన్‌కు చర్యలు తీసుకున్నారు. విజయవాడ హజ్ భవన్, కడప హజ్ హౌస్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టారు.



కర్నూలులో ఉర్దూ వర్సిటీ నిర్మాణం, మైనార్టీ గురుకులాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. రూ.200 కోట్లతో పీఎంజేవీకే పనులు ప్రారంభించారు. ఇలా అన్ని రంగాల్లో మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనేందుకు ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులే నిదర్శనం.

**ముఖ్యాంశాలు:**

- 2025-2026 బడ్జెట్లో రూ.5434 కోట్లు కేటాయించగా, 2026-2027 బడ్జెట్లో అదనంగా రూ.656 కోట్లు కేటాయించి మొత్తం రూ. 6090 కోట్లు బడ్జెట్ కేటాయించారు.
- మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనారిటీలు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్‌కు రూ.3133 కోట్లు కేటాయింపులు చేశారు.
- మౌలిక వసతుల కల్పనకు ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం క్రింద రూ.300 కోట్లు.
- 2026-2027 వార్షిక ప్రణాళికలో మైనార్టీ సంక్షేమానికి కేటాయింపులు రూ.6090కోట్లు కేటాయించారు.
- మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ.3133కోట్లు
- మైనారిటీ సంక్షేమానికి రూ.2957కోట్లు
- స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా పథకాలు -రూ.183.98 కోట్లు
- ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాలు -రూ.90 కోట్లు
- విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్‌కు వెళ్లే ప్రతి యాత్రికునికి రూ.లక్ష సాయం
- హజ్ కమిటీకి నిర్వహణ ఖర్చులు -రూ.6.97 కోట్లు
- ఉర్దూ అకాడమీకి -రూ.7.83 కోట్లు.
- ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి -రూ.2.85 కోట్లు
- క్రిస్టియన్ మైనారిటీలకు స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా పథకాలు - రూ.21.20 కోట్లు
- మైనారిటీ విద్యా అభివృద్ధి, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల భవన నిర్మాణం -రూ.20 కోట్లు
- వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ (సీ.ఈ.డి.యం ద్వారా) - రూ.3.97 కోట్లు
- సుమారు రూ.336.80 కోట్లు. హజ్ యాత్రికులకు వ్యక్తిగత ఆర్థిక సహాయం కేటాయింపు.

# భవిష్యత్ నేతలకు ఇదో స్ఫూర్తి

- ప్రత్యక్ష వీక్షణకు విద్యార్థులకు అవకాశమిచ్చాం
- ప్రజాస్వామ్య దేవాలయంపై అవగాహన కల్పిస్తున్నాం
- వార్షిక, వ్యవసాయ బడ్జెట్లపై 17, 18న చర్చ
- శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు వెల్లడి

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు శనివారం ఉత్సాహంగా సాగాయి. సభా కార్యక్రమాల సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సభ్యులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. సభకు విచ్చేసిన ఎంపీలు సీఎం రమేష్, లావు శ్రీకృష్ణదేవరాయలుతోపాటు నేతలు తంగిరాల ప్రసాద్, బీటెక్ రవి, మల్లికార్జున్‌రెడ్డిలకు ఆయన సభ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



విద్యార్థులనుంచి విశేష స్పందన

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సలహామేరకు పాఠశాల విద్యార్థులకు సభా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించే వినూత్న అవకాశాన్ని కల్పించామని స్పీకర్ వెల్లడించారు. కార్యక్రమానికి విద్యార్థులనుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు 150 పాఠశాలల నుండి దరఖాస్తులు అందాయి.? గత నాలుగు రోజుల్లోనే 22 పాఠశాలలకు చెందిన 798 మంది విద్యార్థులు సభను సందర్శించారు అనితెలిపారు.?మిగిలిన 128 పాఠశాలల విద్యార్థులకు కూడా సభ ముగిసేలోపు వీక్షణ అవకాశం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ?"సభను సందర్శించిన విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొందుతున్నారు. భవిష్యత్తులో తాము కూడా ప్రజా ప్రతినిధులుగా మారి దేశానికి సేవ చేయాలని కోరుకుంటున్నట్లు విద్యార్థులు చెబుతుండటం సంతోషదాయకం" అని స్పీకర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాధారణ మరియు వ్యవసాయ బడ్జెట్లపై రాబోయే మంగళ, బుధవారాల్లో (ఫిబ్రవరి 17, 18 తేదీల్లో) సుదీర్ఘ చర్చ జరుగుతుందని స్పీకర్ ప్రకటించారు. ఫిబ్రవరి 15, 16 తేదీల్లో సభకు విరామం ఉంటుందన్నారు. ఈ రెండు రోజుల విరామ సమయాన్ని సభ్యులందరూ బడ్జెట్ ప్రతిపాదనలపై పూర్తి అవగాహన పెంచుకోవడానికి, అధ్యయనం చేయడానికి సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు.

## జోడెద్దుల ప్రగతికి

# రాష్ట్ర బడ్జెట్ నిలువుటద్దం!

## 2026-27 బడ్జెట్‌పై మంత్రి మండిపల్లి వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుసగా మూడోసారి ప్రవేశపెట్టిన 2026-27 రాష్ట్ర బడ్జెట్.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దూరదృష్టికి ప్రతిరూపమని రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ.. రూ.3,32,205 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదలు,మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2.0వంటి పథకాలకు భారీ కేటాయింపులు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రవాణా, రహదారులు మరియు భవనాలకు రూ.9,856 కోట్లు, యువజన, క్రీడల రంగానికి రూ.439 కోట్లు కేటాయించడం ద్వారా మౌలిక వసతుల అభివృద్ధితో పాటు యువత భవిష్యత్‌కు ప్రభుత్వం



భరోసా ఇస్తోందని పేర్కొన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధిని సమన్వయపర్చిన బడ్జెట్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించనుందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకాన్ని మంత్రి మండిపల్లి ఆ ప్రకటనలో వ్యక్తం చేశారు.

# పర్యాటకమే గ్రోత్ ఇంజన్!

- ప్రపంచస్థాయి గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతాం
- రూ.439 కోట్ల బడ్జెట్ కేటాయింపుపట్ల హర్షం
- గోదావరి పుష్కరాల ముందస్తు పనులకు రూ.60కోట్లు
- పర్యాటక శాఖకు బ్రాండింగ్, ప్రమోషన్‌కు పెద్దపీట
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి దుర్గేష్ వెల్లడి



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిశానిర్దేశంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక బడ్జెట్ రాష్ట్ర పురోగతికి బాటలు వేసేలా ఉందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. శనివారం మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, పర్యాటక, సాంస్కృతిక రంగాలకు బడ్జెట్‌లో రూ.439 కోట్లు కేటాయించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజోపయోగ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రైతు శ్రేయస్సు బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడుకు, టెక్నాలజీలో అద్భుతాలు సృష్టించిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇది సమగ్రమైన బడ్జెట్ అని, రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చి పురోగమన దిశలో వెళ్తున్న బడ్జెట్‌గా మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. "కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 2024-29 నూతన పర్యాటక పాలసీ రావడం, సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయం. పర్యాటక రంగ ప్రగతికి గడిచిన ఏడాదిన్నరలో వివిధ రాష్ట్రాల్లో రోడ్ షోలు, రీజినల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లు నిర్వహించి 117 ఎంవోయూల ద్వారా రూ.20,088 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. తద్వారా సుమారు 1,22,637 ఉద్యోగావకాశాలకు మార్గం సుగమమైంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రూ.6,681 కోట్ల విలువైన ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ బడ్జెట్ గడిచిన ఏడాదిన్నర కాలంలో వస్తోన్న విప్లవాత్మక సంస్కరణలకు రూపమిచ్చేదిగా ఉంది" అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ల సహకారం అద్భుతంగా ఉందని.. ఇప్పటికే 8 ప్రాజెక్టులకు రూ.428 కోట్ల కేంద్ర గ్రాంట్ లభించిందని దుర్గేష్ తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని కేంద్ర ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యాటకాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో పర్యాటకులు ఎక్కువ రోజులు బస చేసేలా విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్‌లను ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. భక్తులు కేవలం దర్శనం చేసుకొని వెళ్లిపోకుండా.. చుట్టుపక్కల ప్రాంతాలను సందర్శించేలా 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్‌లను సిద్ధం చేస్తున్నామన్నారు. ఏపీని ఒక బ్రాండ్‌గా మార్చేందుకు, ఇన్‌బౌండ్ టూరిస్ట్‌ల సంఖ్య పెంచాలన్న ఉద్దేశంతో విశాఖ ఉత్సవ్, అనకాపల్లి ఉత్సవ్, అరకు ఉత్సవ్, గండికోట ఉత్సవ్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్‌వంటి 60కిపైగా ఉత్సవాలను ఏడాది పొడవునా ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి దుర్గేష్ చెప్పారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాల ముందస్తు పనుల కోసం బడ్జెట్‌లో రూ.60 కోట్లు కేటాయించడంపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తొలుత కార్యక్రమాలు మొదలుపెట్టాక కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా గోదావరి పుష్కరాలకు కోరుతామని స్పష్టం చేశారు. ఏపీ అనేది నిజమైన డెస్టినేషన్ సెంటర్‌గా పేర్కొన్న మంత్రి దుర్గేష్.. రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక శాఖను రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమైన 'గ్రోత్ ఇంజిన్'గా మార్చడమే తమ లక్ష్యమన్నారు. విశాఖ, తిరుపతిలను ప్రపంచస్థాయి పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ 'పూర్వోదయ' పథకం కింద విశాఖ, అరకు ప్రాంతాల్లో ఈ-బస్సులను ప్రవేశపెట్టనున్నామన్నారు. అంతేకాదు ఈ పథకం క్రింద ఈస్ట్ కోస్ట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ముఖ్యోద్దేశం కాగా.. ఏపీలో విశాఖతోపాటు అరకు వ్యాలీ అభివృద్ధి చెందుతుందన్నారు. అంతేకాదు ఫ్లెమింగో ఏరియాలో పక్షుల సందర్శన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 50,000గదుల లభ్యత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. "హెల్తీ, వెల్తీ, హ్యాపీ" నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు.

# మైనార్టీల సంక్షేమమే లక్ష్యం

- బడ్జెట్‌లో రూ.6090 కోట్లు కేటాయింపు
- గత ఏడాది బడ్జెట్‌కంటే రూ.656 కోట్లు అదనం
- సబ్ ప్లాన్ అమలుతో మరింత అభ్యున్నతికి కృషి
- వార్షిక బడ్జెట్‌పై ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ 2026-2027 సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ.6090 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్పష్టమవుతోందన్నారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు.

**అదనంగా రూ.656 కోట్లు**

మైనారిటీల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉందని, 2025-2026 బడ్జెట్‌లో రూ.5434 కోట్లు కేటాయించగా, 2026-2027 బడ్జెట్‌లో అదనంగా రూ.656 కోట్లతో రూ.6090 కోట్లు కేటాయించారన్నారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. ఇతర శాఖల నుంచి మైనారిటీలు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్‌కు రూ.3133 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు.


**మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత**

ప్రస్తుత బడ్జెట్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రధానమంత్రి జన్ వికాస్ కింద రూ.300 కోట్లు, ముస్లిం మైనారిటీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు రూ.183.98 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు రూ.21.20 కోట్లు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల భవన నిర్మాణాలకు రూ.20 కోట్లు, విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్ నుండి హజ్‌కి వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించుటకు, ఇతరత్రా హజ్ యాత్ర నిర్వహణ ఖర్చులకు హజ్ కమిటీకి రూ.6.97 కోట్లు, మైనారిటీలకు వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ కల్పించేందుకు సీఈడీఎంకు రూ.3.97 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ.7.83 కోట్లు, ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి రూ.2.85 కోట్లు, ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాలు చెల్లించుటకు రూ.90 కోట్లు కేటాయించడం.. కూటమి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. బడ్జెట్‌పట్ల మైనారిటీలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని అంటూ.. ప్రజాకర్షక బడ్జెట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశలు నెరవేర్చే పద్దు

**ఏపీ వార్షిక బడ్జెట్‌పై మాజీ మంత్రి యనమల వ్యాఖ్య**

అమరావతి (చైతన్య రథం): ఏపీ శాసన సభలో ఆర్థిక మంతి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రజల ఆశలు నెరవేర్చే పద్దుగా మాజీ మంత్రి, తెదేపా



పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అభివర్ణించారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు, వర్గాలకు జరిపిన కేటాయింపులు చూస్తే.. ప్రజాకాంక్షలు నెరవేరుతాయన్న నమ్మకం కలుగుతోందన్నారు. ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ... దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన బడ్జెట్‌గా అభివర్ణించారు. రుణాల్ని నియంత్రించేలా 2026-27 ఆర్థిక బడ్జెట్ ఉందని, రుణాల రీ-షెడ్యూల్, వడ్డీ తగ్గించేలా ఆర్థిక శాఖ తీసుకుంటున్న చర్యలు రాష్ట్రాన్ని అప్పులనుంచి బయటపడేస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. బడ్జెట్టులో పరిశ్రమలు, పెట్టుబడులు, అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వడం మంచి పరిణామం అన్నారు. సామజిక న్యాయం దిశగా బడ్జెట్‌ను రూపొందించడం బాగుందని ప్రశంసించారు.

# ఎస్సీ సంక్షేమానికి రూ.20,644 కోట్లు

**బడ్జెట్ కేటాయింపులు.. సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం**

**ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట వేసిన చంద్రబాబుకు కృతజ్ఞతలు**

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి (చైతన్య రథం): బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమానికి రూ.20,644 కోట్ల కేటాయింపు ఎస్సీల అభ్యున్నతిపట్ల సీఎం చంద్రబాబుకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ అన్నారు. ఈమేరకు



శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.. బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. "ఎస్సీల సంక్షేమానికి రూ.20,644 కోట్ల కేటాయింపు ఎస్సీల అభ్యున్నతిపట్ల సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.300 కోట్లు కేటాయింపు పేద పిల్లల చదువులపట్ల సీఎం ప్రత్యేక శ్రద్ధకు అద్దం పడుతోంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ సంక్షేమానికి ఖర్చు చేయడానికి జగన్‌కి చేతులు రాలేదు. నాడు నిధులు దారి మళ్లించి.. ఎస్సీ సబ్‌ప్లాన్‌ని సైతం జగన్ నిర్వీర్యం చేశారు. వైసీపీ పాలనలో ఎస్సీ సంక్షేమాన్ని పట్టించుకోకపోగా.. ఎస్సీలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని మంత్రి డోలా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజా శ్రేయస్సుకే పెద్దపీట

**జగన్ విధ్వంసంనుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్న సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వ పాలనా వైఫల్యాల భారం రాష్ట్రాన్ని వెంటాడుతున్నా.. ప్రజల శ్రేయస్సుకే బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వడం కూటమి చిత్తశుద్ధికి నిదర్శనంగా ప్రభుత్వ చీఫ్



విప్ జీవీ ఆంజనేయులు అభివర్ణించారు. గత బడ్జెట్లతో పోలిస్తే అనేక కీలక రంగాలకు ఈసారి కేటాయింపులు భారీగా పెరిగాయన్నారు. సురక్షిత ప్రయాణంలో కీలకమైన రోడ్ల భవనాల శాఖకు రూ.9,856 కోట్లు కేటాయించడం శుభపరిణామమన్నారు. ఆరోగ్య శాఖకు రూ.19,306 కోట్లు కేటాయించడం.. రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కంకణం కట్టిందన్న విషయం అర్థమవుతుందన్నారు. ముఖ్యమైన శాఖలపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం చంద్రబాబు నాయుడికి, మంత్రులకు పత్ర్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమాల సమతుల్యం..

# ఆశలు సవాళ్ల కలయిక!

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో ప్రవేశపెట్టిన రూ.3,32,205 కోట్ల వార్షిక బడ్జెట్, రాష్ట్ర భవిష్యత్‌పై స్పష్టమైన దిశానిర్దేశం చేసే ప్రయత్నంగా కనిపిస్తోంది. "స్వర్ణాంధ్ర -2047" లక్ష్యంతో రూపొందించిన బడ్జెట్.. కేంద్ర ప్రభుత్వ, నీతి ఆయోగ్ విజన్‌తో సంపూర్ణంగా అనుసంధానించబడింది. కేవలం సంక్షేమ పథకాలకు పరిమితం కాకుండా, రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎకనామిక్ రీజియన్స్' మరియు 'క్యాపిటల్ జోన్' అభివృద్ధిపై ప్రభుత్వం గట్టిగా దృష్టి సారించింది.



ఈ బడ్జెట్‌లో ప్రధాన ఆకర్షణ రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్. వేల కోట్ల విలువైన భారీ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఉద్యాన విస్తీర్ణాన్ని 8.4 లక్షల హెక్టార్ల నుండి 14.4 లక్షల హెక్టార్లకు పెంచాలనే లక్ష్యం, కేవలం వ్యవసాయ వృద్ధిని మాత్రమే కాకుండా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీగా ఉపాధిని కూడా సృష్టిస్తుంది. దీనికితోడు పశ్చిమ గోదావరిని 'కోకో హబ్'గా మార్చి, అక్కడ 'కోకో సిటీ'ని ఏర్పాటు చేయడంవంటి ప్రతిపాదనలు నిర్దుష్ట ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి గొప్ప ఊతమిస్తాయి.

రాష్ట్ర ఆర్థిక చక్రానికి కీలకమైన క్యాపిటల్ జోన్ (అమరావతి) పునర్నిర్మాణానికి బడ్జెట్‌లో రూ.6,000 కోట్లు కేటాయించడం శుభపరిణామం. రాజధాని నగరం కేవలం పరిపాలనా కేంద్రం మాత్రమే కాకుండా, రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా మారాలనే సంకల్పం ఇందులో కనిపిస్తోంది. పోలవరం ప్రాజెక్టు మరియు సాగునీటి రంగానికి కేటాయించిన రూ.14,276 కోట్లు రాష్ట్ర జల భద్రతకు భరోసానిస్తున్నాయి. అలాగే, 'నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్' కింద 8,357 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం నీతి ఆయోగ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంది.

మరోవైపు, సామాజిక రంగాలైన విద్య (రూ.32,308 కోట్లు), వైద్యం (రూ.19,306 కోట్లు)కు భారీగా నిధులు కేటాయించడం ద్వారా మానవ వనరుల అభివృద్ధికి పెద్దపీట వేశారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద పీఎం కిసాన్ నిధులతో కలిపి రైతులకు అందించే రూ.20,000 పెట్టుబడి సాయం రైతు భరోసాకు నిదర్శనం. అయితే, రూ.75,868 కోట్ల ద్రవ్య లోటు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఉన్న ఒత్తిడిని గుర్తు చేస్తోంది.

ఈ బడ్జెట్ అటు పేదవర్గాల ఆశలను, ఇటు రాష్ట్రాభివృద్ధి అవసరాలను సమతుల్యం చేసేందుకు కత్తిమీద సాములా కృషిచేసినట్టు కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. రాష్ట్ర వాటాలతో అమలయ్యే ఆర్థిక ప్రణాళికలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు జరిగినప్పుడే 'స్వర్ణాంధ్ర' లక్ష్యం సాకారమవుతుంది. సంక్షేమంతోపాటు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాలపై పెట్టిన పెట్టుబడి రాష్ట్ర దీర్ఘకాలిక భవిష్యత్తుకు బలమైన పునాదికానుంది. చంద్రబాబు పాలనా అనుభవంతో లక్ష్యాల దిశగా రాష్ట్రం పురోగమిస్తోందని ఆశిద్దాం.

# అన్ని రంగాలకు సమ ప్రాధాన్యం

**బడ్జెట్‌పై శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ బీటీ నాయుడు**



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యతనిచ్చారని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ బీటీ నాయుడు అన్నారు. వార్షిక బడ్జెట్‌పై మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానంగా విద్య, వ్యయసాయ రంగాలకు అత్యధిక కేటాయింపులు చేయడం హర్షణీయమన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.23,363 కోట్ల రూపాయలు కేటాయించడం మంచి పరిణామమన్నారు. తల్లికి వందనం పథకానికి రూ.9668 కోట్లు పెట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఉన్నతవిద్య, సమగ్ర శిక్షణ, మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించారన్నారు. మనబడి మన భవిష్యత్తుకు 1500 కోట్లు కేటాయించి, పాఠశాలల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ నడుంగట్టారని, బడుగు బలహీనవర్గాల పిల్లలు అభివృద్ధి చెందేలా బడ్జెట్‌లో విద్యాశాఖకు కేటాయింపులు పెంచారన్నారు. మంత్రి నారా లోకేష్ పట్టుదల, కృషి ఫలితంగానే విద్యాశాఖకు అధిక నిధులు కేటాయింపు సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. దేశానికి వెన్నెముక అయిన రైతులను గత ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించిన బీటీ నాయుడు.. రైతును రాజుగా నిలపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించిందన్నారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెద్దపీట వేసిందని, సాగునీటి ప్రాజెక్టులుకు రూ.9960 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.6600 కోట్లు కేటాయించిందని వివరించారు. రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్ రూపొందించి సమర్థంగా అమలు చేస్తున్నది రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వమేనన్నారు. 3.32 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి రూ.5 కోట్ల ప్రజలు అండగా ఉండాలని కోరారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలని బీటీ నాయుడు కోరారు.

## ఈ బడ్జెట్

# ఓ చరిత్ర!

**ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి**

అమరావతి (చైతన్య రథం): 2026-27కి సంబంధించి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో కీలక రంగాలకు కీలక కేటాయింపులు చేయడం.. రాష్ట్ర రాజకీయంలో ఓ చారిత్రక ఘట్టమేనని ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కీలక రంగాలకు భారీ కేటాయింపులు చేపట్టారని అంటూనే, ఎస్సీలకు రూ.20,664 కోట్లు.. గిరిజనులకు రూ.9,190 కోట్లు.. బీసీలకు 51,021 కోట్లు.. మైనార్టీలకు రూ.6,090 కోట్లు కేటాయింపులు చారిత్రక పరిణామంగా అభివర్ణించారు. ఉమ్మడి ఏపీలో సైతం ఈ స్థాయిలో కేటాయింపులు జరగలేదన్నారు. 20 నెలల్లో జీఎస్‌డీపీలో



10.7 శాతం వృద్ధి సాధించాం. రూ.15 లక్షల 91వేల కోట్లనుంచి 17 లక్షల 62 వేల కోట్లకు జీఎస్‌డీపీ పెరిగిందన్నారు. తలసరి ఆదాయం రూ.2 లక్షల 66 వేలు నుంచి 2 లక్షల 95వేలకు పెరిగిందన్నారు. వైసీపీ పాలనలో అదుపుతప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్న చంద్రబాబు, నారా లోకేష్‌లకు రాష్ట్ర ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి మోదీ ఆశీస్సులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, యువనేత నారా లోకేష్ కష్టపడేతత్వంతో ఏపీకి మంచి రోజులు వచ్చాయన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బడ్జెట్‌పై మాట్లాడిన సోమిరెడ్డి.. ముఖ్యమైన శాఖలపై ప్రత్యేక దృష్టి సారించిన చంద్రబాబు, మంత్రులకు పత్ర్యేక ధన్యవాదములు తెలిపారు.

# పేదల వృద్ధిపై ప్రత్యేక దృష్టి

- అన్ని వర్గాల అభివృద్ధికి సమ ప్రాధాన్యత
- సేద్యానికి మంచి రోజులు వచ్చాయి..
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్ పేదలు, రైతులు, మహిళలు, బీసీ, ఎస్టీ వర్గాలను కేంద్రంగా చేసుకుని వారి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, జలవనరులు, రహదారులు మరియు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిన ఈ బడ్జెట్‌ను ఆయన మీడియా పాయింట్ వద్ద ప్రశంసించారు. ఆర్థిక క్రమశిక్షణ విషయంలో 2024-25లో 5.11 శాతంగా ఉన్న ద్రవ్యలోటును 4.57 శాతానికి తగ్గించిన ప్రభుత్వం ఇప్పుడు దాన్ని మరింత తగ్గించి 3.84 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకోవడం ఆర్థిక నిర్వహణలో పరిపక్వతకు నిదర్శనమన్నారు. అదేవిధంగా రెవెన్యూ లోటును 2.33 నుండి 1.88 శాతానికి తగ్గించాలని నిర్దేశించుకోవడం రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని వివరించారు.

గత ప్రభుత్వం నిర్వీర్యంచేసిన 83 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి వాటికి దాదాపు రూ.24,000 కోట్లు కేటాయించడం వల్ల అదే నిష్పత్తిలో కేంద్రం నుండి 60 శాతం నిధులు రాబట్టే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. వీబీ రాంజీ పథకానికి గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూ.9,000 కోట్లు, జల జీవన్ మిషన్, పేదల ఇళ్ళ నిర్మాణం వంటి పథకాలకు కేంద్ర-రాష్ట్ర 60:40 నిష్పత్తిలో భారీ నిధులు సమకూరే అవకాశం ఉందని ఆయన అన్నారు. రేర్ ఎర్త్ మినరల్స్, సిటీ ఎకనామిక్ రీజియన్స్ వంటి కేంద్ర ప్రాధాన్యతా రంగాలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం వల్ల సమగ్రాభివృద్ధికి పెద్ద ఊతం లభిస్తుందని ఆయన వివరించారు.

మూలధన వ్యయాన్ని గత ఐదారు సంవత్సరాల కనిష్ఠ స్థాయి నుండి పెంచి రూ.36,000 కోట్లకు చేర్చడం వల్ల ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు మళ్ళీ వేగం అందుకుంటాయని మంత్రి పేర్కొన్నారు.



ఆరోగ్య రంగంలో మొత్తం బడ్జెట్‌లో 5.88 శాతం కేటాయించడం చారిత్రాత్మకమని, 2025-26తో పోలిస్తే 9.5 శాతం అధికంగా, గత ప్రభుత్వం చివరి సంవత్సరమైన 2023-24తో పోలిస్తే 30 శాతం అధికంగా ఉందని మంత్రి తెలిపారు. మొత్తం బడ్జెట్‌లో విద్య తర్వాత గ్రామీణాభివృద్ధి, ఆ తర్వాత మూడవ అతిపెద్ద కేటాయింపు ఆరోగ్య శాఖకు కావడం ప్రజారోగ్యంపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఆయన అభినందించారు.

ఆరోగ్య రంగంలో మూలధన వ్యయంగా రూ.3,066 కోట్లు కేటాయించడం జరిగిందని, ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ.1,000 కోట్లు అదనంగా ఉందని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన ఆసుపత్రి నిర్మాణ పనులు, రూ.4,000 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఉండి కూడా నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల ఆగిపోయిన ప్రాజెక్టులన్నింటినీ ఇప్పుడు పూర్తి చేయనున్నారని ఆయన తెలిపారు.

వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణకు సంజీవిని కార్యక్రమం ద్వారా నివారణ ఆరోగ్య సేవలు అందించడంతోపాటు ఏప్రిల్ 1 నుండి అమలుకు నిర్ణయించిన యూనివర్సల్ హెల్త్ కవరేజ్ పథకానికి అనుగుణంగా ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.4,000 కోట్లు కేటాయించడం పేదల ఆరోగ్య సంరక్షణపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. చారిత్రాత్మక కేటాయింపులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# బీసీలకే సింహభాగం

**బడ్జెట్ కేటాయింపులపై మంత్రి సవిత - సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు**




అమరావతి (చైతన్య రథం): బీసీల అభ్యున్నతి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వెనుకబడిన వర్గాల సంక్షేమానికి చరిత్రలో కనీవినీ ఎరుగని కేటాయింపులు చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వ్యక్తంచేశారు. మూడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రవేశ పెట్టిన మూడు బడ్జెట్లోనూ నిధుల కేటాయింపులు పెంచుకుంటూ వెళుతున్నామన్నారు. నూతన బడ్జెట్ లో ఆదరణ 3.0 పథకానికి మరో రూ.1000 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తంచేశారు. 2026-27 బడ్జెట్ లో రూ.51,021 లక్షల కోట్లు బీసీ సంక్షేమానికి కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడారు. 2026-27 బడ్జెట్ అన్ని వర్గాల వారికి అనుకూలమైనదన్నారు. ముఖ్యంగా బీసీల ఉన్నతికి బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2024-25 బడ్జెట్ లో రూ.39,007 కోట్లు, 2025-26 బడ్జెట్ 47,456 కోట్లు, 2026-27 బడ్జెట్లో 51,021 కోట్లు కేటాయించారన్నారు. అందులో ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి రూ.10,669 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. 2025-26లో రూ.10,614 కోట్లు, 2024-25లో రూ.10,273.80 కోట్లు కేటాయించామన్నారు. నూతన బడ్జెట్‌లోనూ ఆదరణ 3.0 పథకానికి మరో రూ.1000 కోట్లు, చేనేతలకు, సెల్మన్లకు ఉచిత విద్యుత్ కోసం రూ.150 కోట్లు, రూ.50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. ఇలా ఏటా బీసీ సంక్షేమానికి నిధులు కూటమి ప్రభుత్వం కేటాయింపులు పెంచుతూ వస్తోందన్నారు. చరిత్రలో ఎరుగని విధంగా, సింహభాగం నిధులు బీసీల సంక్షేమానికి కేటాయించామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇటువంటి కేటాయింపులు చేయలేదన్నారు. రాయలసీమ ను గ్లోబల్ హార్టీ కల్చర్ గా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రూ.30 వేల కోట్లు కేటాయిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా బడ్జెట్ ను రూపకల్పన చేశామన్నారు. వ్యవసాయానికి, పారిశ్రామిక రంగానికి కూడా ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ లో నిధులు కేటాయించామన్నారు, బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి పయ్యావులకు మంత్రి సవితకు ఆ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇది.. జలసిరి బడ్జెట్

## సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనేందుకు 2026-27 బడ్జెట్‌లో ఆ రంగానికి చేసిన కేటాయింపులే సాక్ష్యం. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాలనలో కేవలం రూ.32 వేల కోట్లు కేటాయింపులు చేసి... రూ.22 వేల కోట్లు ఖర్చు చేసింది. పోలవరం పూర్తి చేస్తామని పలుమార్లు ప్రకటనలు చేసిన విధ్వంసానికి గురి చేసింది. కేవలం 2.8శాతం పనులే పూర్తి చేసింది. డయాఫ్రం వాల్ నాశనం చేసింది. 15 నెలలపాటు పనుల నిలిచిపోవడంతో.. ప్రాజెక్టుకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిర్వాసితులకు వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి అందించిన పాపాన పోలేదు. జీఓ నెంబర్ 365 తీసుకొచ్చి 223 ప్రాజెక్టులను ప్రీక్లోజ్ చేశారు. హంద్రీనీవా, వెలిగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు.

కూటమి ప్రభుత్వంలో దాదాపు 20 నెలల పాలనలోనే రూ.52 వేల కోట్లు కేటాయింపులు చేసి... దాదాపు రూ.23,793 కోట్లు సాగునీటి రంగానికి ఖర్చు చేసింది. 2025-26 బడ్జెట్‌లో రూ.18,019 కోట్లు కేటాయించగా... రూ.9,657 కోట్లు ఖర్చు చేసింది. 74శాతం ఉన్న పోలవరం పనులు 20 నెలల్లో 89శాతానికి పెరిగాయి. పోలవరం ప్రాజెక్టు విషయంలో, పెండింగులోవున్న రూ.5000 కోట్ల బిల్లులు చెల్లించి పనులను వేగవంతం చేశారు. డయాఫ్రం వాల్ గోడ నిర్మాణం ఇప్పటికే 97 శాతం పూర్తైంది. రూ.1900 కోట్లు ఆర్ అండ్ ఆర్ అందజేశారు. 2027 జూన్‌కి పోలవరం పూర్తి చేయబోతోంది కూటమి ప్రభుత్వం.

### సాగునీటి రంగంలో పురోగతి

రాయలసీమ సాగుకు రూ.8 వేల కోట్లు ఖర్చు. రూ.3500 కోట్ల ఖర్చు చేసి హంద్రీనీవా పూర్తి. తుంగభద్ర గేట్ల మరమ్మతులకు ఏపీవాటాగా రూ.55 కోట్ల కేటాయింపు. ధవళేశ్వరం, శ్రీశైలం, కండలేరు, మైలవరం, గుండ్లకమ్మ, గోరకల్లు, అవుకువంటి ప్రాజెక్టులకు రూ.610 కోట్లతో మరమ్మతులు.

2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను జల వనరుల శాఖకు రూ.18,224 కోట్ల రూపాయల కేటాయింపు

వెలిగొండ ప్రాజెక్టు బి.జర్.ఆర్. వంశధార దశ-11, అలాగే వంశధార-నాగావళి, నాగావళి-చంపావతి నదుల అనుసంధాన పనుల్లో సమాంతరంగా గణనీయమైన పురోగతి. మొత్తం 6,047 నీటి వినియోగదారుల సంఘాలను ప్రజాస్వామ్య పద్ధతిలో పునరుద్ధరించాం. సాగునీటి నిర్వహణలో రైతుల భాగస్వామ్యాన్ని మళ్లీ బలోపేతం చేశాం.

వంశధారా దశ-1, ఎన్టీఆర్ హంద్రీ-నీవా, పూల సుబ్బయ్య వెలిగొండ అలాగే పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం శరవేగంగా చర్యలు తీసుకుంటుందనేందుకు బడ్జెట్‌లో కేటాయించిన రూ.18,224 కోట్లే నిదర్శనం. రాయలసీమను శాశ్వతంగా కరువురహిత ప్రాంతంగా మార్చడానికి పోలవరం నల్లమల సాగర్ అనుసంధానంతో సుసాధ్యం చేసే దిశగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి.

సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులు ఖర్చులు:

| సంవత్సరం | బడ్జెట్ కేటాయింపులు (కోట్లల్లో) | ఖర్చు (కోట్లల్లో) |
|---|---|---|
| 2014-15 | రూ.8463.50 | రూ.9223.75 |
| 2015-16 | రూ.5354.06 | రూ.9545.87 |
| 2016-17 | రూ.7978.80 | రూ.8747.89 |
| 2017-18 | రూ.12,770.26 | రూ.8936.60 |
| 2018-19 | రూ.16,978.23 | రూ.14,358.16 |
| | నీరు ప్రగతి | రూ.11,000 |
| మొత్తం | రూ.51,448.85 | రూ.62,812.27 |
| 2019-20 | రూ.13,139.05 | రూ.6,812.90 |
| 2020-21 | రూ.11,805.74 | రూ.6057.47 |
| 2021-22 | రూ.13,237.79 | రూ.7,144.06 |
| 2022-23 | రూ.11,482.37 | రూ.6262.97 |
| 2023-24 | రూ.11,908.20 | రూ.8,370.72 |
| | ఉద్యోగుల వేతనాలు | రూ.10,000 - |
| | పెండింగ్ బకాయిలు | రూ.18,000 - |
| మొత్తం | రూ.61,573.15 | రూ.34 ,648.12 |
| 2024-25 | రూ.16,705.33 | రూ.14,112.88 |
| 2025-26 | రూ.18,019 | రూ.9,681 |
| 2026-27 | రూ.18,224 | - |
| మొత్తం | రూ.52,948,33 | రూ.23,793.88 |

# గ్లోబల్ హబ్‌కు రూ.30వేల కోట్లు

## అంతర్జాతీయ హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమ - కరవు ప్రాంతానికి కూటమి హయాంలో మహర్దశ

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం తాజాగా ప్రకటించిన వార్షిక బడ్జెట్‌లో రాయలసీమకు ప్రత్యేకంగా నిధులు కేటాయింపులు చేయడం.. సీమ అభివృద్ధిని చిహ్నంగా నిలుస్తోంది. కరవు తాండవించే వెనకబడిన ప్రాంతమైన రాయలసీమను ఇంటిగ్రేటెడ్ అభివృద్ధి పేరిట రూ.30,000 కోట్లు కేటాయించడం సీమ ప్రజల తరఫున ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు. ఈ కేటాయింపు ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతాన్ని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చడానికి వెచ్చించనున్నారు. హార్టికల్చర్ సాగు ప్రాంతం 8.41 లక్ష హెక్టార్లు, 14.41 లక్ష హెక్టార్ల దాకా పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది.






### సీమ అభివృద్ధికి బడ్జెట్‌లో ముఖ్యాంశాలు

రోడ్లను మెరుగుపరచడం ద్వారా ప్రాధాన్యతగల మార్కెట్లకి తక్కువ ఖర్చు మార్గాన్ని కల్పించడం.

పంటలు, ప్రాసెసింగ్ విలువ పెంపు, నిరంతర నీరు, మైక్రో ఇరిగేషన్, గ్లోబల్ మార్కెట్లకు యాక్సెస్, ఉపాధి, వ్యాపార అవకాశాల మెరుగుపడతాయి.

ఇప్పుడు ఈ కొత్త బడ్జెట్ ద్వారా పంటలకు ఆధారం, నీటి వినియోగం, రవాణా దారులు, మార్కెట్ లింకులు వంటి ప్రధాన అంశాలను బలంగా తీర్చిదిద్దడానికి ముందడుగు పడబోతోంది.

ఈ నిధులు ప్రధానంగా రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చడంలో, నీటి, రోడ్ల, మార్కెట్ లింకుల మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో ఉపయోగపడుతుంది.

దీని ద్వారా రాయలసీమ రైతులకు ఆదాయం పెరగడం, ఉపాధి అవకాశాలతో పాటు భవిష్యత్తు వ్యవసాయ రంగంలో రాయలసీమ ప్రత్యేక స్థానంలో నిలిచిపోక తప్పదు.

గత వైసీపీ ప్రభుత్వంలో రాయలసీమ అభివృద్ధి కుంటుపడింది. వ్యవసాయంతో సహా సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేసింది.

2014-19 మధ్య కాలంలో రూ.12,011 కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు.

కూటమి ప్రభుత్వం రూ.8 వేల కోట్లు ఒక్క సాగునీటి ప్రాజెక్టులకు ఈ 20 నెలల్లో ఖర్చు చేస్తే... జగన్ 5 ఏళ్ల పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు.

102 సాగునీటి ప్రాజెక్టులకు జీఓ 365 ద్వారా రద్దు చేశారు. చంద్రబాబుకు పేరు వస్తుందని అప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ బిడ్డలు దగాపడ్డారు. ఉపాధి లేక వలస వెళ్లారు.

నేడు కూటమి ప్రభుత్వంలో రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాయలసీమకు వచ్చాయి.

దాదాపు 3 లక్షల ఉద్యోగాలు రాయలసీమ యువతకు రాబోతున్నాయి. తాజాగా కేటాయించిన బడ్జెట్‌లో సీమకు అగ్రతాంబూలం అందించారు. మరోసారి కూటమి ప్రభుత్వానికి రాయలసీమ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు.

# బడ్జెట్ విశ్లేషణ

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్ పేదలు, రైతులు, మహిళలు, బీసీ, ఎస్సీవర్గాల అభివృద్ధిని కేంద్రంగా తీసుకుంది. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, జలవనరులు, రహదారులు, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యమిచ్చింది.

### ఆర్థిక క్రమశిక్షణ

2024-25లో 5.11శాతం ఉన్న ద్రవ్యలోటు 4.57శాతానికి తగ్గింపు.
దాన్ని 3.84శాతానికి చేర్చే లక్ష్యం.
రెవెన్యూ లోటు 2.33శాతం నుంచి 1.88శాతానికి తగ్గించే ప్రణాళిక.
రాష్ట్ర ఆర్థిక స్వావలంబన దిశగా కీలక అడుగులు.
కేంద్ర ప్రాయోజిత పథకాలు
నిర్వీర్యమైన 83 కేంద్ర పథకాల పునరుద్ధరణ.
సుమారు రూ.24,000 కోట్లు కేటాయింపు.
60శాతంమేర కేంద్ర నిధులు రాబట్టే అవకాశం.
వీబీ జీ రామ్ జీ పథకానికి రూ.9,000 కోట్లు.
జల్ జీవన్ మిషన్, పేదల ఇళ్ల నిర్మాణానికి 60:40 నిష్పత్తిలో నిధులు.
రేర్ ఎర్త్ మినరల్స్, సిటీ ఎకనామిక్ రీజియన్స్ రంగాలకు ప్రాధాన్యం.

### మూలధన వ్యయం

మూలధన వ్యయం రూ.36,000 కోట్లకు పెంపు.
ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలకు వేగం.

### ఆరోగ్య రంగం

మొత్తం బడ్జెట్‌లో 5.88శాతం ఆరోగ్యానికి కేటాయింపు.
2025-26తో పోలిస్తే 9.5శాతం అధికం.
2023-24తో పోలిస్తే 30శాతం అధికం.
విద్య, గ్రామీణాభివృద్ధి తర్వాత మూడవ అతిపెద్ద కేటాయింపు ఆరోగ్య శాఖకు.
ఆరోగ్య రంగంలో మూలధన వ్యయం రూ.3,066 కోట్లు. (గత ఏడాదితో పోలిస్తే రూ.1,000 కోట్లు అధికం).
నిలిచిపోయిన ఆసుపత్రి నిర్మాణ పనుల పూర్తి.

### ప్రజారోగ్య పథకాలు

సంజీవిని ద్వారా నివారణ ఆరోగ్య సేవలు.
ఏప్రిల్ 1నుంచి యూనివర్సల్ హెల్త్ కవరేజ్ అమలు దిశగా చర్యలు.
ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.4,000 కోట్లు కేటాయింపు.

# స్వర్ణాంధ్ర 2047 దిశగా..

- గ్రామం నుంచి గ్లోబల్ స్థాయికి వెళ్తున్నాం..
- పంచాయతీరాజ్‌కు రూ.22,942 కోట్లు కేటాయింపు
- పల్లెల ప్రాధాన్యతను చాటిచెప్పిన కూటమి సర్కారు
- హరితాంధ్ర సాధనకు విత్తులు నాటుకున్నాం..
- వార్షిక బడ్జెట్‌పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం అందించేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధి ఫలాలు అందించటంతోపాటు.. ప్రధాని మోదీ చెబుతున్న వికసిత్ భారత్ 2047లో ప్రధాన భాగస్వామ్యం తీసుకునేలా, స్వర్ణాంధ్ర-2047వైపు నడిపించేలా బడ్జెట్ ఉందని వ్యాఖ్యానించారు. 2026 -27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్ల వ్యయంతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుకు అభినందనలు తెలిపారు. ఈ బడ్జెట్.. గ్రామంనుంచి గ్లోబల్‌స్థాయి వరకు.. విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, యువత, మహిళా సాధికారత, సాంకేతికత ఇలా అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తుందన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ముఖ్యంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.22,942 కోట్లు కేటాయించడం ద్వారా రాష్ట్రాభివృద్ధిలో గ్రామాల పాత్ర కీలకమనే విషయాన్ని కూటమి ప్రభుత్వం మరోసారి చాటిచెప్పిందని పవన్ వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, రహదారులు, తాగునీటి సౌకర్యం, ఉపాధి అవకాశాలు, స్థానిక పాలన బలోపేతం చేయటానికి వీలవుతుందన్నారు. తద్వారా గ్రామాల ఆర్థిక పరిపుష్టి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖకు రూ.714 కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దీనివల్ల 2030 నాటికి 37శాతం, 2047నాటికి 50శాతం పచ్చదనం సాధించి, హరితాంధ్రప్రదేశ్ సాకారమవుతుందన్నారు.

# ప్రజా రాజధాని అమరావతి

## బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించిన ఆర్థిక మంత్రి

అమరావతి (చైతన్య రథం): ప్రజల రాజధాని అమరావతిని నిర్మించాలనే నిబద్ధతతో తమ ప్రభుత్వం పని చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆయన ప్రవేశపెట్టారు. వివిధ ఆర్థిక సంస్థల ద్వారా స్వయంసమృద్ధి నమూనాలో నిధులను సమీకరించి రాజధాని పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. రూ.57,868 కోట్ల విలువైన 97 పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్టు వెల్లడించారు. ప్రజల రాజధాని అమరావతిని నిర్మించాలనే తమ ప్రభుత్వ నిబద్ధతకు ఇదే స్పష్టమైన నిదర్శనమని పయ్యావుల అన్నారు.



### ఇతర పట్టణాల్లోనూ ప్రాజెక్టులు

"ప్రజల రాజధాని అమరావతి అభివృద్ధికి మద్దతు అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ద హోదా కల్పించే ప్రక్రియను ప్రారంభించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు. అమృత్ 2.0 పథకం కింద 117 పట్టణ, స్థానిక సంస్థలలో మొత్తం 506 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. అదనంగా యూఐడీఎఫ్, ఏఐఐబీ సహకారంతో చేపట్టిన ప్రాజెక్టులు కూడా పురోగతిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నింటినీ 2027 డిసెంబరునాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నాం"

### 25 లక్షల గృహాలు అందించడమే లక్ష్యం

"ఈ రెండేళ్ల వ్యవధిలో యూఐడీఎఫ్ కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ.4,000 కోట్లను మంజూరుచేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామను మా కృతజ్ఞతలు. ఇక విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో ఆధునిక మెట్రో రైలు వ్యవస్థలో ప్రయాణించే కల త్వరలో సాకారం కానుంది. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ), ఎన్టీఆర్ నగర్స్ కింద ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు 25 లక్షల గృహ పట్టాలు/ఇళ్లను అందించి, సొంత ఇంటి కలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని పయ్యావుల తన బడ్జెట్ ప్రసంగంలో స్పష్టం చేశారు.

# బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి అగ్రతాంబూలం

## మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే గల్లా మాధవి



అమరావతి (చైతన్య రథం): గత వైఎస్సార్‌సీపీ పాలనలో అన్యాయానికి గురైన బీసీ వర్గాలకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బీసీల అభివృద్ధి కోసం బడ్జెట్ చారిత్రాత్మకమైన నిధులను కేటాయిస్తూ, వారి ఆర్థిక, సామాజిక పురోభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో (2022-23) బీసీలకు కేవలం రూ. 26 వేల కోట్లు మాత్రమే కేటాయించగా.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్‌ను భారీగా పెంచిందని వివరించారు. 2024-25లో రూ.39,000 కోట్లు, 2025-26లో రూ.47,000 కోట్లు, 2026-27లో సుమారు రూ.51,021 కోట్లు (బాహుబలి బడ్జెట్)ను కేటాయించారన్నారు. "నా బీసీలు, నా వెన్నుముక" అని ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి, అధికారం రాగానే వారిని విస్మరించారని మంత్రి విమర్శించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34శాతం నుండి 24 శాతానికి తగ్గించడం ద్వారా దాదాపు 16,800 మంది బీసీలు పదవులకు దూరమయ్యారు. జీవో నెం.6 ద్వారా బీసీ కార్పొరేషన్ నిధుల నుంచి సుమారు రూ.3,432 కోట్లను ఇతర అవసరాలకు దారిమళ్ళించి బీసీలను జగన్ మోసం చేశాడు. వైసిపి హయాంలో 26మంది బీసీల హత్యలు జరిగాయని, 2,540 మందిపై దాడులు చేసి, 650 మంది నేతలపై అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో బీసీలకు మళ్ళీ పూర్వవైభవం వస్తోందని మంత్రి పేర్కొన్నారు. గతంలో ఒకే సామాజిక వర్గానికి పరిమితమైన సీఎస్, టిటిడి, ఈవోవంటి కీలక పోస్టుల్లో నేడు బీసీలకు ప్రాధాన్యత కల్పించాం. రద్దుచేసిన ఆదరణ పథకాన్ని మళ్ళీ ప్రారంభించి రూ.1,000 కోట్లు కేటాయించాం. గీత కార్మికుల ఆర్థిక బలోపేతం కోసం మద్యం షాపుల్లో 10శాతం రిజర్వేషన్ కల్పించాం. మత్స్యకారులకు ఊరట కలిగించి వారి జీవనోపాధిని దెబ్బతీసే జీవో నెం.217ను రద్దు చేశాం. పెండింగ్‌లో ఉన్న హాస్టల్ మెస్ బిల్లులు, కాస్మెటిక్ ఛార్జీలను మంజూరు చేయడంతో పాటు, 26 జిల్లాల్లో బీసీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేశాం. అవినీతి కేసుల్లో అడ్డంగా దొరికిపోయి, జైలు శిక్ష అనుభవించి వచ్చిన జోగి రమేష్ వంటి నేతలు నేడు బీసీ కార్డు వాడుతుండటం సిగ్గుచేటని మండిపడ్డారు. కులాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడమే వైఎస్ఆర్సిపి నైజమని ఆయన ధ్వజమెత్తారు. "నిత్యం బూతులు మాట్లాడుతూ, అధికార గర్వంతో విర్రవీగిన జోగి రమేష్.. చంద్రబాబు గారి ఇంటిపై దాడి చేసిన విషయం ప్రజలందరికీ తెలుసు. కల్తీ మద్యం ఏరులై పారించి, అవినీతి అక్రమాలకు పాల్పడి 83 రోజులు జైలులో ఉండి వచ్చిన వ్యక్తికి బీసీల గురించి మాట్లాడే హక్కు ఎక్కడుంది?" అని మంత్రి ప్రశ్నించారు. తప్పు చేసి జైలుకు వెళితే, బయటకు వచ్చి కులం కార్డును అడ్డుపెట్టుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. జోగి రమేష్ తన సొంత సామాజిక వర్గమైన గీత కార్మికులకు గత ఐదేళ్లలో ఏం చేశారో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం గీత కార్మికుల ఆర్థిక ఎదుగుదల కోసం 10శాతం లిక్కర్ షాపుల లైసెన్సులు కేటాయించడమే కాకుండా 50శాతం ఫీజు రాయితీని కూడా అమలు చేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని బీసీలు, నేడు అధికారం పోయాక గుర్తుకు వస్తున్నారా అని నిలదీశారు. బాపట్ల జిల్లాలో బీసీ వర్గానికి చెందిన అమర్నాథ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి తగులబెడితే, ఆ రోజు కనీసం పరామర్శించడానికి కూడా రాని వ్యక్తులు నేడు బీసీల గురించి మాట్లాడుతుండటం హాస్యాస్పదమని అన్నారు.

"మేము అధికారంలోకి వస్తే బీసీ మహిళా ఎమ్మెల్యే జుట్టు పట్టుకుని లాక్కొస్తాం" అని జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని మంత్రి అన్నారు. 11 సీట్లకు పరిమితమైనా వైఎస్ఆర్సిపి నేతలకు బుద్ధి రాలేదని, మళ్ళీ అధికారంలోకి వస్తామనుకోవడం ఒక పగటి కల మాత్రమేనని ఎద్దేవా చేశారు.ఏ సామాజిక వర్గానికి న్యాయం చేయని జగన్ మోహన్ రెడ్డి టీమ్‌కు ఏ కార్డు వాడే అర్హత లేదని మంత్రి స్పష్టం చేశారు. బీసీల తలరాత మార్చే విధంగా రూ. 51,021 కోట్లతో చరిత్రలో నిలిచిపోయే "బాహుబలి బడ్జెట్" ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి బీసీలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. బీసీల రక్షణ కోసం త్వరలోనే "బీసీ రక్షణ చట్టాన్ని" తీసుకురాబోతున్నామని, జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతి బీసీ బిడ్డకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.

### ప్రజల ఆశలకు బడ్జెట్ ప్రతిరూపం: మాధవి

అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల పుస్తకం కాదు.. ఇది ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు ప్రతిరూపం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర భవిష్యత్తుకు ఒక అద్భుతమైన 'బ్లూప్రింట్' లాగా ఈ బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. 3,32,205 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొచ్చే ఒక 'విజన్ డాక్యుమెంట్'. ఇంతటి భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రి గారికి హృదయపూర్వక అభినందనలు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూ లేని విధంగా మూలధన వ్యయం కోసం ఏకంగా 52,915 కోట్ల రూపాయలు కేటాయించడం శుభపరిణామం. ఇది రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం. దానికి నిదర్శనమే వ్యవసాయ అనుబంధ రంగాలకు కేటాయించిన 13,598 కోట్లు. రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ రంగానికి రికార్డు స్థాయిలో 91,527 కోట్లు కేటాయించాం. పేదరికం లేని సమాజ స్థాపనే మా లక్ష్యం. గత ప్రభుత్వ అవివేకం వల్ల, 'మూడు ముక్కల ఆట' వల్ల అమరావతిని స్మశానవాటికలా మార్చేశారు. కానీ ఈరోజు అమరావతి వైపు ప్రపంచం మొత్తం చూస్తోంది. 2026-27 బడ్జెట్‌లో అమరావతి అభివృద్ధి కోసం 6,000 కోట్లు కేటాయించడం చాలా సంతోషకరం.విశాఖపట్నం, తిరుపతితో పాటు అమరావతిని రాష్ట్రంలోని మూడవ ప్రధాన ఎకనామిక్ రీజియన్‌గా అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్లానింగ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గారి దక్షత ఈ బడ్జెట్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆమె అన్నారు. భవిష్యత్ తరాల కోసం అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ స్థాపన దిశగా రూ. 638 కోట్లు కేటాయించడం మామూలు విషయం కాదు. గత పాలకుల నిర్వాకంతో దెబ్బతిన్న రాజధానిని, నేడు ప్రపంచం గర్వించేలా టెక్నాలజీ హబ్‌గా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది. అమరావతి వైపు యావత్ భారతం చూసేలా ఈ బడ్జెట్ రూపకల్పన జరిగింది. గత ప్రభుత్వం 12.33% భారీ వడ్డీతో అప్పులు చేసి రాష్ట్రాన్ని ముంచేస్తే మా ప్రభుత్వం తన పరపతితో ఆ వడ్డీ రేటును లి9%లికి తగ్గించింది. అప్పులంటే గత పాలకులకు కేవలం 'జేబులు నింపుకోవడం' మాత్రమే తెలుసు. కానీ, చంద్రబాబు నాయుడు గారు తెచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర అభివృద్ధికి, నిర్మాణాత్మక పనులకు చిహ్నంగా మారుతోంది. "అప్పులు చేస్తున్నారని" విమర్శించే గత పాలకులకు ఇది ఒక చెంపపెట్టు. మేము చేసే అప్పులు ప్రజల భవిష్యత్తు కోసం, రాష్ట్ర మౌలిక సదుపాయాల కోసం. అప్పు తెచ్చి అభివృద్ధి చేసి, ప్రజలకు 'పంచభక్ష్య పరమాన్నాలు' వడ్డిస్తున్న చందంగా మా పాలన సాగుతోంది.

ముఖ్యమంత్రి కలఅయిన "హ్యాపీ హెల్దీ వెల్దీ ఆంధ్రప్రదేశ్" లక్ష్యానికి బడ్జెట్ వెన్నెముకగా నిలిచింది. అన్ని శాఖలకు గత ఏడాదికంటే అధిక నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రంపట్ల మాకున్న అకుంటిత దీక్ష నిరూపితమైంది. ఇది కేవలం సంఖ్యల పుస్తకం కాదు.. సంకల్పంతో కూడిన ఒక 'బాహుబలి బడ్జెట్'. ఇంతటి అద్భుతమైన బడ్జెట్‌ను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి, రాష్ట్ర ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు. రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించి, స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయిస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని బడ్జెట్ నిలబెట్టుకుందని గల్లా మాధవి స్పష్టం చేశారు.

# ఉత్తరాంధ్రకు వెలుగు రేఖ

### అభివృద్ధికి కూటమి ప్రభుత్వ ప్రణాళిక

### బడ్జెట్‌లో భారీగా నిధుల కేటాయింపు



అమరావతి (చైతన్య రథం): ఉత్తరాంధ్రకు మహర్దశ పట్టింది. ఉత్తరాంధ్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక ప్రాంతీయ అభివృద్ధి విధానాన్ని అమలు చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలక కేంద్రాలుగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించి.. పెట్టుబడులు, మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి పెట్టింది. దేశ ప్రణాళికా సంస్థ నీతి ఆయోగ్‌తో కలిసి విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్‌కు ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించి, శ్రీకాకుళంనుంచి కోనసీమ వరకు జిల్లాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళికలో మాన్యుఫ్యాక్చరింగ్, సేవలు, మౌలిక వసతులు, పట్టణీకరణ, వ్యవసాయంవంటి రంగాల్లో ఏడు గ్రోత్ డ్రైవర్లు గుర్తించారు. మొత్తం 41 హై ఇంపాక్ట్ ప్రాజెక్టులు అమలు చేసి, మెట్రో రైల్ సహా సుమారు రూ.28 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కేంద్రం మరియు ప్రైవేట్ రంగాలనుంచి నిధులు సమీకరించి ఉత్తరాంధ్రలో భారీ అభివృద్ధి తీసుకురావడం లక్ష్యంగా ఉంది.

### వైసీపీ విధ్వంసం

గతంలో జగన్‌రెడ్డి పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడిందని రాజకీయంగా విమర్శలు వచ్చాయి. మూడు రాజధానుల పేరుతో జగన్‌రెడ్డి ప్రజలను మోసం చేశాడు. రుషికొండను బోడిగుండు చేసి, రూ.500 కోట్లు వృథా చేసి భవనాలు నిర్మించుకున్నాడు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై తెలుగుదేశం వెచ్చించిన రూ.1,832 కోట్లు పనులను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశానికి ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చారు. రైల్వే జోన్, మెట్రో ప్రాజెక్టులు, భోగాపురం ఎయిర్‌పోర్టు, ట్రైబల్ యూనివర్సిటీ గాలికొదిలేశారు. విశాఖ రుషికొండ ఐటీ సెజ్‌నుంచి 14 కంపెనీలు పారిపోయేలా చేసారు. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్‌సీఎల్, ఐబీఎం, ఫిన్‌టెక్, హెచ్‌ఎస్‌బీసీ, షుగర్ ఫ్యాక్టరీస్ ఇలా ఎన్నో పరిశ్రమలు జగన్‌రెడ్డి ముఠా దాష్టికాలు భరించలేక రాష్ట్రంనుంచి తరలిపోయాయి. భోగాపురం ఎయిర్ పోర్ట్ విస్తీర్ణం 500ఎకరాలు తగ్గించి ఆ భూముల్లో వైసీపీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకున్నారు. రుషికొండ నిర్మాణాలు, పరిశ్రమలు వెళ్లిపోవడం, సాగునీటి ప్రాజెక్టులు ఆలస్యం కావడం, రైల్వే జోన్ మరియు భోగాపురం ఎయిర్‌పోర్ట్ ముందుకు సాగకపోవడం వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధి విధ్వంసానికి గురైంది. ఇప్పుడు మాత్రం ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికలు, భారీ పెట్టుబడులు, కేంద్ర సహకారంతో ఉత్తరాంధ్ర అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్లి ప్రాంతీయ అసమానతలు తగ్గించి స్వర్ణాంధ్ర లక్ష్యంతో పని చేస్తోంది.

# రేపు అమరావతికి బిల్‌గేట్స్

### హెల్త్ కేర్ రంగంలో 'గేమ్ ఛేంజర్': సీఎం చంద్రబాబు


ఫైల్‌ఫోటో

అమరావతి (చైతన్యరథం): మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సోమవారం రాష్ట్రానికి వస్తున్నారని సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించారు. శనివారం అమరావతిలో టీడీపీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో ఆయన ఈ విషయం వెల్లడించారు. 'రేపు అమరావతికి బిల్‌గేట్స్ వస్తున్నారు. ఆయన్ను రెండుసార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే' అని సగర్వంగా ప్రకటించారు. తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం గేట్స్‌ను రప్పించానని, ఇప్పుడు సంజీవని పథకం కోసం పిలిపిస్తున్నామని వివరించారు.

**సంజీవని పథకం:**

ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది. బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకం ద్వారా గ్రామీణ ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, మాతా శిశు సంరక్షణ వంటి అంశాల్లో పురోగతి సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ముఖ్య లక్ష్యాలు, ఫీచర్లు..**

డిజిటల్ హెల్త్ రికార్డులు: సంజీవని పథకం కింద ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్/డిజిటల్ హెల్త్ కార్డ్ ఇస్తారు. ఇందులో వైద్య పరీక్షలు, చికిత్స చరిత్ర, ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, వ్యాక్సినేషన్ రికార్డులు స్టోర్ అవుతాయి. మొబైల్ ఫోన్ ద్వారా డాక్టర్ అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవచ్చు. క్యాష్‌లెస్, పేపర్‌లెస్ మాత్రమే కాకుండా తక్షణ సాయం అందుతుంది.

ఉచిత వైద్య సేవలు: ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స (యూనివర్సల్ హెల్త్ కవరేజ్). అవసరమైతే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ కోసం రూ.25 లక్షల వరకు సాయం.

ప్రివెంటివ్ హెల్త్‌కేర్: ముందుగానే రోగాలను గుర్తించడం. ఉదాహరణకు 30 ఏళ్ల దాటిన వారికి, హై-రిస్క్ కేసులకు స్క్రీనింగ్. రాష్ట్రవ్యాప్తంగా 72.73 లక్షల మందికి 42 రకాల వైద్య పరీక్షలు (రక్త పరీక్షలు, డయాబెటిస్, బీపీ, గుండె సంబంధిత వంటివి) చేస్తారు.

టెక్నాలజీ ఇంటిగ్రేషన్: ఏఐ ఆధారిత స్క్రీనింగ్, పర్సనలైజ్డ్ మెడిసిన్ కార్యక్రమాన్ని బిల్-మెలిండా గేట్స్ ఫౌండేషన్, టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) సహకారంతో అమలు చేస్తున్నారు. ఇది ఆయుష్మాన్ భారత్, ఎన్టీఆర్ హెల్త్ సర్వీసెస్‌తో ఇంటిగ్రేట్ అవుతుంది.

**అమరావతితో సంబంధం..**

అమరావతి రాజధాని ప్రాంతంగా ఉండడంతో.. సంజీవని పథకాన్ని ఇక్కడ ప్రధానంగా అమలు చేయాలని చూస్తున్నారు. బిల్‌గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అంశాలను అమరావతిలో ఫోకస్ చేస్తున్నారు.

**అమలు స్థితి..**

మొదటి పైలట్ ప్రోగ్రాం కుప్పం నియోజకవర్గం (చిత్తూరు జిల్లా)లో విజయవంతంగా ప్రారంభమైంది. తర్వాత 2026 జనవరి నుంచి చిత్తూరు జిల్లా మొత్తం అమల్లోకి తెచ్చారు. 2026లో రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా అమలు చేస్తారు. జూలై 2026 నాటికి లక్షల మంది స్క్రీనింగ్ పూర్తిచేసి, ఆరోగ్య భద్రతను బలోపేతం చేయాలనేది ఈ పథకం లక్ష్యం. తద్వారా రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చే 'గేమ్ ఛేంజర్'గా చెప్తున్నారు.

# కడప జిల్లాకు పూర్వవైభవం

### - సీమ ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు



కడప (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పులివెందుల సహా కడప జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల గురించి చర్చించారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, డ్రైన్లు, నిర్మాణాలు, తాగు, సాగునీటి సమస్యలు పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరారు ఎమ్మెల్యేలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు దృష్టికి తెచ్చిన పెండింగ్ బిల్లులు, అసంపూర్తిగా ఉన్న పనులు గురించి విని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు. 5 ఏళ్ల పాలనలో సొంత జిల్లాకు, సొంత నియోజకవర్గానికి జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. సొంత జిల్లాలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయనందునే ఆ స్థాయి వ్యతిరేకత మూటగట్టుకున్నారని చెప్పిన ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ.. నిధులు సమకూర్చి కడపలో ఒక్కో సమస్య పరిష్కరిద్దామని ఎమ్మెల్యేలకు భరోసా ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ '2024 ఎన్నికల ద్వారా కడప జిల్లాకు మళ్లీ పూర్వవైభవం మొదలైంది. మనందరం మరింత ముందుకు పోవాలి. 2029 ఎన్నికల్లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేలా మనం పనిచేయాలి. పొలిటికల్ గవర్నెన్స్‌కు ఈసారి అధిక ప్రాధాన్యం ఇస్తున్నా. అంటే అధికారులు, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు కలిసి ప్రజలకు మంచి చేయడమే గవర్నెన్స్ ఉద్దేశం. ఇప్పటికే ఎమ్మెల్యేలు, మంత్రులే కాదు జిల్లా అధికారుల పనితీరుపైనా నివేదికలు తెప్పించుకుంటున్నా. అంతేకాదు 20 నెలల్లో ఎవరి పనితీరు ఎలా ఉందనే దానిపై... అన్ని కోణాల్లో సమాచారం తెప్పించుకుంటున్నాను. 20 నెలల్లో చాలా అంశాల్లో కూటమి ప్రభుత్వం ఇమేజ్ పెరిగింది. రోజురోజుకూ బలపడేలా నేతల పనితీరు ఉండాలి. ప్రతి వర్గంలో పార్టీ పరంగా, నాయకుల పరంగా బలం పెంచుకోవాలి. రాయలసీమకు ఏం చేసినా మన హయాంలోనే జరిగింది. ఈ విషయాలు ప్రజలకు చెప్పాలి. రాయలసీమకు రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, హార్టీకల్చర్ సాగుకు ప్రోత్సాహకాలు, డ్రిప్ సబ్సిడీలు అన్నీ మనమే ఇచ్చాం. ఇక్కడ మనం చేసిన అభివృద్ధిని, మంచిని, ప్రజలకు సరిగ్గా వివరిస్తే ప్రజల్లో ఎప్పటికీ మనదే పైచేయి. మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో అన్ని రంగాలకు ప్రాధాన్యత హర్షణీయం

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కుప్పం (చైతన్యరథం): రాష్ట్ర బడ్జెట్లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం హర్షనీయమని 'కడ' పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయం నుంచి ఈ మేరకు ఒక ప్రకట విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని రంగాలకూ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రధానంగా విద్య, వ్యయసాయ రంగాలకు అత్యధికంగా కేటాయింపులు చేయడం హర్షణీయమ న్నారు. విద్యా రంగానికి రూ.23,363 కోట్లు కేటాయించడం శుభ పరిణామన్నారు. 'తల్లికి వందనం' పథకానికి రూ.9,668 కోట్లు కేటాయించడం అభినందనీ యం అన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఉన్నత విద్య, సమగ్ర శిక్షా, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాలకు అధిక నిధులు కేటాయించారన్నారు. 'మన బడి-మన భవిష్యత్తు'కు రూ.1,500 కోట్లు కేటాయించి బడులను అభివృద్ధి చేయాలని మంత్రి నారా లోకేష్ అడుగులు ముందుకు వేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలు అభివృద్ధి చెందేలా బడ్జెట్‌లో విద్యా శాఖకు కేటాయింపులు పెంచారన్నారు. మంత్రి నారా లోకేష్ పట్టుదల, కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని చెప్పారు. రైతును రాజుగా నిలపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించిందన్నారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెద్దపీట వేసిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.9,960 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,600 కోట్లు కేటాయించారన్నారు. రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్ రూపొందించి సమర్థంగా అమలు చేస్తున్నది రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రైతుల కోసం ప్రత్యేక ప్రాజెక్టును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రూ.3.32 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి 5కోట్ల ప్రజలు అండగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రజలంతా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

# సూర్యప్రభ వాహనంపై సూర్యనారాయణుడు

### పరవశించిన భక్త జనం - నేడు బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం



తిరుపతి (చైతన్యరథం): శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శనివారం ఉదయం 8 గంటలకు ఆదిత్య మండలం సూర్యప్రభ వాహనంపై ఖడ్గం, గద, విల్లు ధరించి సూర్యనారాయణస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ముందు గజరాజులు నడు స్తుండగా భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాల తో స్వామి వారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్స వం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 15న రథోత్సవం**

కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన ఆదివారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 6.30 గంటలకు స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 7.45 గంటలకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించ నున్నారు.

# శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

- అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- భక్తులకు దర్శన ఏర్పాట్ల పరిశీలన



శ్రీకాళహస్తి (చైతన్యరథం): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మ వార్లకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయ ప్రధాన ద్వారం వద్ద మంత్రికి అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి, చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్, బీజేపీ అధ్యక్షుడు కోలా ఆనంద్‌తో కలిసి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం మంత్రి ఆనం బ్రహ్మోత్సవాల సంద ర్భంగా ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి అడిగి తెలుసుకు న్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం మీడియా తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను స్వామివారికి, అమ్మవారికి సమర్పించడం అ దృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. దర్శన ఏర్పాట్లను పరిశీలించి నట్టు చెప్పారు. శివం టు శివం రహదారి నిర్మాణం కోసం గతం లో రూ.42 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తే రూ.20 కోట్లతోనే పూర్తి చేసి ప్రజలకు, భక్తులకు సేవలు అందించే విధంగా ఆ రహదారిని అందుబాటులోకి తీసుకుని వచ్చి నేడు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శివం నుంచి శివం రోడ్డు, గిరి ప్రదక్షణకు అవసరమైన రహదారి నిర్మాణం, సెంట్రలైజ్డ్ టికెట్ కౌంటర్, ధర్మరాజ స్వామి గుడి దగ్గర షాపింగ్ కాంప్లెక్స్, ఉత్తర గోపురం వైపు సీసీ రోడ్డు, కనస్ట్రక్షన్ షెడ్స్, ప్రచార రథం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు ఎంజీఎం హోటల్ నుంచి టూరిస్ట్ బస్టాండ్ వరకు రెవెన్యూ, ట్రాఫిక్ పోలీస్ అధికారుల సమన్వయంతో మూడున్నర కిలోమీ టర్ వరకు కొత్త రోడ్డును మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. శివం టు శివం రోడ్డు మాస్టర్ ప్లాన్ ఇంప్రూవ్మెంట్ కోసం రూ.5.2 కోట్లతో పార్కింగ్ ఎక్కువ వచ్చేలా మంజూరు చేశామన్నారు. గిరి ప్రదక్షణ రోడ్డు మార్గాన్ని 22 కిలోమీటర్లకు రూ.9.8 కోట్లతో పూర్తి చేయడం, గుడిమల్లం బైపాస్ రోడ్డు నిర్మా ణానికి రేణిగుంట హైవే నుంచి రూ.2.8 కోట్లు మంజూరు చేసి పనులు చేయడం జరుగుతుందన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు ప్రసాదాలు, కైంకర్యాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 16న స్థానికంగా ఉన్న ప్రజలకు ఉచితంగా దర్శనం ఏర్పాట్లు కల్పించడం జరుగుతుందని వివరిం చారు. ఈ నెల 10వ తేదీ నుంచి ఇప్పటివరకు సుమారుగా రోజుకు 30 వేల మంది స్వామి అమ్మ వార్లను దర్శనం చేసుకుం టున్నారని తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయిన ప్పటి నుంచి గడిచిన నాలుగురోజుల్లో 1,36,488 మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని చెప్పారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్టు తెలిపా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా దేవాలయంలో భావి భారత పౌరులు

- శాసనసభను సందర్శించిన విద్యార్థులు
- సభా కార్యకలాపాలపై అవగాహన
- వారితో హోంమంత్రి అనిత గ్రూప్ ఫొటోలు

అమరావతి(చైతన్యరథం): శాసనసభను శనివారం వివిధ పాఠశాలల విద్యార్థులు సందర్శించి సభా కార్యకలాపాలను ప్రత్య క్షంగా వీక్షించారు. చట్టసభలు ఎలా పనిచేస్తాయి? ప్రజా సమస్య లపై చర్చలు ఎలా జరుగుతాయి? వంటి అంశాలపై విద్యార్థులు ప్రత్యక్ష అనుభవం పొందారు. ఇప్పటివరకు 22 పాఠశాలల నుంచి మొత్తం 798 మంది విద్యార్థులు శాసనసభను సందర్శించి నట్లు అధికార వర్గాలు తెలిపాయి. సభా వ్యవహారాలను పరిశీలిం చిన విద్యార్థులు ప్రజాస్వామ్య ప్రక్రియపై అవగాహన పెంపొందిం చుకున్నారు. విరామ సమయంలో మంత్రులు వంగలపూడి అనిత, సవిత, సంధ్యారాణి విద్యార్థుల వద్దకు వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించారు. ఉన్నత లక్ష్యాలతో చదువుకుని దేశాభివృద్ధిలో భాగ స్వాములు కావాలని వారికి సూచించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ పర్యటన ద్వారా ప్రజా స్వామ్య వ్యవస్థపై సమగ్ర అవగాహన పెరిగిందని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.



## పునర్నిర్మాణ సంకల్పం..

# ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్ర బడ్జెట్

గత ప్రభుత్వ అరాచక పాలన మిగిల్చిన ఆర్థిక శిథిలాల నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా కూటమి ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభ లో ప్రవేశపెట్టినరూ. 3,32,205 కోట్లభారీ బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం.

### ఆర్థిక పునరుద్ధరణ

రాష్ట్రం అప్పులఊబిలో కూరుకుపోయిన తరుణంలో ఎంతో బాధ్యతాయుతమైన ఆర్థిక క్రమశిక్షణతో ఈ బడ్జెట్‌ను రూపొం దించారు. రాష్ట్ర బడ్జెట్ ఆర్థిక క్రమశిక్షణ, బడ్జెట్ లోటును తగ్గించడం, మౌలిక సౌకర్యాలపై మరింత దృఢమైన దృష్టి, రాష్ట్ర పునర్నిర్మాణం వైపు దృష్టి సారించడం నేటి బడ్జెట్‌లో ప్రస్ఫుటం గా కనిపించే విషయం. ద్రవ్య లోటును నియంత్రిస్తూనే, రాబడి ని పెంచే మార్గాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ అనుత్పాదక వ్యయాలకు (ఖఅజూతీశీఎబష్ఱఅజవ రాజూవఅ ఎఱఅస్త్ర) చరమగీతం పాడుతూ ప్రతి రూపాయిని 'ఆస్తి కల్పన' (Asset Creation) కోసం కేటాయించడం ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. 11.28% GSDP వృద్ధి రేటు సాధిం చడం ద్వారా రాష్ట్రం ఇప్పటికే ఆర్థిక తిరోగమనం నుంచి బయటపడిందని ప్రభుత్వం సగర్వంగా చాటిచెప్పింది. ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ఈ బడ్జెట్ ఒక క్రమబద్ధమైన ఆర్థిక మార్గదర్శిగా దారి చూపే ప్రయ త్నం చేసింది. రెవెన్యూ లోటును స్థూల రాష్ట్ర ఉత్పత్తిలో 1.11%కు పరిమితం చేస్తూ రూ.22,002 కోట్లకు పరిమితం చేస్తామ ని ప్రతిపాదించారు. అదే విధంగా ద్రవ్య లోటును స్థూల రాష్ట్ర ఉత్పత్తిలో 3.84 శాతానికి రూ.75,868 కోట్లకు పరిమితం చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఆఫ్-బడ్జెట్ అప్పులు.. అప్పులపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టడానికి ప్రభుత్వం తన ఆర్థిక క్రమశిక్షణ నిబద్ధతను ఈ బడ్జెట్‌లో చూపించింది.




మౌలిక సదుపాయాలు, వృద్ధి చోదకాలు, 2047కు 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారాలి అనుకుంటున్న రాష్ట్రం ఆ దిశగా మౌలిక సదుపాయాలు, వృద్ధి చోదకాలు మీద దృష్టి ఈ బడ్జెట్‌లో ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆస్తుల కల్పనలో భాగంగా కీలక ప్రాజెక్టులైన పోలవరం సాగునీటి ప్రాజెక్టు, రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధిని పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. రూ.53,915 కోట్లతో మూలధన వ్యయంపై దృష్టిపెట్టిన ఈ బడ్జెట్, పోలవరం ప్రాజెక్టును జూన్ 2027 నాటికి పూర్తి చేయ డమే లక్ష్యంగా పెట్టుకొంది.

### అప్పుల హేతుబద్ధీకరణ

గత ప్రభుత్వంలో జరిగినట్లు కేవలం "అనుత్పాదక వ్యయం" కోసం కాకుండా రూ.53,915 కోట్ల మూలధన వ్యయం (Capital Expenditure) ద్వారా ఆస్తుల కల్పన కోసం అప్పులను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కీలక రంగాలకు కేటాయింపులు, కేంద్రంతో సమన్వయం తో అధిక వడ్డీ వాణిజ్య రుణాలపై ఆధారపడకుండా, మూలధన వ్యయం కోసం కేంద్రం అందించే 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను వినియో గించుకుకోవాలని ప్రతిపాదించింది.

ప్రైవేట్ పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల పెంపు లో భాగంగా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడానికి, విశాఖ పట్నం ఆర్థిక పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్‌పై బడ్జెట్ దృష్టి సారించింది. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతం (Economic Region) అభివృద్ధికి రూ.28,000 కోట్లు ప్రతిపాదించడం ద్వారా ఉత్తరాంధ్రను పారిశ్రామిక హబ్‌గా మార్చే అడుగులు పడ్డాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఖనిజ రహదారులు, కొత్త హై-స్పీడ్ రైల్ కారిడార్ల వంటి దీర్ఘ కాలిక ప్రాజెక్టులను నొక్కి చెప్పింది. పాఠశాల విద్యకు పెద్దఎత్తున నిధులు, రాష్ట్ర పునర్నిర్మాణం వైపు అడుగులు వేస్తూ ఆర్థిక స్థితిలో మూలధనంతో పాటుగా మానవ మూలధన పెట్టుబడి లాంటిదైన పాఠశాల విద్య రూ.32,308 కోట్లు కేటాయించా రు. అదే విధంగా ఆరోగ్యం కోసం రూ.19,306 కోట్లు భవిష్యత్తు ఉత్పాదకతను మెరుగుపరిచే పునాది పెట్టుబడులుగా కేటాయించారు.

ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం వంటి ప్రతిష్టాత్మక సూపర్ సిక్స్ పథకాలను కొనసాగించడం అనేది, ఆర్థిక పునరుద్ధరణలో రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన వర్గాలు భాగస్వాములయ్యేలా చూసేందుకు ఒక ఆదరువుగా చూస్తోంది తెలుగుదేశం ప్రభుత్వం. మొత్తంగా చూస్తే ఈ బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడమే కాకుండా పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు (20 లక్షల ఉద్యోగాల లక్ష్యం) బలమైన పునాది వేసింది. గత ప్రభుత్వ విధానాల వల్ల దెబ్బతిన్న ఏపీ ప్రతిష్టను పునరుద్ధరిస్తూ, 'విజన్ 2047' దిశగా రాష్ట్రాన్ని నడిపించే ఒక సంపూర్ణ అభివృద్ధి ప్రణాళికగా ఈ బడ్జెట్‌ను అభివర్ణించవచ్చు.

**- నీలాయపాలెం విజయ్‌కుమార్,**
**బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్**



# యుద్ధనౌకల ప్రదర్శనకు సన్నాహకాలు







### యుద్ధ విమానాలు, హెలికాప్టర్ల విన్యాసాలు

విశాఖలో ప్రపంచ యుద్ధ నౌకల ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఫిబ్రవరి 18న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష, 19న మిలాన్, ఇంటర్నేషనల్ సిటీ పరేడ్, 20న ఐయాన్ కానైవ్ ఆఫ్ చీఫ్స్ కార్యక్రమాలు విశాఖలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నావికాదళ యుద్ధ విమానాలు, హెలికాప్టర్ల సన్నాహక విన్యాసాలు అబ్బురపరిచాయి. సాహసంతో కూడిన ఆ విన్యాసాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో జనం ఆర్కే బీచ్‌కు తరలివచ్చారు. యుద్ధ ట్యాంకులు ఇసుక తిన్నెలపై చేసిన విన్యాసాలు వీక్షకులను కనువిందు చేశాయి.

*– విశాఖపట్నం*










# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్



- **రాష్ట్ర ప్రగతికి ఒక 'బ్లూప్రింట్'**
- **ప్రతిఒక్కరికీ మేలు చేసేలా కేటాయింపులు**
- **రాయలసీమ అభివృద్ధికి రూ.30వేల కోట్లు**
- **కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి**

మంగళగిరి(చైతన్యరథం): ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి ఒక 'బ్లూప్రింట్' అని ఎమ్మెల్యే మాధవిరెడ్డి కొనియాడారు. ఈ బడ్జెట్ కేవలం గణాంకాల పుస్తకం కాదని, కోట్లాది మంది ప్రజల జీవితా ల్లో వెలుగులు నింపే మార్పు అని ఆమె అభివర్ణించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం దాదాపు రూ. 3,32,205 కోట్లతో భారీ బడ్జెట్‌ను రూపొందించడం హర్షించదగ్గ విషయం. ముఖ్యంగా మూలధన వ్యయం కోసం రూ. 53,915 కోట్లు కేటాయించడం రాష్ట్ర మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వాని కి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోంది. కరువు పీడిత రాయలసీమ అభివృద్ధికి రూ.30,000 కోట్లు కేటాయించడం చారిత్రాత్మకం. "రాయలసీమ ఇంటిగ్రేటెడ్ అభివృద్ధి" పేరుతో ఈ ప్రాంతాన్ని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగు లు వేస్తోంది. హార్టికల్చర్ సాగు విస్తీర్ణాన్ని 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు (దాదాపు 100% పెరుగుదల) పెంచడం ద్వారా సీమ రైతుల ఆదాయం రెట్టింపు కానుంది. గ్లోబల్ మార్కెటింగ్ యాక్సెస్, మైక్రో ఇరిగేషన్, రోడ్ల ఆధునీకరణ ద్వారా రైతులను వ్యాపారవేత్తలుగా మార్చేలా ప్రణాళి కలు సిద్ధం చేశారు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై కేవలం రూ.2000 కోట్లు కూడా ఖర్చు చేయలేదని, కానీ కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ.8000 కోట్లు ఖర్చు చేసిం దని గుర్తు చేశారు. గత పాలకులు 102 ప్రాజెక్టులను రద్దు చేసి రాయలసీమ బిడ్డలకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. ఈ బడ్జెట్ 2047 విజన్ డాక్యుమెంట్‌కు ఒక దిశానిర్దేశం అని, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమమే పరమావధిగా విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలను బలోపేతం చేసే విధంగా ఉందని తెలిపారు. ఈ బడ్జెట్‌లో మన ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమకు పెద్దపీట వేశారు. రాయలసీమ బిడ్డగా నేను దీనిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. మన సీమలో సుమా రు 3 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. కొత్తగా వచ్చే పారిశ్రా మిక వాడలు, కంపెనీల ద్వారా మన యువతకు ఇక్కడే ఉపాధి దొరుకుతుంది. బతుకు తెరువు కోసం మన వాళ్లు వేరే ఊళ్లకు వలస వెళ్లే అవసరం రాకూడదనేది ఈ బడ్జెట్ ముఖ్య ఉద్దేశం. రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యానవన కేంద్రంగా మారుస్తు న్నాం. సాగు భూమిని భారీగా పెంచి, రైతులకు మైక్రో ఇరిగేషన్ ద్వారా నీరందిస్తాం. పండించిన పంటను వేగంగా మార్కెట్‌కు పంపడానికి రోడ్లను బాగు చేస్తున్నాం. రైతులకు మంచి ధర వచ్చేలా గ్లోబల్ మార్కెట్‌తో లింక్ చేస్తున్నాం. గత ప్రభుత్వం మన ప్రాజెక్టులను గాలికొదిలేసింది. కానీ మన ముఖ్యమంత్రి 18 వేల కోట్ల రూపాయలను సాగునీటి కోసం కేటాయించారు. సమ్మర్ వస్తున్నా కూడా నీటి బొట్టు వృథా కాకుండా పొదుపు చేసి, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి రైతన్నను ఆదుకుం టాం. వైకాపా నాయకుల తీరు చూస్తుంటే వింతగా ఉంది. బడ్జెట్ శనివారం ఉదయం 11:15 నిమిషాలకు ప్రవేశపెట్టారు. కానీ వీళ్లు మాత్రం 13వ తేదీనే మైకుల ముందు కూర్చుని 'బడ్జెట్ బాలేదు' అని విశ్లేషణలు మొదలుపెట్టారు. గవర్నర్ ప్రసంగానికి, బడ్జెట్ ప్రసంగానికి తేడా తెలియకుండా మాట్లాడటం ఏమిటి? విమర్శించడం తప్ప వీరికి మరో పని లేదు. ఎవరో ఒకరు వీరికి బడ్జెట్ గురించి అవగాహన కలిపిస్తే మంచిది. ఈ బడ్జెట్‌లో మన ప్రభుత్వం పోలీస్ శాఖ సంక్షేమానికి చాలా ప్రాధాన్యత ఇచ్చింది. కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు ప్రతిఒక్కరి మేలును ముఖ్యమం త్రి ఆలోచించారు. పోలీసుల ప్రాణాలకు రక్షణగా ఇన్సూరెన్స్ సౌకర్యాలను పెంచారు. మన రాష్ట్రం గంజాయి లేని, డ్రగ్స్ లేని రాష్ట్రంగా మారాలి. యువత, మహిళలు ప్రశాంతంగా ఉండాలి. ఆ లక్ష్యం కోసమే పోలీస్ శాఖను బలోపేతం చేస్తున్నాం. మహిళల సంక్షేమం, శాంతిభద్రతల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలను ప్రతిఒక్కరూ స్వాగతిస్తున్నారు. 2047 నాటికి మన ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడానికి ఈ బడ్జెట్ ఒక బలమైన నాంది. ఇలాంటి బడ్జెట్‌ను విమర్శించడం వైకాపా నాయ కుల అవివేకమని మండిపడ్డారు.

# థ్యాంక్యూ..సీఎం సార్

### చంద్రబాబుకు 108 ఉద్యోగుల కృతజ్ఞతలు




అమరావతి (చైతన్యరథం): ఏపీ 108 ఆంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పని చేస్తున్న ఈఎంటీలు, పైలెట్లకు జీతాలు పెంచిన విషయం తెలిసిందే. దీంతో వారు 108 వాహనం ఎదురుగా 'థ్యాంక్యూ... సీఎం సార్' అంటూ ప్లకార్డులు ప్రదర్శించి సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఉన్న తమ జీతానికి అదనంగా నెలకు రూ.2 వేలు పెంచిందని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఐదేళ్లు, పదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్‌గ్రేడేషన్ చేయాలని తీసుకున్న నిర్ణయంతో తమకు ఆర్థిక వెసలుబాటు కలుగుతుందని తెలిపారు. విధులు నిర్వహించే వాహనం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# శైవక్షేత్రాలకు 146 బస్సులు



తిరుపతి(చైతన్యరథం): మహాశివరాత్రిని పురస్కరించుకుని రాష్ట్రంలో పలు శైవక్షేత్రాలకు జిల్లాలోని వివిధ డిపోల నుంచి 146 ఆర్టీసీ బస్సులు తరలివెళ్లాయి. నరసారావుపేట జిల్లా కోటప్ప కొండకు 70 సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లు, 6 సాధారణ ఎక్స్‌ప్రెస్‌లు, మదనపల్లెలోని మల్లయ్య కొండకు 30 సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లు, శ్రీశైలానికి సాధారణ ఎక్స్‌ప్రెస్‌లు 30, అల్ట్రాడీలక్స్‌లు 2, సూపర్ లగ్జరీలు 8 బస్సులు శుక్రవారం మధ్యాహ్నం నుంచి బయల్దేరి వెళ్లాయి. శని, ఆది, సోమవారాల్లో ఆయా క్షేత్రాలకు రాకపోకలు సాగించి శివభక్తులను గమ్యస్థానాలకు చేర్చనున్నాయి. మంగళవారం ఉదయానికి తిరిగి రానున్నాయి. జిల్లాలో బస్సుల కొరత ఏర్పడకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. తిరుమలకు ఎలక్ట్రిక్ బస్సులను పూర్తిస్థాయిలో తిప్పనున్నారు. కడప, నెల్లూరు, మదనపల్లె పట్టణాలకు తిరిగే ఎలక్ట్రిక్ బస్సుల్లో కొన్నింటిని దారిమళ్లించారు. చెన్నై, బెంగళూరు, కంచి, వేలూరు, సత్యవేడు వంటి దూర ప్రాంతాలకు ఆపివేసి మూడురోజుల పాటు ఘాట్‌సెక్షన్‌కు కేటాయించారు. తిరుపతి – శ్రీకాళహస్తికి నడిపేందుకు చిత్తూరు 1, 2 డిపోల నుంచి 10ఎక్స్‌ప్రెస్ బస్సులు రప్పించారు. సిబ్బంది కొరతతో డ్యూటీలు కేటాయించడం అధికారులకు తలనొప్పిగా మారింది.

# జిరాయితీ భూముల ఆక్రమించిన వైసీపీ నేతలు



- మాజీ ఎమ్మెల్యే చల్లా అండతో భూమి కబ్జా
- ఎంపీడీవో, వైసీపీ నేతలతో కుమ్మక్కై నిధుల మళ్లింపు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్, సుజయ కృష్ణా రంగారావు, ఉండవల్లి శ్రీదేవి

మంగళగిరి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లాలో వైసీపీ నేతల జిరాయితీ భూముల ఆక్రమణలపై బాధితులు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనకాపల్లి జిల్లా రోలు గుంటకు చెందిన సుర్ల రామకృష్ణ, సుర్ల నరసింహమూర్తి సమస్య ను వివరిస్తూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలు తమ గ్రామంలో రైతుల జిరాయితీ భూములను ఆక్రమించి పోలీసుల పహారాలో బలవంతంగా అక్రమ మట్టి రోడ్డు వేశారు. రీసర్వే పేరుతో జిరాయితీ భూమికి ప్రభుత్వ ఖాతా నంబర్ 5555 (ఎల్‌పీ నెం: 1041) కేటాయించి రికార్డులను తారుమారు చేశారు. కేసు కోర్టు పరిధిలో ఉండగా అనకాపల్లి డీఎస్పీ శ్రావణి తమను ఆఫీసు కు పిలిపించి కనీసం వివరాలు కూడా చూడకుండా వైసీపీ నాయకుల ముందే తమను భయభ్రాంతులకు గురిచేశారు. “రైతుల భూమిలో నుంచి దారి ఇస్తారా ఇవ్వరా?” అంటూ బెదిరిం చడమే కాకుండా, ప్రజాప్రతినిధి అని చూడకుండా ఎంపీటీసీపై రౌడీషీట్ ఓపెన్ చేస్తానని, “గెట్ అవుట్” అంటూ ఐదు పర్యాయా లు దుర్భాషలాడారు. వారిపై చర్యలు తీసుకుని న్యాయబద్ధంగా రైతులకు చెందాల్సిన జిరాయితీ భూమిని కాపాడాలని మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏపీ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ కృష్ణా రంగారావు, ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండ వల్లి శ్రీదేవిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

**భూమి తనఖా పెట్టుకుని ఇవ్వమంటే వేధిస్తున్నారు**

గుంటూరు జిల్లా వెంగళాయపాలెంకు చెందిన భాగ్యలక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు చెందిన 46 సెంట్ల పొలాన్ని తాకట్టు పెట్టి మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటకృష్ణారెడ్డి ద్వారా చల్లా శ్రీనివాసరెడ్డి వద్ద రూ. 5 లక్షలు అప్పుగా తీసుకు న్నాం. ఇప్పుడు తాము అసలు, వడ్డీ తీసుకుని తమ పొలం పత్రాలు తిరిగి ఇవ్వమని అడుగుతుంటే.. మాజీ ఎమ్మెల్యే నిరాకరి స్తున్నారు. పొలం ఇచ్చే ప్రసక్తే లేదని పైగా చల్లా శ్రీనివాసరెడ్డి అడ్డ గోలుగా చక్రవడ్డీలు వేసి వేధిస్తున్నారు. ఈ వ్యవహారంలో వైసీపీకి చెందిన జిల్లా కార్యకర్త రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి అనే వ్యక్తులు తమను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**వైసీపీ నేతలతో కుమ్మక్కై నిధుల దుర్వినియోగం**

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటకు చెందిన మారప్ప గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..మండల అభివృద్ధికి సంబంధించిన నిధు ల విషయంలో ఎంపీడీవో టీడీపీ కార్యకర్తలకు, మండల స్థాయి నాయకులకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఎంపీడీవో ఇప్పటికీ పాత పద్ధతిలోనే వైసీపీ నాయకులతో కుమ్మక్కై నిధులను విడుదల చేస్తు న్నారు. సీసీ రోడ్లు, గ్రావెల్ పనుల కోసం మంజూరైన సుమారు రూ. 60 లక్షల నిధులను స్థానిక తెలుగుదేశం నాయకులను సంప్రదించకుండానే వైసీపీ సానుభూతిపరులకు కేటాయించారు. వారిపై చర్యలు తీసుకుని ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి ఎంపీడీవోపై విచారణ జరిపించి నిధుల వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరాడు.

**భూ సమస్యలు పరిష్కరించండి**

విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం దేవరపోదిలం గ్రామానికి చెందిన వెంకటరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో ఈ 2.93 ఎకరాల భూమి ఉంది. ఈ 1.23 ఎకరాల భూమి పొరపాటున 22/ఏ సెక్షన్ లేదా జాబితాలో చేర్చబడింది. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సదరు భూమిని 22/ఏ జాబితా నుంచి తొలగించి సరైన రికార్డుల్లో నమోదు చేయాలని కోరాడు.

గుంటూరు జిల్లా పెదనందిపాడుకు చెందిన సాహెబ్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు గౌరిజవోలు గుంటపాలెం గ్రామంలోని సర్వే నంబర్ 428ఏలో తనకు 0.68 సెంట్లు భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి సరైన కొలతలు లేకపోవడం వల్ల సరిహద్దుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తన భూమిని చట్టబద్ధంగా కొలిపించి తనకు అప్పగించవలసిందిగా కోరాడు.

**భూమిని కబ్జా చేశారు..**

అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం నందిరెడ్డిగారిపల్లె గ్రామానికి చెందిన షేక్ షామీర్ బాషా గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. అంగళ్ళు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 139 లోని ఎ.0.99 సెంట్లలో తన తండ్రి విక్రయించగా మిగిలిన 44 సెంట్లు భూమికి తనకి సర్వ హక్కులు కలిగి ఉన్నాయి. గత పదేళ్లుగా కౌలుకు ఉన్న ఆవుల రవీంద్ర, ఆవుల చలపతి, వారి కుటుంబ సభ్యులు ఈ భూమిని అక్రమంగా కబ్జా చేశారు. తహశీల్దార్ కార్యాలయ అధికారులు భూమిని సర్వే చేయడానికి రాగా ఎదుటి పక్షం వారు రెవెన్యూ సిబ్బందిని అడ్డుకుని తరిమివేశారు. సర్వే యర్ ముందే తమను కులం/మతం పేరుతో దూషించి ప్రాణహాని తలపెట్టారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**భూమికి పొజిషన్ చూపించాలి**

శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం వొంద్రుజోల గ్రామానికి చెందిన తిరుపతిరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ... తమ గ్రామంలో సర్వే నెం. 23లో తనకు 12 సెంట్ల స్థలం ఉంది. మొత్తం భూమిలో తన పేరు మీద 4 సెంట్లు, తన భార్య రేగాన లక్ష్మి పేరు మీద 4 సెంట్లు (మొత్తం 8 సెంట్లు) మాత్రమే రికార్డు ల్లో చేర్చి పొజిషన్ ఇచ్చారు. మిగిలిన భూమికి సంబంధించిన రికార్డులు ఇంకా తన పేరు మీద మారలేదు. గతంలో దరఖాస్తు చేసినప్పటికీ మిగిలిన భూమిని తనకు అప్పగించడంలో అధికారు లు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**పొలం దారిని మూసివేశారు**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన రోజా గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా జిల్లా కోడూరు మండలం విశ్వనా థపల్లి గ్రామంలో తన తండ్రికి 2.45 ఎకరాల భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అనే వ్యక్తి పొలానికి వెళ్లే దారిని, సాగునీరు వచ్చే బోదెలను అక్రమంగా పూడ్చివేశారు. పంట పొలాలకు మంచినీరు వచ్చే మార్గం, అలాగే మురుగు నీరు బయటకు పోయే రెండు బోదెలను పూడ్చివేయడం వల్ల పంటకు నీరు అందక పంట చేతికి వచ్చే సమయంలో ఎండిపో యే పరిస్థితి ఏర్పడింది. వారిపై కఠిన చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# పెట్టుబడులకు కేంద్రంగా విశాఖపట్నం

- అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది
- మంత్రి నారాయణ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్
- అవని హిల్ సైడ్ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ



విజయవాడ(చైతన్యరథం): సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో విశాఖపట్నం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, పెట్టుబ డులకు స్వర్గధామంగా మారుతుందని పురపాలక మంత్రి పొంగూ రు నారాయణ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నారు. విశాఖకు చెందిన ఆదిత్యాస్ కంపెనీకి చెందిన అవని హిల్ సైడ్ వెంచర్ బ్రోచర్‌ను వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. అచ్చుతాపురం మండలం జి పి అగ్రహారం వద్ద ఆదిత్యాస్ కంపెనీ అధినేత జయరాం 8.37 ఎకరాల్లో ఈ అవని హిల్ సైడ్ అనే కొత్త లేఅవుట్‌ను ప్రారంభించారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014లో ప్రధాని మోదీ చెప్పినట్లుగా ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలని లక్ష్యంతో ఇలాంటి వెంచర్లు వేసే సంస్థకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఒక వెంచర్‌ను పూర్తి చేసుకుని మరొక వెంచర్ ప్రారంభి స్తున్న జైరామ్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మాధవ్ మాట్లాడుతూ తమ ఊరు విశాఖపట్నం పక్కనే అచ్యుతాపురం అనేక రకాల పరిశ్రమలు వచ్చాయని, మొత్తం దేశ విదేశాల నుంచి ఫార్మాస్యూటికల్ దగ్గర నుంచి అచ్చుతాపురం సెజ్‌లో అనేక పరిశ్రమలు వచ్చాయని వివరించారు. ఇలా అనేకమందికి గృహాల అవసరం ఏర్పడిందన్నారు. అచ్యుతాపురంలో ఒక మంచి సుందరమైన ప్రదేశంలో ఇళ్ల పక్కనే అవని విలేజ్ రిసార్ట్స్ నిజం గానే అద్భుతమని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ చేతులమీదగా మనకు వరల్డ్ క్లాస్ రాజ ధాని నిర్మాణం అవుతుందని, కేవలం వరల్డ్ కాస్ రాజధాని అమరావతి మాత్ర మే పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా గతంలో స్మార్ట్ సిటీస్ ఏవై తే ఉన్నా యో వాటిని మరింత స్మార్ట్‌గా చేయడానికి టు టైర్, త్రీ టైర్ సిటీస్‌ని కూడా పెద్దఎత్తున అన్ని రకాల వసతులు కల్పించడానికి కృషిచేస్తున్నట్టు వివరించారు.

# 1962 అంబులెన్స్ సేవలతో పశువులకు ప్రాణదానం

**వేగంగా పశువైద్యంతో రైతాంగం హర్షం - కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో రైతుల హర్షం**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 1962 పశు అంబులెన్స్ సేవలు గ్రామీణ ప్రాం తాల్లో రైతులకు మేలు చేకూరుస్తున్నాయి. పశువుల ఆరోగ్య పరి రక్షణలో ఈ సేవలు వేగంగా, సమర్థవంతంగా పనిచేస్తూ అనేక ప్రాణాలను కాపాడుతున్నాయి. సమాచారం అందిన వెంటనే 1962 అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి తక్షణ చికిత్స అందిస్తున్నారు. డయల్ 1962కు వేగంగా స్పందిస్తుండటంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణే కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు. ఈ ప్రాంతంలో 30కు పైగా పశువులకు అంటువ్యాధి సోకిన విషయాన్ని గుర్తించారు. కాల్ అందుకున్న సిబ్బంది వ్యాధి నియం త్రణ ప్రోటోకాల్ ప్రకారం పశువులకు అవసరమైన మందులు, ఇంజెక్షన్లు అందించి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు. భవిష్య త్తులో వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు కూడా చేపట్టారు. దీంతో ఆ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేశారు. “సమయానికి వైద్యం అందకపోతే పెద్ద నష్టం జరిగేది. 1962 సేవలు మా పశువులకు ప్రాణ రక్షగా నిలిచాయి” అని రైతులు పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంపదే ప్రధాన ఆధారం. అలాంటి పశుసంపదను కాపాడటంలో 1962 అంబు లెన్స్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వం ప్రజల అవస రాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ సేవలు నిజంగా ఫలితాలు ఇస్తున్నాయనడానికి ఇది మరో నిదర్శనం.





# ఉల్లాసంగా... ఉత్సాహంగా...

## 'మాటా' 2వ కన్వెన్షన్ 2026 కోసం గ్రేటర్ ఫిలడెల్ఫియా గ్రాండ్ కిక్ ఆఫ్

మాల్వెర్న్: ఏకతాభావం, సంస్కృతి, నిబద్ధతతో నిండిన ఒక మరపురాని సాయంత్రం అది. అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా) ఎంతో ఆత్మీయంగా, ఎంతో గర్వంగా 2వ మాటా కన్వెన్షన్-2026 కోసం గ్రేటర్ ఫిలడెల్ఫియా గ్రాండ్ కిక్ ఆఫ్ వేడుక నిర్వహించింది. ఆ కార్యక్రమం ఉత్సాహం, ఆనందం, ఉల్లాసం, అక్షరాలా విద్యుత్ వేగంతో నిండిపోయింది.

కన్వెన్షన్ తేదీలు: 2026జూన్ 19,20

వేదిక: గ్రేటర్ ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్, ఓక్స్, పీఏ.

మాల్వెర్న్, పీఏలోని అందమైన బ్లూరోజ్ ఈవెంట్ సెంటర్లో నిర్వహించిన వేడుకకు 400కి పైగా కమ్యూనిటీ సభ్యులు హాజరయ్యారు. తీవ్ర చలిగాలులు, క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ మన తెలుగు సమాజం విషయంలో ఏదీ మనలను ఆపలేదని మరోసారి నిరూపించారు.

విశ్వాసం, ఉదారతకు అద్భుతమైన నిదర్శనంగా, విరాళాలు, స్పాన్సర్‌షిప్‌ల రూపంలో పావు మిలియన్ డాలర్లకు పైగా



హామీలు లభించాయి. ఇది మాటా లక్ష్యం, నాయకత్వం, 2026 కన్వెన్షన్‌పై ఉన్న విశ్వాసానికి గొప్ప గుర్తింపు.

ఈ విజయవంతమైన సాయంత్రాన్ని సాధ్యం చేసిన అంకితభావం గల నాయకులకు గాఢమైన కృతజ్ఞతలు:

స్థాపకుడు, అడ్వైజరీ కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్ గణగోని

అధ్యక్షుడు: రమణ కృష్ణ కిరణ్ దుద్దగి

ఖజాంచి: శ్రీధర్ గుడాల

ఈవీపీ: ప్రవీణ్ గుడూరు

సంయుక్త కార్యదర్శి: విజయ్‌భాస్కర్ కలాల్

కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్: కల్యాణి





ఆధ్యాత్మిక డైరెక్టర్: శిరీష

స్పోర్ట్స్ డైరెక్టర్: సురేష్ కాజానా

బోర్డు సభ్యులు: మల్లిక్ బొల్ల బాబా సొంట్యానా, ప్రాంతీయ వీసీపీలు, ఆర్‌సీలు, స్టాండింగ్ కమిటీలు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, అంకితభావంతో పనిచేసిన వాలంటీర్లు.

మాటా కన్వెన్షన్ కన్వీనర్ శ్రీధర్ గుడాల, సమాజ నాయకులు రవి పొట్లూరి, రామ్‌మోహన్ తాళ్లూరి, సురేష్ బొండుగుల, సురేష్ రెడ్డి, రమణ కొంథా, సత్యరెడ్డి, రెహ్మాన్, పవన్, కమల్... మరెందరికో వారి నిరంతర ప్రోత్సాహం, మద్దతుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ, స్థానిక తెలుగు సంస్థలకు, ఫిలడెల్ఫియా, న్యూజెర్సీ, డెలావేర్, న్యూయార్క్, హారిస్‌బర్గ్, అమెరికా అంతటా ఉన్న మాటా చాప్టర్లకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఈ సాయంత్రం మన సేవ, సంస్కృతి, సమానత్వం అనే మౌలిక విలువలను ప్రతిబింబించింది. తెలుగు వారసత్వాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



ప్రధాన ఆకర్షణగా 2026 అధికారిక మాటా కన్వెన్షన్ ప్రమోషనల్ వీడియోను ఆవిష్కరించారు. ఇది మరింత గొప్ప, స్మరణీయమైన కన్వెన్షన్‌కు నాంది పలికింది.



## కువైట్‌లో ఘనంగా

# భారత్ మేళా 2.౦

## లక్షలాది మంది భారతీయుల సందడి

కువైట్: కువైట్‌లో "భారత్ మేళా 2.0" అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహోత్స వాన్ని భారత రాయబారి పరిమిత త్రిపాఠి అధికారికంగా ప్రారంభించారు. భారత దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 57 సాంస్కృతిక బృందాలకు చెందిన సుమారు 500 మందికి పైగా కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల సంప్రదాయ నృత్యాలు, జానపద కళలు, సాంస్కృతిక వైభవం, వంటకాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలు, ప్రాంతీయ కళా రూపాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. భారతదేశం వైవిధ్యభరిత సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఈ మేళా జరగడం విశేషం.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంప్రదాయ నృత్యాలు కూచిపూడి, కోలాటం ప్రదర్శనలు విశేష ప్రశంసలు అందుకుని ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నాయి.

సుమారు రెండు లక్షల మంది భారతీయులు ఈ కార్యక్రమానికి హాజరుకావడం కువైట్ చరిత్రలోనే ఒక విశిష్ట ఘట్టంగా నిలిచింది. ప్రవాస భారతీయులు ఒకే వేదికపై కలిసి తమ సంస్కృతిని ఆవిష్కరించడం ద్వారా "వైవిధ్యంలో ఏకత్వం" అనే భారత్ స్ఫూర్తిని చాటి చెప్పారు. 'భారత్ మేళా-2.0'ను విజయవంతంగా నిర్వహించిన ఎంబసీ అధికారులకు ప్రజలు సంఘీభావం తెలిపారు.

ఈ మహోత్సవం భారత ఐక్యత, సంస్కృతి వైభవం, ప్రవాస భారతీయుల ఏకతను ప్రతిబింబించిన గొప్ప వేడుకగా నిలిచింది. మేళా ప్రాంగణమంతా వివిధ రాష్ట్రాల ప్రజలతో, సంప్రదాయ దుస్తులతో వచ్చిన చిన్నారులతో కళకళలాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించింది.

భారత్ మేళా-2.0 కేవలం సాంస్కృతిక కార్యక్రమం కాకుండా భారతీయుల గర్వాన్ని, అనుబంధాన్ని, దేశ ప్రేమను ప్రతిబింబించిన చారిత్రాత్మక వేడుకగా నిలిచింది.

కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ తెలుగుదేశం కౌన్సెల్-కువైట్ వెంకట్ కోడూరి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఎంబసీ అధికారులకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున అభినందనలు తెలియజేశారు. భారతీయుల ఐక్యతను ప్రతిబింబించే ఈ మహోత్సవానికి తన సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.





## యూఎస్‌ఏలో తెలుగు ఎన్‌ఆర్‌ఐ

# అదృశ్యం!

### ఆచూకీ కోసం 'తానా' ప్రయత్నాలు

అలాస్కా: అలాస్కాలో అదృశ్యమైన ఎన్‌ఆర్‌ఐ హరి ఆచూకీ కోసం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నాయకులు చేస్తున్న అన్వేషణ వివరాలను తానా ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ కృష్ణప్రసాద్ సోంపల్లి హరి తల్లితండ్రులకు, బంధువులకు వివరించారు.

హ్యూస్టన్‌లో నివసిస్తున్న ప్రకాశం జిల్లా అద్దంకికి చెందిన కరసాని హరి డిసెంబరు 22న అలాస్కా పర్యటనకు వెళ్లి అదృశ్యమైన సంగతి తెలిసిందే. తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, అంతర్జాతీయ విద్యార్థుల సమన్వయకర్త డాక్టర్ ఉమా ఆర్.కటికి సూచన మేరకు సంతమాగులూరులో నివసిస్తున్న హరి కుటుంబాన్ని ప్రసాద్ సోంపల్లి సందర్శించారు. హరి తల్లిదండ్రులను, అతని సన్నిహితులను కలిశారు. తానా ప్రతి సంవత్సరం అనేక కేసులను పరిష్కరిస్తోందని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సహాయం చేస్తుంటుందని చెప్పారు. కానీ ఈ కేసు ప్రత్యేకమైనది కావడంతో తాము అన్ని




విధాలుగా చర్యలు చేపట్టినట్టు వివరించారు. అలాస్కాలో ముఖ్యంగా అక్టోబరు నుంచి ఏప్రిల్ వరకు వాతావరణ పరిస్థితులు అధ్వానంగా ఉంటాయని తెలిపారు.

అమెరికాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన కోమటి జయరాం సహాయంతో ఏపీ ప్రభుత్వం అమెరికా, అలాస్కా ప్రభుత్వానికి ఈ అన్వేషణలో సహాయపడమని సిఫార్సు లేఖలను జారీ చేసిందని చెప్పారు. విదేశాల్లో నివసిస్తున్న తమవారి కోసం, తల్లితండ్రులు, విద్యార్థులు తమ ప్రియమైన వ్యక్తిని ట్రాక్ చేయడంలో టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపిల్ ప్రొడక్ట్ ఎయిర్‌ట్యాగ్ స్పెషాలిటీ గురించి లోతుగా వివరించారు. హరి కరసాని ఆచూకీ లభించే వరకూ అలాస్కా ప్రభుత్వ కృషి ఆగదని చెప్పారు.

అమెరికాలో నివసిస్తున్న తమ ప్రియమైన వారి పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలతో ప్రతిరోజూ మాట్లాడాలని సూచించారు. అమెరికాలో ఉండేవారు కూడా ఎంత బిజీగా ఉన్నప్పటికీ భారత్‌లోని తమ తల్లితండ్రులతో, బంధువులతో రోజూ మాట్లాడుతూనే ఉండాలని కోరారు. తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరిస్తూ... అమెరికాలో ఉన్నవారు ఏదైనా సలహా కావాల్సి వస్తే 1-855-687-8262 (లేదా) 855-OUR-TANAకు కాల్ చేయాలని సూచించారు.



# సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్

**● హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అదితి గజపతి**



విజయనగరం (చైతన్యరథం): 2026-27 రాష్ట్ర బడ్జెట్‌ను రూ.3.32 లక్షల కోట్ల అంచనాతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధిని, సంక్షేమంలో సమాంతరంగా ముందుకు తీసుకువెళ్తుందని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు. సంక్షేమానికి పెద్దపేట వేస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్ల సేవలో వంటి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించారని, ముఖ్యంగా యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న నారా లోకేష్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తూ చీఫ్ జాబ్ క్రియేటర్‌గా చరిత్రలో నిలుస్తారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు 24 గంటల్లోనే ధాన్యం కొనుగోలు డబ్బులు జమ చేస్తున్నామని, అదేవిధంగా ఈ బడ్జెట్ లో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. పారదర్శక పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 900 సేవలు అందిస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తికి రోజుకు 55 లీటర్లు త్రాగునీరు అందేలా ప్రభుత్వం ప్రణాళిక చేస్తుందని అన్నారు. పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించారు. నాగావళి - చంపావతి నదుల అనుసంధానం, భోగాపురం విమానాశ్రయం నిర్మాణంతో మన ప్రాంతానికి మేలు కలుగుతుందని అన్నారు.

# 'ఇంద్రధనస్సు'తో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం



అమరావతి (చైతన్యరథం): ప్రజా పాలన దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో చారిత్రక ముందడుగు వేసింది. 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, దివ్యాంగుల సంక్షేమం కోసం 'ఇంద్రధనస్సు' పేరుతో సరికొత్త పథకాన్ని ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రూపొందించిన ఈ పథకం కింద, రాష్ట్రంలోని దివ్యాంగ పురుషులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు మహిళలకు మాత్రమే పరిమితమైన ఉచిత బస్సు ప్రయాణాన్ని, ఇప్పుడు దివ్యాంగ పురుషులకు కూడా విస్తరించడం ద్వారా వారి రవాణా కష్టాలను తీర్చడమే కాకుండా, ఆర్థిక భారాన్ని తగ్గించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఉద్యోగం, విద్య, వైద్యం వంటి అవసరాల కోసం వారు సులభంగా ప్రయాణించేందుకు ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుంది. దివ్యాంగుల సాధికారతకు పెద్దపీట వేస్తూ, వారిని సమాజంలో భాగస్వామ్యం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ బడ్జెట్ కేటాయింపులు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 'ఇంద్రధనస్సు' పథకం కేవలం ఉచిత ప్రయాణానికే పరిమితం కాలేదు. దివ్యాంగుల కోసం మరిన్ని కీలక వరాలను ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా గతంలో నిలిచిపోయిన సబ్సిడీ పథకాలను తిరిగి ప్రారంభించనున్నారు. క్రీడల్లో రాణించాలనుకునే దివ్యాంగుల కోసం ప్రత్యేక క్రీడా శిక్షణ కార్యక్రమాలు, వారికి సొంత ఇంటి కల నెరవేర్చేలా గృహ నిర్మాణంలో ప్రత్యేక మద్దతు ఇవ్వనున్నారు. అలాగే, వినికిడి లోపం ఉన్నవారికోసం ప్రత్యేక డిగ్రీ కళాశాల ఏర్పాటు, దివ్యాంగుల కోసం ప్రత్యేక భవనాల నిర్మాణం వంటి ప్రతిపాదనలను కూడా బడ్జెట్‌లో పొందుపరిచారు. ఇవన్నీ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉద్దేశించినవేనని ప్రభుత్వం పేర్కొంది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలపై హర్షం

విజయనగరం (చైతన్యరథం): ఫీజు రీయింబర్స్‌మెంటుని విడుదల చేయడం పట్ల టీఎన్ఎస్ఎఫ్ హర్షం వ్యక్తం చేసింది. స్థానిక టీడీపీ కార్యాలయంలోని అశోక్ బంగ్లాలో నారా లోకేశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు బెవర భరత్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పొగిరి పైడిరాజులు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. టీడీపీ అధికారం లోకి రాగానే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేస్తూ వచ్చిందన్నారు. తాజాగా రూ.1,200 కోట్లను ప్ర భుత్వం విడుదల చేసిందన్నారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు నారా లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ ఎఫ్, తెలుగు యువత నాయకులు కాళ్ల గౌరీ, గేదేల సతీష్, పీకేఎల్ రాజు, కిలాన వెంకటేష్, రాయపాటి సంతోష్, విజయ్ పాల్గొన్నారు.

# ఫేస్‌బుక్‌లో లింక్ క్లిక్ చేస్తే లక్షలు పోయాయి! గోదావరి జిల్లాలో సైబర్ మోసం!

**●రెండు రోజుల వ్యవధిలో ఇద్దర్ని ట్రాప్‌లోకి దించి లక్షలు కొట్టేసిన కేటుగాళ్లు**



సైబర్ కేటుగాళ్లు పన్నుతున్న ఉచ్చులో వాళ్లు వీళ్లు అని కాదు చాలా మంది పడుతున్నారు. అతి తక్కువ ధరలకే మీకు కావాల్సిన వస్తువులు లభిస్తాయని, లేదా అత్యంత తక్కువ సమయంలోనే వ్యాపారం చేసి ధనవంతులు కావచ్చని ఊరిస్తున్నారు. ఈ మోసపూరితమైన లింక్‌లు సోషల్ మీడియాలో పోస్టు చేసి ఆకట్టుకున్నారు. దాన్ని క్లిక్ చేసిన వారిని టార్గెట్ చేసి వారి వద్దనున్న మొత్తం ఊడ్చేస్తున్నారు. ఇలా ఇప్పుడు గోదావరి జిల్లాలోని ప్రజలను టార్గెట్ చేసిన సైబర్ మోసాలు ఎక్కవగా వెలుగులోకి వస్తున్నాయి. కేవలం రెండు రోజుల వ్యవధిలో ఓ ఉపాధ్యాయుడిని ఎరువుల పేరుతో ట్రాప్‌లోకి దింపిన సైబర్ మోసగాళ్లు రూ.24 లక్షలు అతని ఖాతాల్లోనించి లాగేశారు. మరో ఆర్ ఎంపీ వైద్యుడిని నకిలీ నాప్‌టాల్ వెబ్ సైట్ ద్వారా అతి తక్కువ ధరకే ఫోన్ ఇస్తామని చెప్పి లక్ష రూపాయలు లాగేశారు. ఇలా ఈ తరహా మోసాలు ఇటీవల కాలంలో గోదావరి జిల్లాలో పెరగడం ఆందోళనకరంగా మారింది..

### ఉపాధ్యాయుడికి ఎరువుల పేరుతో ఎర

సైబర్ నేరగాళ్లు వేస్తున్న వలలో ఉన్నత చదువులు చదువుకున్నవారు సైతం చిక్కుకుంటున్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పి ఏది మంచో ఏది చెడ్డో చెప్పే గురువు స్థానంలో ఉన్న ఓ ఉపాధ్యాయుడు సైబర్ మోసగాళ్లను నమ్మి రూ.24 లక్షల డబ్బును పోగొట్టుకున్నాడు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మామిడికుదురు మగటపల్లి గ్రామానికి చెందిన కొనుకు శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుడు మొబైల్ ఫోన్‌లో ఫేస్‌బుక్ స్క్రోల్ చేస్తుండగా కేంద్ర ప్రభుత్వ స్కీమ్ పేరుతో ఒక ఆకర్షణీయమైన లింక్ కనిపించింది. ఈ స్కీమ్‌లో చేరితో రూ.10 లక్షల విలువైన ఎరువులు పంపిస్తామని ఆ వెబ్ సైట్‌లో ఉంది. వీటిని విక్రయించడం ద్వారా రూ.5లక్షల లాభం వస్తుందని నమ్మబలికారు. దీంతో ఆ లింక్‌లో లాగిన్ అయ్యి తన భార్య పేరున వివరాలన్నీ నమోదు చేశాడు. ఇలా చేసిన కొద్ది సమయంలోనే సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి మీకు లారీ ఎరువులు సరకు వస్తుందని, ముందస్తుగా కొన్ని ఛార్జీలు చెల్లించాలని సూచించారు. దీంతో కొంత మొత్తంలో వారిచ్చిన బ్యాంకు ఖాతాకు పంపించిన శ్రీనివాస్ ఆపై పెద్ద మొత్తంలో దఫదఫాలుగా మొత్తం రూ.24 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశారు. రోజులు గడుస్తున్నా ఎరువులు రాకపోగా మళ్లీ ఫోన్ చేసి సరకు లారీలో వస్తోందని, మరికొంత డబ్బులు వేయాలని కోరారు. దీంతో అనుమానం వచ్చిన శ్రీనివాస్ 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్‌కు ఫిర్యాదు చేశారు.

### రూ.9క్షలు ఫ్రీజ్ చేసిన బ్యాంకు అధికారులు..


సైబర్ కేటుగాళ్ల వలకు చిక్కి మోసపోయిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ నుంచి ఫిర్యాదు అందుకున్న సైబర్ పోలీసులు బ్యాంకు అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో ట్రాన్స్‌ఫర్ అయిన డబ్బులో రూ.9.30 లక్షలు ఫ్రీజ్ చేశారు. మిగతా మొత్తాన్ని రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ వ్యవహారంలో ఎంతో మందికి మార్గదర్శకంగా ఉండే ఉపాధ్యాయుడే సైబర్ నేరగాళ్ల వలకు చిక్కడం చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై పి.గన్నవరం సీఐ ఆర్.భీమరాజు మాట్లాడుతూ "ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది, సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ తరహా సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని హితవు పలికారు..

### నాప్తాల్ పేరిట ఆర్ ఎంపీ వైద్యుడ్ని బోల్తా కొట్టించిన సైబర్ నేరగాళ్ళు...

తన బ్యాంక్ ఖాతా నుంచి రూ.లక్షా ఒక వెయ్యి పోగొట్టుకుని సైబర్ పోలీసులను ఆశ్రయించాడో మరో బాధితుడు. అమలాపురం పట్టణానికి చెందిన ఆర్ ఎంపీ వైద్యుడు సురేష్ ఇటీవలే రెండు వేల రూపాయలకు ఫేక్ నాప్తాల్ సైట్‌లో ఫోన్ కొన్నాడు. సెల్ ఫోన్ పార్శిల్ అతని అడ్రస్‌కు కొరియర్ ద్వారా వచ్చింది. దాన్ని ఓపెన్ చేసి ఫోన్ ఆన్ చేస్తే అది పని చేయకపోవడంతో వెబ్ సైట్‌లో ఉన్న ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేశాడు. బాధితుని ఫోన్ కాల్ ఎత్తి సమాధానం చెప్పిన కేటుగాళ్లు ఫోన్ పని చేయకపోయినా ఇబ్బంది లేదని మీ అమౌంట్ రిటర్న్ చేస్తామని చెప్పారు. మీ అకౌంట్‌కు మీరు చెల్లించిన రూ.2000 తిరిగి వచ్చేస్తాయని, కొరియర్ బాయ్ వచ్చి పని చేయని ఫోన్ కలెక్ట్ చేసుకుంటారని నమ్మబలికారు.

ఈక్రమంలోనే రూ.2000 వెనక్కి చెల్లించేందుకు బ్యాంకు డీటెయిల్స్ తీసుకున్నారు. నిజమే అనుకున్న బాధితుడు తన బ్యాంకు ఖాతా వివరాలన్నీ తెలిపాడు. మీ డబ్బు మీకు జమ అయ్యేందుకు మీ ఫోన్‌కు ఓటీపీ వచ్చిందని, అది చెప్పమని అడిగారు. బాధితుడు ఏం ఆలోచించకుండా వెంటనే ఓటీపీ చెప్పాడు. ఫోన్ లైన్‌లో ఉన్న సైబర్ నేరగాడు ఆ ఓటీపీ ఎక్స్పైర్ అయ్యిందని మళ్లీ వచ్చిన ఓటీపీ చెప్పాలని సూచించడంతో రెండోసారి కూడా ఓటీపీను చెప్పేశాడు. సెల్ ఫోన్ కోసం చెల్లించిన రూ.2000 రాలేదని మళ్లీ ఫోన్ చేస్తే ఆ ఫోన్ నెంబర్ పని చేయకపోవడంతో తాను మోసపోయానని గ్రహించాడు. బ్యాంక్ బ్యాలెన్స్ చెక్ చేసుకుంటే ఉన్న డబ్బంతా ఊడ్చేశారని అర్థం అయ్యింది. తన ఖాతాలో ఉన్న డబ్బులో నుంచి రెండు దఫాలుగా ఖాళీ చేశారు. మొదటి సారి రూ.49,500, రెండో సారి రూ.49,500 లాగేశారని బాధితుడు వాపోయాడు. దీంతో అమలాపురంలోని సైబర్ క్రైం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సైబర్ క్రైం పోలీసులు తెలిపారు.

# భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు



రంపచోడవరం (చైతన్యరథం): మహాశివరాత్రి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని రంపచోడవరం తాశీల్దార్ పి.బాలాజీ తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవానికి పంచలోహ విగ్రహాలు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి వేదమంత్రాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం తాసిల్దార్ పి బాలాజీ మాట్లాడుతూ... 15వ తేదీన ఆదివారం మహా శివరాత్రి ఉత్సవాలకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని రామాలయం నుండి పంచలోహ విగ్రహాలు మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పిఎస్ నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, పురోహితులు ప్రసన్నకుమార్, హిందూ పరిషత్ సభ్యులు, రంప శివాలయానికి సంబంధించిన కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పంచలోహ విగ్రహాలు వేదమంత్రాలతో, డప్పు వాయిద్యాలతో, భక్తి గేయాలతో పంచలోహ విగ్రహాలు రంప శివాలయానికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆదివారం రోజు మహాశివరాత్రి ఉత్సవాలలో ప్రతి భక్తుడు శివాలయాన్ని దర్శించుకొని ఆ పరమశివుని ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. ఈ మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 15వ తారీకు నుండి 19వ తారీఖు వరకు మహాశివరాత్రి ఉత్సవాలు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విగ్రహాల ఊరేగింపులో సీతంశెట్టి రత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై పరిశీలన



చీపురుపల్లి (చైతన్యరథం): ఈనెల 21న ముఖ్యమంత్రి చంద్రబాబు విజయనగరం జిల్లా చీపురుపల్లిలో పర్యటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ముందస్తుగా హెలిప్యాడ్, సభఏర్పాటుకు స్థలాలను విజయనగరం సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. పట్టణంలోని ఆంజనేయపురంలో ఉన్న హెలిప్యాడ్ను ఆర్డీవో రాజేశ్వరితోపాటు పరిశీలించారు. ప్రాంతీయ ఆసుపత్రి ప్రాంగణంలో బహిరంగసభ, కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి పరిశీలించారు. ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి చీపురుపల్లి వచ్చే అవకాశం ఉందని సమాచారం రావడంతో అధికారులు ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నారు. సీఎం సభా కార్యక్రమం ఇంకా అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. సంయుక్త కలెక్టర్ వెంట చీపురుపల్లి, గరివిడి తహసీల్దార్లు, ఎంపీడీవోలు ఉన్నారు.

# జాగరణకు ఆలయాల వద్ద ప్రత్యేక బందోబస్తు



ఎస్.కోట (చైతన్యరథం): మహా శివరాత్రి సందర్భంగా ఎస్.కోట మండలంలోని పుణ్యగిరి పుణ్యక్షేత్రం, సన్యాసిపాలెం గుడి దగ్గర జరిగే ఉత్సవాలుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా నుంచి 8 మంది ఇన్స్పెక్టర్స్,26 మంది సబ్ ఇన్స్పెక్టర్స్,14 మంది ఏఎస్ఐలు,42 మంది హెడ్ కానిస్టేబులు,పోలీస్ కానిస్టేబులు162 మరియు 95 మంది హోమ్ గార్డ్స్,మొత్తం 340 మంది పోలీస్ సిబ్బంది మరియు చీజా- 71, చీరా -25 మరియు 50 మంది మహిళా పోలీస్ లతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు డిఎస్పి గోవిందరావు తెలియజేసారు. డ్యూటీలో ఉన్న సిబ్బంది పుణ్యగిరి వెళ్లే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఎవరు విధులు వారు సక్రమంగా నిర్వహించుకోవాలని వారి సిబ్బందికి సూచనలు చేసారన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు



నిమ్మాడ (చైతన్యరథం): ప్రముఖ శైవ దేవాలయాలైన ఎండల మల్లికార్జున స్వామి, ఉమా రుద్ర కోటేశ్వర స్వామి, మహేంద్ర తనయ ప్రముఖ దేవాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డిలతో ఫోన్ ద్వారా మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని పేర్కొన్న మంత్రి, వారందరికీ సంతృప్తికరమైన దర్శనం కల్పించాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వంశధార నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల్లో ఎక్కడా అంతరాయం కలగకూడదని కలెక్టర్కు స్పష్టం చేశారు. అలాగే భద్రతా పరంగా దేవాలయ పరిసరాల్లో నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల సమయంలో భక్తుల రక్షణ కోసం గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణతో మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను కోరారు.

# 22న జిల్లాకు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా రాక



గుంటూరు (చైతన్యరథం): కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈనెల 22న గుంటూరు జిల్లా నారాకోడూరులో నిర్మించిన సమృద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు శనివారం కేంద్ర మంత్రి పర్యటనపై అధికారులతో సమీక్షించారు. దేశవ్యాప్తంగా నిర్మించే మూడు ప్రాజెక్టుల్లో చేబ్రోలు మండలం నారాకోడూరులో సమృద్ధి కేంద్రం ఒకటని తెలిపారు. మిగిలిన రెండు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు మంజూరైట్లు చెప్పారు. భారత్నెట్ మౌలిక సదుపాయాలను వినియోగిస్తూ గ్రామీణ భారతాన్ని భౌతిక, డిజిటల్ సేవల సమన్వయంతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ సమృద్ధి గ్రామ్ ఫిజిటల్ సర్వీసెస్ పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు తెలిపారు. భారత్ నెట్ కనెక్టివిటీ ద్వారా అవసరమైన సేవలను సులభంగా, స్థిరంగా అందించటంతో పాటు గ్రామీణ ప్రజలు డిజిటల్ పరివర్తన ప్రయోజనాలను పొందేలా చేయడమే ప్రాజెక్టు ఉద్దేశమన్నారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, ఈ-కామర్స్ వంటి పౌర సేవలను ఒకే కేంద్రంలో అందిస్తామన్నారు.

## భక్తులకు ఇబ్బందుల్లేకుండా శివరాత్రి ఏర్పాట్లు చేయండి : జిల్లా కలెక్టర్ ఆదేశం

పాలకొల్లు (చైతన్యరథం): భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం పాలకొల్లు క్షీరరామలింగేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయ పరిసరాలను సుందరంగా ముస్తాబు చేయాలన్నారు. దాతలు అందజేసిన అన్న, ప్రసాదాలు భక్తులు స్వీకరించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణం, క్యూలైన్లు, దర్శన మార్గాలు, ప్రసాదం పంపిణీ కేంద్రాలు, తాగునీటి సదుపాయం, శానిటేషన్, వైద్య శిబిరాలు, అగ్నిమాపక ఏర్పాట్లు, రాత్రి సమయాల్లో ఎటువంటి విద్యుత్ అవరోధం లేకుండా జనరేటర్ ఏర్పాటు, విద్యుత్ అలంకరణ తదితర అంశాలను పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత

- రాజమహేంద్రవరంలో మీ భద్రత - మా బాధ్యత కార్యక్రమం
- 1245 ఎల్ఈడీ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలోని అన్ని డార్క్ స్పాట్స్కు వీడ్కోలు పలకనున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 10... 11 డివిజన్లలో డార్క్ స్పాట్స్ను ఆయా డివిజన్ల నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము గతంలో నిర్వహించిన "మీ భద్రత – మా బాధ్యత" కార్యక్రమం ఫలితంగా రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో చీకటి ప్రాంతాలకు మోక్షం లభిస్తోందన్నారు. కొత్తగా వచ్చిన 1245 ఎల్ఈడి లైట్లతో నగరంలో చీకట్లకు వీడ్కోలు పలకనున్నామన్నారు. తాము నిర్వహించిన మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం ద్వారా నగరంలో ప్రధాన ప్రాంతాల్లో మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతలు మెరుగుపరిచామన్నారు. సుమారు 20 వేల మంది మహిళల సూచనలతో బ్లేడ్, గంజాయి బ్యాచ్ల ఆటలు అరికట్టడం, డార్క్ స్పాట్స్ నిర్మూలించడం జరుగుతోందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో డార్క్ స్పాట్స్ గుర్తించామని, అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించి లైట్లు వేసేందుకు రూ.65 లక్షలతో టెండర్ పిలవడం జరిగిందని, మెటీరియల్ రాగానే పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రస్తుతం 10వ వార్డు (నగరంలోనే విస్తృతమైనది)లో 110 లైట్లు అమరుస్తున్నట్టు తెలిపారు. గత పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఐదేళ్లు మోరంపూడి, గాదలమ్మ నగర్, అల్కాపూర్ నగర్ ప్రాంతాల్లో చీకట్ల వల్ల మహిళలు ఇబ్బంది పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తాను ఎమ్మెల్యేగా ఈ 20 నెలల్లో నగరంలో అనేక మార్పులు తీసుకువచ్చామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం... శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆ మేరకు పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆయా డివిజన్ల నాయకులు, కార్యకర్త, స్థానిక పెద్దలు ఆయన వెంట ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఓ ఆర్థిక భరోసా

- రూ.7.5 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం చివరి శ్వాస వరకు అంకితభావంతో పనిచేసిన యనమదల వెంకయ్యారావు మరణం పార్టీకి, మల్లవల్లి గ్రామానికి తీరని లోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా సొంత ప్రయోజనాలను ఆశించకుండా, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మల్లవల్లి గ్రామ అభివృద్ధికి వెంకయ్యారావు చేసిన కృషి మరువలేనిదన్నారు.అనారోగ్య కారణాల చేత ఆయన మరణించటం బాధాకరమని అన్నారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఇందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.7.5 లక్షల రూపాయల చెక్కును విజయవాడలోని తన కార్యాలయంలో వెంకయ్యారావు తనయుడు యనమదల గీతారామ్కు ఎమ్మెల్యే యార్లగడ్డ అందజేశారు. తమ తండ్రి ముప్పై ఏళ్ళుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారని ఆయన గుర్తు చేశారు. క్యాన్సర్తో బాధపడుతూ తుది శ్వాస విడిచారని అన్నారు. పార్టీ కోసం చేసిన కృషిని ఎమ్మెల్యే యార్లగడ్డ గుర్తించారని తన తండ్రి మరణించిన సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచారన్నారు. నేడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 7.5 లక్షల రూపాయల చెక్కును అందచేసి భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అంతరాష్ట్ర దొంగల నుంచి 51 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

శంఖవరం (చైతన్యరథం): అన్నవరం పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా అంతర్రాష్ట్ర దొంగల నుంచి 51 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం అన్నవరం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. వాటి విలువ సుమారు రూ. 24 లక్షలు ఉంటుందన్నారు. వీటిని త్వరలోనే బాధితులకు అందజేస్తామన్నారు. ఈ కేసులో ముగ్గుర్ని నిందితులను అదుపులోకి తీసుకున్నామని, వారిలో ఇద్దరిపై పాత కేసులు ఉన్నాయన్నారు. డీఎస్పీ శ్రీహరి రాజు, ప్రత్తిపాడు సీ. ఐ సూర్య అప్పారావు, అన్నవరం ఎస్సై శ్రీహరిబాబులను ఎస్పీ అభినందించారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# ఏపీ బడ్జెట్‌లో బీసీలతో పాటు అన్ని వర్గాలకు పెద్దపీట : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**●స్వర్ణాంధ్ర విజన్-2047కు బాటలు వేసిన బడ్జెట్**



గుంటూరు (చైతన్యరథం): అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు అధిక నిధులు కేటాయించడం పట్ల గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఏపీ బడ్జెట్ రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేసే విధంగా రూపుదిద్దుకుందని, గత ప్రభుత్వం బీసీలను విస్మరించిందని, ప్రస్తుత ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తోందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సమగ్ర అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో బడ్జెట్ రూపొందించామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు గత ప్రభుత్వ పాలన వల్ల ఆర్థిక విధ్వంసం చోటుచేసుకుందని పేర్కొంటూ, ఆ పరిస్థితులను సరిదిద్దడానికి రెండేళ్ల సమయం సరిపోదని చెప్పారు. అయినప్పటికీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కృషి చేశామని, స్వర్ణాంధ్ర విజన్-2047" లక్ష్యంతో 2025 బడ్జెట్ ప్రవేశపెట్టామని, 2024లో ప్రవేశపెట్టిన బడ్జెట్ గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దే దిశగా ఉండగా, ఈసారి భవిష్యత్ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఏపీ అభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని, "హెల్తీ-వెల్తీ-హ్యాపీ స్టేట్" లక్ష్యం సఫలీకృతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం అత్యంత అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్ స్వర్ణాంధ్రప్రదేశ్‌కు నాంది పలికే దిశగా రూపుదిద్దుకుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# సేవే ధ్యేయంగా జన్మభూమికి అండగా ప్రవాసాంధ్రులు

**● విజయవాడలో 50 పేద కుటుంబాలకు నిత్యవసరాలు అందజేసిన ఎన్ఆర్ఐలు**



విజయవాడ (చైతన్యరథం): విదేశాల్లో ఉన్నప్పటికీ జన్మభూమి పట్ల అపారమైన ప్రేమతో ఇక్కడి ప్రజలకు అనేక రకాలుగా సేవ చేస్తూ జన్మభూమికి అండగా ప్రవాస ఆంధ్రులు నిలుస్తున్నారని, వారు నిజమైన దేశభక్తులని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కృష్ణలంక 20వ డివిజన్‌లో ఎన్ఆర్ఐ టీడీపీ మరియు గల్లా శ్రీను 50 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్, తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరామ్ పాల్గొని లబ్ధిదారులకు సరుకులు అందజేశారు.

ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ... కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యతగా తానా, ఎన్ఆర్ఐ సభ్యులు భావిస్తున్నారని చెప్పారు. ఇటీవల వరదలు సంభవించినప్పుడు కూడా పెద్ద ఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు అందజేసి ప్రజలకు సహాయం చేసిన ఎన్ఆర్ఐ సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రవాస ఆంధ్రుల సేవలు రాష్ట్రానికి అవసరమని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. మంచి ప్రభుత్వం ఉండి పరిపాలన విధానం ఉంటే ఎన్నారైలు ఎల్లప్పుడూ రాష్ట్రానికి అండగా ఉంటారనే విషయం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి పాలన రుజువు చేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం ఉన్నచోట ప్రవాస భారతీయుల మద్దతు సహజంగానే లభిస్తుందని అన్నారు.

తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరామ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తాను కలిసి చదువుకున్నామని, అప్పటి నుంచే ఆయనలో ఉన్న ప్రజాసేవా తపనను దగ్గరగా చూసినవాడినని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన రాష్ట్రంలోనే ఉత్తమ ఎమ్మెల్యేగా నిలుస్తున్నారని ప్రశంసించారు. తండ్రి బాటలో నడుస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతున్న గద్దె క్రాంతి కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటు, సామాజిక బాధ్యతను చాటిన ఎన్ఆర్ఐ, టీడీపీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐలు కాజా చంద్రశేఖర్, గంపా కృష్ణా, అనీల్, కొత్తపల్లి హనుమంత్, నాయకులు గల్లా శ్రీను, జి. జయ, వాసా పల్లపు రాజు తదితరులు ఉన్నారు.

# టీజీటీ, పీఈటీ టీచర్లను సీఆర్టీలుగా మార్పు చేయండి

**● ప్రభుత్వ చీఫ్ విప్ జీవిని కలిసి విన్నవించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు**



వినుకొండ (చైతన్యరథం): ఏపీ గిరిజన సంక్షేమ శాఖలో అవుట్సోర్సింగ్ విధానంలో 2016లో పరీక్ష, ఇంటర్వ్యూ విధానంలో ఎంపికైన తమను కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్స్(సీఆర్టీ)లుగా మార్పుచేసి మినిమమ్ టైమ్ స్కేలు పరిధిలోకి వచ్చేలా మార్పులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టీజీటీ, పీఈటీ టీచర్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. 2016లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా తాము అవుట్ సోర్సింగ్ ద్వారా ఎంపికయ్యామని, నాటి నుండి నిజాయితీ, నిబద్ధతతో టీజీటీ, పిఈటీలుగా పనిచేస్తున్నామని వివరించారు. 10 ఏళ్ళపాటు తాము అందించిన సేవలను గుర్తించి అర్హతలను ప్రామాణికంగా తీసుకొని సీఆర్టీలుగా మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వారికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో టీజీటీ, పీఈటీ టీచర్లు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందుకు ఎంపీ కేశినేని శివనాథ్




విజయవాడ (చైతన్యరథం): గుంటూరు, విజయవాడ పార్లమెంటు పరిధిలోని ప్రజాప్రతినిధులతో ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన ఆత్మీయ విందు సమావేశానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), సతీమణి కేశినేని జానకి లక్ష్మీ, కుమారుడు కేశినేని వెంకట్‌తో కలిసి హాజరయ్యారు. శనివారం మధ్యాహ్నం ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో నిర్వహించిన ఆత్మీయ విందు సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ కుటుంబసభ్యులతో పాల్గొని, మంత్రి లోకేష్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. మంత్రి నారా లోకేష్ ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి జానకి లక్ష్మీకి మంగళగిరి చేనేత చీర బహూకరించారు. అలాగే యువనాయకుడు కేశినేని వెంకట్‌తో ప్రత్యేకంగా మాట్లాడి భవిష్యత్ ప్రణాళికలు అడిగి తెలుసుకుని తన సహకారం ఎప్పుడు వుంటుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కుటుంబ సభ్యుల బాగోగులు, పిల్లల విద్య, క్రీడలపై చర్చలు సాగిన ఈ కార్యక్రమంలో, అందరూ ఒకేచోట భోజనం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపటం, తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఆత్మీయ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. మంత్రి లోకేష్ ప్రజాప్రతినిధుల కుటుంబాలతో ఆత్మీయ విందు సమావేశ కార్యక్రమం చేపట్టి ఏపీ రాజకీయాల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని కొనియాడుతూ... మంత్రి నారా లోకేష్‌లో ఒక రాజనీతిజ్ఞుడు కనిపిస్తున్నాడని ప్రశంసించారు.

# బెజవాడ కనకదుర్గమ్మ పాదాలచెంత రాష్ట్ర బడ్జెట్ ప్రతులు

**● రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్థికశాఖ అధికారులు**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో శనివారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు విజయవాడలోని కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి పాదాలచెంత బడ్జెట్ ప్రతులను ఉంచి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అధికారులకు ఆలయ ఈవో శీనా నాయక్ ఘనస్వాగతం పలికారు. బడ్జెట్ ప్రతులకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం వారికి వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రాభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ రూపొందించిన ఈ బడ్జెట్ నిర్విఘ్నంగా అమలు కావాలని ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, తదితరులు అమ్మవారిని ప్రార్థించారు.

# స్వర్ణాంధ్రకు దిక్సూచి ఈ బడ్జెట్... ప్రజల ఆశల ప్రతిబింబం

**● రూ.3.32 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ రాష్ట్ర పునర్నిర్మాణానికి పక్కా ప్రణాళిక అని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కొనియాడారు. శనివారం అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3,32,205 కోట్ల భారీ బడ్జెట్‌పై ఆమె హర్షం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం మిగిల్చిన రూ.9.74 లక్షల కోట్ల అప్పుల భారాన్ని అధిగమించి, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపింది. ఇది కేవలం పద్దుల ప్రకటన కాదు. "అగాధం నుంచి ఆకాశం వైపు రాష్ట్రం వేస్తున్న ధైర్యవంతమైన ముందడుగు" అని ఆమె పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి వరుసగా మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆయన సమర్థతకు నిదర్శనమని ఆమె అభినందించారు. 'తల్లికి వందనం' పథకానికి రూ.9,668కోట్ల కేటాయించడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి ప్రభుత్వం అండగా నిలిచింది. 'అన్నదాత సుఖీభవ'కు రూ.6,600 కోట్లు కేటాయించడం రైతు పక్షపాతి ప్రభుత్వాన్ని ప్రతిబింబిస్తోంది. బీసీ సంక్షేమానికి రూ.23,650కోట్లు, సామాజిక సంక్షేమానికి రూ.11,118కోట్లు కేటాయించడం ద్వారా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టమైంది. అమరావతికి రూ.6,000 కోట్లు, విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28,000కోట్లు, రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు కేటాయించడం రాష్ట్ర ప్రాంతీయ సమతుల్యతకు నిదర్శనం. పాఠశాల విద్యకు రూ.32,308 కోట్లు, స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.1,232 కోట్లు కేటాయించడం యువత భవిష్యత్తుకు బలమైన పునాది. ఇలా ప్రతి రంగానికి తగిన విధంగా నిధులు కేటాయించబడ్డ ఈ బడ్జెట్‌కు, విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువనేత లోకేష్‌కి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి ప్రత్యేకంగా నందిగామ ప్రజల తరపున ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధన్యవాదాలు తెలిపారు.

# దోమల రహిత నగరంగా నెల్లూరు

## పురపాలక మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి



నెల్లూరు(చైతన్యరథం): ములుముడి బస్టాండ్ సెంటర్ హనుమాయమ్మ సందులో రోడ్డును మంత్రి నారాయణ పరిశీలించారు. 48 వ డివిజన్‌లో రోడ్డు, ఉయ్యాల కాలువ ఆధునీకరణ పనులను కూడా మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నెల్లూరును దోమలరహిత సిటీగా తీర్చిదిద్దుతానన్నారు. నెల్లూరుకు ముంపు ముప్పు తప్పించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామన్నారు. కుదించుకు పోయిన కాలువలను ఆధునీకరిస్తున్నామన్నారు. 50 కోట్లతో కాలువల పనులు చేపట్టామన్నారు. ఎనిమిది కాలువల పనులు శరవేగంగా సాగుతున్నాయని వివరించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా డిజైన్‌లో మార్పులు చేసామని తెలిపారు. ఒకరిద్దరికి ఇబ్బంది జరిగితే ప్రత్యామ్నాయం చూస్తామని హామీ ఇచ్చారు. 2017లో నెల్లూరు సగం మునిగిపోయిందని గుర్తు చేశారు. ఆ పరిస్థితి పునరావృతం కాకూడదనే కాలువల పనులు చేపట్టామని వెల్లడించారు. ఆక్రమణ దారులు అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఖజానా ఖాళీగా ఉన్నా అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరు రామక్రిష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ప్రెసిడెంట్ ఏలూరు పెంచలయ్య, 47 వ డివిజన్ జనసేన ఇంచార్జ్ శ్రీమంతుల కిషోర్, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# సంగమేశ్వరపురం ప్రాజెక్టుకు రూ. 25 కోట్లు

## మంత్రి డోలా హర్షం,ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు



తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలం సంగమేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ. 25 కోట్లు కేటాయించటం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంగమేశ్వరపురం ప్రాజెక్టుకి బడ్జెట్ లో రూ.25 కోట్లు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొండపి నియోజకవర్గంలోని 10 వేల ఎకరాలకు సాగునీరు, 60 గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు. . వైసీపీ హయాంలో సంగేమేశ్వరపురం ప్రాజెక్టుని పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో సంగమేశ్వరపురం ప్రాజెక్టుని పూర్తిచేసి కొండపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



శింగరాయకొండ మండలం పాకల బీచ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజా బాబు, ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు, నగర మేయర్ గంగాడ సుజాత గారు, మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య , టూరిజం బోర్డ్ చైర్మన్ శ్రీ నూకసాని బాలాజీ, షేక్ రియాజ్ పీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, గ్రంథాలయం చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరిపాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధికి దివ్యౌషధంగా బడ్జెట్

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు, (చైతన్యరథం): మాటలకే కాదు, మానవ జీవితాల మార్పు కోసం రూపొందించిన బడ్జెట్ ప్రజా సంక్షేమానికి దివ్యౌషధమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఇంటి కల నుంచి రాష్ట్ర అభివృద్ధి సాధనే ఈ బడ్జెట్ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ ఒక స్పష్టమైన బ్లూ ప్రింట్‌గా అభివర్ణించారు. ఇది కేవలం గణాంకాల పుస్తకం కాదన్నారు. కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్‌గా పేర్కొన్నారు. ఈ బడ్జెట్ మాటల కోసం కాదు ప్రగతి కోసం రూపొందించారన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో మొత్తం రూ.18,224 కోట్లు కేటాయించారని, గత ఏడాదితో పోల్చితే సుమారు రూ.4 వేల కోట్లు అధికంగా నిధులు కేటాయించబడటం ద్వారా ప్రభుత్వం అభివృద్ధి--సంక్షేమాలకు ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టంగా కనిపిస్తోందని వివరించారు. పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడిట్టంగా ముందుకు సాగుతోందన్నారు. గత ఏడాది ఈ రంగానికి రూ.2 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే, ఈ ఏడాది ఆ మొత్తాన్ని గణనీయంగా పెంచి రూ.6,357 కోట్లు కేటాయించడం విశేషమన్నారు. ఇది పేదల జీవితాల్లో భద్రత, స్థిరత్వం తీసుకువచ్చే దిశగా తీసుకున్న కీలక నిర్ణయమన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లే ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మార్గదర్శకంగా నిలుస్తుంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో వేగంగా నడిపించేలా ఈ బడ్జెట్ రూపొందించబడిందని తాము విశ్వసిస్తున్నామని స్పష్టం చేశారు.

# బడ్జెట్‌లో బీసీలకు సముచిత స్థానం

## రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్



తిరుపతి (చైతన్యరథం): ఆర్థిక మంత్రి కేశవ్ బడ్జెట్‌లో బీసీలకు సముచిత స్థానం కల్పించారని, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ చెప్పారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది అన్ని వర్గాలను, ప్రజలు మెచ్చే బడ్జెట్ అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడిన కులాల కోసం, బీసీ సంక్షేమానికి 51,021 కోట్లు,ఎస్సీ సంక్షేమ అభివృద్ధికి 20644కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 6090 కోట్లు, మహిళా సంక్షేమానికి 4582 కోట్లు,వైద్య,ఆరోగ్యం కోసం 19360 కోట్లు, అమరావతి డెవలప్మెంట్ కోసం 6000 కోట్లు,పోలవరం నిర్మాణానికి 6105 కోట్లు, కరువు ప్రాంతాలైన రాయలసీమ ప్రాంత అభివృద్ధి,హార్టికల్చర్ హబ్ కోసం 30 వేల కోట్లు,విశాఖ తూర్పు చుట్టుప్రక్కల ప్రాంతాలు అన్నీ కలుపుకొని అభివృద్ధి కోసం 30 వేల కోట్లు ఎంతో ఆనందమని చెప్పారు. పట్టణాలు, పరిశ్రమలు అభివృద్ధి చెందితే యువతకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకొనే గురుకులాలు,హాస్టల్స్ లలో విద్య ప్రమాణాలు మెరుగు కోసం 300 కోట్లు కేటాయించడం,మౌలిక సదుపాయాలు పెట్టుబడుల కోసం 1128కోట్లు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యాప్తి,విద్యకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల అభివృద్ధి కోసం 32,308 కోట్లు కేటాయించడం ఎంతో ఆనందం అన్నారు. ఆర్థికంగా తిరోగమన వైపు ఎదగటానికి పరిశ్రమలకు3162 కోట్లు, మహిళా అభివృద్ధి కోసం శిశు సంక్షేమ శాఖకు4582కోట్లు, విద్యుత్ రంగానికి 13934 కోట్లు, గ్రామాలలో మౌలిక వసతులు రోడ్ల నిర్మాణాలకి పంచాయితీరాజ్ శాఖ కి 22 942 కోట్లు బడ్జెట్లో కేటాయించడం హర్షదాయకమన్నారు.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## నెల్లూరీయుల హజ్ యాత్రకు సబ్సిడీ ప్రకటనపై ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు కేంద్రంగా ప్రతిపక్షంలో నేటి సీఎం చంద్రబాబు హజ్ యాత్రికులకు లక్ష రూపాయలు సబ్సిడీ ప్రకటించారని, ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయలు సబ్సిడీగా అందిస్తున్నారని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. నెల్లూరులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హజ్ యాత్రికుల మెడికల్ స్క్రీనింగ్ వ్యాక్సినేషన్ క్యాంప్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపు గురించి హజ్ యాత్రికులను అడిగి తెలుసుకున్నారు. టెస్టులు, వాక్సినేషన్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే 200 మందికి హెల్త్ స్క్రీనింగ్ టెస్ట్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. యాత్రకు వెళ్లాక ఆరోగ్య సమస్యలు ఎదురుకాకుండా ఇక్కడే బిపి,షుగర్, కిడ్నీ, లివర్ ఫంక్షన్, ఎకో, ఈసీజీ, టెస్ట్ లు చేయించి పంపుతున్నామని తెలిపారు. బ్రెయిన్ ఇన్ఫెక్షన్ కాకుండా, 65 ఏళ్ల పైబడిన వారికి ఇన్ఫెక్షన్ కాకుండా వ్యాక్సినేషన్ చేస్తున్నామని వివరించారు. తొలిసారిగా విజయవాడ నుంచి సౌదీ ఎయిర్లైన్స్ నడవబోతుందని తెలిపారు. క్యాంపులో కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా ముస్లిం డాక్టర్లను కూడా నియమించారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ హజ్ కమిటీ సభ్యులు మీర్జా, కార్పొరేటర్ కరిముల్లా, పెంచల నాయుడు, సాబీర్ ఖాన్, రియాజ్, ఇంతియాజ్, రసూల్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కమిటీ సభ్యులు దారా మల్లీ, అబీదా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం అభివృద్ధికి అభయమివ్వండి

### ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ



అనంతపురం (చైతన్యరథం): అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటి అయ్యారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆయన ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. పార్టీలో కొందరు వ్యవహరిస్తున్న తీరు మీద ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చింది. ప్రతి ఒక్కరు పార్టీ లైన్ లో ఉండాలని, అందరూ క్రమశిక్షణగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారన్నారు. మరోవైపు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల సంబంధించి నిధులు కేటాయింపుపై ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు



# శివరాత్రికి ముస్తాబయిన శైవ క్షేత్రాలు

కర్నూలు/నంద్యాల(చైతన్యరథం): మహాశివరాత్రి ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల్లోని శైవ క్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ముఖ్యంగా ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పోలీస్ యంత్రాంగం, భక్తులను క్షేత్రాలకు చేర్చేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

**భద్రతపై డీఐజీ ఆదేశాలు..**

శ్రీశైల మల్లికార్జున స్వామికి నిర్వహించే అత్యంత పవిత్రమైన 'పాగాలంకరణ' ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలను సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షించాలని డీఐజీ ఆదేశించారు. క్యూ లైన్లలో భక్తులకు తాగునీరు, వైద్య సహాయం అందేలా చూడాలని, ఎండ తీవ్రత దృష్ట్యా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా అదనపు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు.

**ప్రత్యేక బస్సులు సిద్ధం**

కృష్ణా జిల్లా మచిలీపట్నం నుంచి ప్రముఖ శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రసిద్ధ క్షేత్రాలైన పెదకళ్లేపల్లికి 15 బస్సులు, ఐలూరుకు 10 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చారు. భక్తులపై అదనపు భారం పడకుండా, స్పెషల్ బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్‌ను స్వయంగా పరిశీలించిన డిపో మేనేజర్.. ప్రయాణికుల భద్రత విషయంలో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. గ్యారేజీలో ఉన్న బస్సుల కండిషన్‌ను తనిఖీ చేశారు.

# టమోటా రైతులకు అండగా...

అనంతపురం (చైతన్యరథం): జిల్లాలో టమోటా ధరలు పతనమై రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కర్నూలు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు వారికి అండగా నిలబడ్డారు. ఆ జిల్లా రైతులను ఆదుకునేందుకు రంగంలోకి దిగారు. కిలో రూ.9 నుంచి రూ.10 ప్రకారం ఆ జిల్లాలో రైతుల నుంచి కొనుగోలు చేసి కర్నూలు జిల్లాలోని రైతుబజార్ల ద్వారా వినియోగదారులకు కిలో రూ.8కు అమ్మేందుకు చర్యలు తీసుకుంటున్నామని మార్కెటింగ్ శాఖ ఏడీఎం నా రాయణమూర్తి తెలిపారు. సి.క్యాంపు రైతుబజార్‌కు 20 ట్రేడ్ల ద్వారా టమో టాలను సప్లయ్ చేయగా.. నాలుగు ఆటోలను వినియోగించి ఎస్టేట్ అధి కారి కళ్యాణమ్మ, హార్టికల్చర్ అసిస్టెంట్ శివకుమార్, సెక్యూరిటీ గార్డులు శు క్రవారం సీ.క్యాంపు రైతుబజార్ పరిసర వీధుల్లో విక్రయించారు. కేవలం రూ.8లకే టమోటాలు అమ్ముతుండటంతో వినియోగదారులు ఎగబడి కొనుగోలు చేశారు. కొత్తపేట, అమీన్ అబ్బాస్‌నగర్ రైతుబజార్లకు 20 ట్రేడ్ల ద్వారా టమోటాలను సప్లయ్ చేశారు. అమీన్ అబ్బాస్‌నగర్ ఎస్టేట్ అధికారి విజయలక్ష్మి, కొత్తపేట రైతుబజార్ ఎస్టేట్‌అధికారి తిరుమల్ పరిసర వీధుల్లో మొబైల్ వ్యాన్లను వినియోగించి అమ్మకాన్ని చేపట్టారు.



# సీమ స్వరూపాన్ని మార్చే బడ్జెట్ : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): ఏపీ కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రాయలసీమ స్థితిగతులను మార్చే బడ్జెట్ అని కొనియాడారు. ముఖ్యంగా రాయలసీమను కరూర్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మరియు రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు సుమారు 30 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించడం ఎంతో అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్లో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు అంతేకాకుండా వ్యవసాయానికి 12 172 కోట్లు అన్నదాత సుఖీభవ పథకానికి 6600 కోట్లు హార్టికల్చర్ కు 1123 కోట్లు పశుసంవర్ధక 1121 కోట్ల కేటాయించడం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమానికి 20 644 కోట్లు ,ఎస్టి సంక్షేమానికి 9190 కోట్లు, బీసీ సంక్షేమానికి 51021 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 690 కోట్లు మహిళా శిశు సంక్షేమానికి 4582 కోట్లు తల్లికి వందనం 9668 కోట్లు, జల జీవన్ మిషన్ కు 4000 కోట్లు ఎన్టీఆర్ వైద్య సేవకు 4000 కోట్లు గృహ నిర్మాణానికి 54 51 కోట్లు దీపం-2 కింద 2601 కోట్లు, గ్రామీణాభివృద్ధి కి రూ22941 కోట్లు,ఎన్టీఆర్ భరోసా సామాజిక సంక్షేమానికి 27 719 కోట్లు, విభిజీ రామ్ జీ ఉపాధి పథకానికి 8365 కోట్లు ,విద్యుత్ కు రూ13,934 కోట్లు కేటాయించి సామాజిక న్యాయానికి సంక్షేమానికి ఈ బడ్జెట్ లో పెద్దపీటవేశారని తెలిపారు. ఈ బడ్జెట్ రూపకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచన మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీసుకొచ్చిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.




# ‘సేవతీర్థ్’గా ప్రధానమంత్రి కార్యాలయం

## కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం



ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం కేంద్ర క్యాబినెట్ సమావేశమయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) పేరును ‘సేవతీర్థ్’గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా-బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి-ట్రిమ్బక్ - పాల్ఘర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.



# తల్లిదండ్రుల ఔదార్యం.. పసికందు అవయవదానం!

కొట్టాయం తిరువల్ల హాస్పిటల్స్‌లో చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చివరికి కొచ్చిలోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా.. ఫిబ్రవరి 13న చిన్నారికి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. తమ ఏకైక కూతురు చనిపోతోందని తెలిసి ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. పుట్టెడు దుఃఖంలో ఉండికూడా చిన్నారి అవయవ దానానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. అలెన్ కాలేయం, రెండు కిడ్నీలు, గుండె కవాటం, రెండు కళ్లను.. కేరళ ప్రభుత్వం ‘మృత సంజీవని’ పథకం ద్వారా ప్రాణపాయ స్థితిలో ఉన్న ఐదుగురికి అమర్చారు. తీవ్ర విషాదంలో ఉండి కూడా ఇతరుల ప్రాణాలు కాపాడాలనే ఆలోచనతో ముందుకొచ్చిన అలెన్ తల్లిదండ్రులకు కేరళ ఆరోగ్య శాఖ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. చిన్న వయసులో అవయవ దానం చేయడం కేరళ రాష్ట్ర చరిత్రలో ఒక అరుదైన, గొప్ప విషయంగా నిలిచింది.

# అదంతా ఆయనాడిన నాటకం

## రాహుల్‌పై బీజేపీ నేతల ధ్వజం



లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శనివారం ‘ఎక్స్’ వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. ‘రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా.. అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను’ అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్ధాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు.. ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.




భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అస్సాం పర్యటన నిమిత్తం అక్కడకు చేరుకున్నారు. దిబ్రూగఢ్ - మోరాన్ జాతీయ రహదారిపై నిర్మించిన అత్యవసర ల్యాండింగ్ ఫెసిలిటీ రోడ్డుపై మోదీ ప్రయాణించిన ప్రత్యేక విమానం దిగింది. దీంతో అస్సాంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైనట్టయింది. ఆ తర్వాత.. మోదీ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఏర్పాటుచేసిన యుద్ధ, రవాణా, ఎయిర్‌క్రాఫ్ట్‌ల వైమానిక ప్రదర్శనను వీక్షించారు. ఈ ఈఎల్ఎఫ్ గురించి ఎక్స్ వేదికగా ప్రత్యేక పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఫెసిలిటీ కీలకం కానుందని పేర్కొన్నారు మోదీ.

### నేను కావాలో స్టాలిన్ కావాలో తేల్చుకోండి : సినీనటుడు, టీవీకే అధినేత విజయ్

అదుపు తప్పిన ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్ కావాలో, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉండే తాను కావాలో తేల్చుకోవాలని ప్రముఖ సినీ నటుడు, ‘తమిళగ వెట్రి కళగం’ (టీవీకే) అధినేత విజయ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ‘నాకు అనుభవం లేదని కొంతమంది విమర్శిస్తున్నారు. నిజమే.. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకునే అనుభవం నాకు లేదు. నాలాగా సొంతంగా పార్టీని స్థాపించి, ఒక్క శాతం ఓట్లయినా పొందే శక్తి ఉందా’ అంటూ డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు సవాల్ విసిరారు. శుక్రవారం పార్టీ నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

# ఛత్తీస్‌గడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## నలుగురు జవాన్ల దుర్మరణం, ప్రాణాపాయ స్థితిలో మరొకరు



ఛత్తీస్‌గడ్‌లోని ధమ్‌తారి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం జిల్లాలోని ఖప్రి బైపాస్‌పై ఆగి ఉన్న ట్రక్కును.. కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో కమాండో ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దేశ రక్షణకోసం పోరాడే కమాండోలు నలుగురు ఒకేసారి మృతి చెందడంతో రాష్ట్ర వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. సెలవు మంజూరు చేసిన తర్వాత కమాండోలు జగదల్‌పూర్ నుంచి రాయ్‌పూర్‌కు వెళ్తుండగా ఆగి ఉన్న ట్రక్కును వెనుక వైపు బలంగా ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ కమాండోలు నలుగురు స్పాట్‌లోనే మృతి చెందారు. మృతులు ముఖేష్ కుమార్, ఉమేంద్ర సింగ్, రాజ్ కుమార్ గౌర్, డ్రైవర్ హీరాలాల్ నగర్‌గా గుర్తించారు. మరో కమాండో అభిమాన్ రాయ్‌గా గుర్తించారు. అతనికి వైద్య చికిత్స అందిస్తున్నారు.

# ఇరాన్‌లో పాలన మారొచ్చు

## అది త్వరలోనే జరగొచ్చన్న డోనాల్డ్ ట్రంప్ - సైనిక చర్యకు సన్నద్ధమవుతున్న అమెరికా

అమెరికా- ఇరాన్ మధ్య కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో యూఎస్ సైన్యం ఇప్పటికే ఇరాన్‌ను చుట్టుముట్టిన విషయం తెలిసిందే. ఈక్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై సైనిక చర్య అంశాన్ని పరిశీలిస్తున్నట్టు వెల్లడించారు. ఆ దేశంలోని పాలనలో మార్పు జరగడంవల్లే అక్కడి పరిస్థితులు చక్కదిద్దుకుంటాయని.. అదే ఉత్తమమైన విషయమని అభిప్రాయపడ్డారు. త్వరలోనే అదికూడా జరిగే అవకాశం ఉన్నట్టు తెలిపారు. 47 ఏళ్లుగా చర్చల పేరుతో వారు మాట్లాడుతూనే ఉన్నారని.. ఈలోగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇకపై ఈ విషయంలో ఆలస్యం చేయదలుచుకోలేదని పేర్కొన్నారు. అయితే నూతన పాలకులను ఇరాన్ ప్రజలే ఎన్నుకుంటారన్నారు. అణు ఒప్పందంపై ప్రస్తుతం ఇరాన్‌తో జరుగుతోన్న చర్చలు విజయవంతమవుతాయని తాను భావిస్తున్నానని.. కానీ అవి విఫలమైన రోజు ఇరాన్ చరిత్రలో ఓ చెడు రోజుగా నిలిచిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు సూచించినట్టు




తెలిపారు. అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమాన వాహక నౌకలను ఇరాన్‌వైపు తరలివస్తున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడంతో.. ఏ క్షణాన ఏం జరగుతుందోనని పశ్చిమాసియా దేశాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

**ఆందోళనలు కొనసాగించండి: పహ్లావి**

ఇరాన్‌లో నిరసనలు మరింత తీవ్రం చేయాలని ప్రవాసంలో తలదాచుకున్న ఆ దేశ యువరాజు రెజా పహ్లావి ప్రజలకు పిలుపునిచ్చారు. నిరసనకారులపై ఇటీవల ప్రభుత్వం చేపట్టిన అణచివేత చర్యలకు వ్యతిరేకంగా ప్రజలంతా వీధుల్లోకి వచ్చి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయాలన్నారు. ఇరాన్ ప్రజలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా ప్రపంచ దేశాలు అండగా ఉంటాయని పేర్కొన్నారు.

# పన్నూ హత్యకు కుట్ర కేసు..

**- నేరాన్ని అంగీకరించిన నిఖిల్ గుప్తా**
**- తాజా పరిణామాలపై స్పందించని భారత్**



ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత సిఖ్స్ ఫర్ జస్టిస్ నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర పన్నిన కేసులో భారత్‌కు చెందిన నిఖిల్ గుప్తాపై అభియోగాలు దాఖలైన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మన్‌హాటన్‌లోని ఫెడరల్ కోర్టులో నిఖిల్ గుప్తా తన నేరాన్ని అంగీకరించాడు. ఈమేరకు అమెరికా అటార్నీ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. దాని ప్రకారం.. గురువారం గుప్తా యూఎస్ మెజిస్ట్రేట్ జడ్జి సారా నెట్‌బర్న్ ముందు హాజరయ్యారు. ఈక్రమంలో కిరాయి తీసుకొని పన్నూని హత్య చేయడానికి ఒప్పుకోవడం, దానికి ప్లాన్ చేయడంతోపాటు మనీలాండరింగ్ కుట్రవంటి మూడు నేరారోపణలను అతడు అంగీకరించాడు. వీటన్నింటికీ కలిపి అతడికి 40 ఏళ్లకుపైగా జైలు శిక్ష పడనున్నట్టు తెలుస్తోంది. ఈ కేసుపై మే 29న న్యాయస్థానం శిక్ష విధించనుంది. తాజా పరిణామాలపై గుప్తా తరఫు న్యాయవాదులు ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు.

అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని భగ్నం చేశామని గతంలో అగ్రరాజ్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కుట్ర కేసులో భారత్‌కు చెందిన నిఖిల్ గుప్తా ప్రమేయం ఉందంటూ అమెరికా అటార్నీ కార్యాలయం ఆరోపించింది. ఇందుకోసం అతడికి ఓ భారత ప్రభుత్వ అధికారినుంచి ఆదేశాలు అందాయని ఆరోపణలు చేసింది. ఈక్రమంలోనే చెక్ రిపబ్లిక్ అధికారులు గుప్తాను అరెస్టు చేశారు. తర్వాత అమెరికా ఒత్తిడి నేపథ్యంలో అతడిని అగ్రరాజ్యానికి అప్పగించారు. భారత ప్రభుత్వాధికారిపై అమెరికా చేసిన ఆరోపణలను కేంద్రం తీవ్రంగా ఖండించింది. ఈ కేసులో అత్యున్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కాగా, తాజా పరిణామాలపై భారత్ ఇప్పటివరకు స్పందించలేదు.

# బంగ్లాలో ముగ్గురు మైనార్టీల విజయం

**పార్లమెంట్‌లో హిందువులకు ప్రాధాన్యం దక్కినట్టే**



బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ తన కేతనాన్ని ఎగరేసింది. అధికారం చేజిక్కించుకున్న బీఎన్‌పీ తరఫున ముగ్గురు హిందువులూ విజయం సాధించారు. మొత్తం ఆరుగురు మైనారిటీలకు బీఎన్‌పీ టిక్కెట్లివ్వగా అందులో నలుగురు గెలిచారు. వారిలో ముగ్గురు హిందువులున్నారు. దీంతో ఆ పార్టీ మైనార్టీలకు కూడా ప్రాధాన్యం ఇచ్చినట్టైంది. బంగ్లాదేశ్ పార్లమెంట్‌లో హిందువులకు ప్రాతినిధ్యం దక్కింది. 13వ పార్లమెంటరీ ఎన్నికల్లో బీఎన్‌పీ.. మిత్రపక్షాలతో కలిసి 209 సీట్లలో విజయం సాధించింది. తారిఖ్ రహమాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. బీఎన్‌పీ తరఫున ఢాకా-3 స్థానంనుంచి హిందువు, సీనియర్ లీడర్ అయిన గయేశ్వర్ చంద్రరాయ్ విజయం సాధించారు. ఆయనకు 99,163 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, జమాత్ పార్టీ అభ్యర్థి ఎండీ షాహినూర్ ఇస్లాంకు 83,264 ఓట్లు వచ్చాయి. ఈయన గతంలో బీఎన్‌పీ తరఫున కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. మరో హిందువు, బీఎన్‌పీ వైస్ ఛైర్మన్ నితాయ్ రాయ్ చౌదురి మగుర-2 స్థానంనుంచి భారీ మెజారిటీతో గెలిచారు. ఆయనకు 147,896 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, జమాత్ పార్టీ అభ్యర్థి ముస్తాహిద్ బిల్లాకు 117,018 ఓట్లు వచ్చాయి. రంగమతి అనే మరోస్థానం నుంచి అడ్వకేట్ అయిన దీపెన్ దేవాన్ అనే హిందూ అభ్యర్థి 31,222 ఓట్లతో గెలుపొందారు. ఆయన తన సమీప ఇండిపెండెంట్ అభ్యర్థి పహేల్ చక్మాపై గెలిచారు. చక్మాకు 21,544 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక ప్రతిపక్షానికే పరిమితమైన జమాతే ఇస్లామీ పార్టీ మొత్తం సీట్లలో ఒకే హిందువును అభ్యర్థిగా నిలిపింది. క్రిష్ణ నంది అనే హిందువు ఖుల్నా-1 స్థానంనుంచి పోటీ చేయగా, బీఎన్‌పీ అభ్యర్థి అమీర్ ఎజాజ్ ఖాన్ చేతిలో ఓడిపోయారు. బంగ్లా ఎన్నికల్లో వివిధ పార్టీలు, స్వతంత్రులు మొత్తం కలిపి 79మంది పోటీ చేశారు.


## అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యం



అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యమయ్యాడు. కర్ణాటకకు చెందిన సాకేత్ శ్రీనివాసయ్య (22) ఫిబ్రవరి 9నుంచి కన్పించకుండా పోయాడు. దీంతో అతడి కోసం పోలీసులు గాలింపుచర్యలు చేపట్టారు. సాకేత్ బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అతడు చివరిసారిగా క్యాంపస్‌కు కిలోమీటరు దూరంలో ఉన్న లేక్ అంజా సమీపంలో కన్పించినట్టు తెలుస్తోంది. అక్కడ అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాక్‌ప్యాక్‌లను అధికారులు గుర్తించారు. అతడిని గుర్తించేందుకు స్నేహితులతో కలిసి స్థానిక అధికారులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. సాకేత్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నామని, వారికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చింది. అమెరికా అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపింది.

## ఎప్‌స్టీన్‌తో రుయెమ్లర్ బంధం

**గోల్డ్‌మన్ సాక్స్ న్యాయవాదిగా రాజీనామా**



అంతర్జాతీయ లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రపంచ ప్రసిద్ధ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు, ఆర్థిక సేవల సంస్థ అయిన గోల్డ్‌మన్ సాక్సుకు న్యాయవాదిగా ఉన్న కేతీ రుయెమ్లర్ తన పదవికి రాజీనామా చేశారు. ఎప్‌స్టీన్‌కు తాను రాసిన ఈమెయిళ్లు బయటపడిన నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎప్‌స్టీన్, రుయెమ్లర్ మధ్య గాఢానుబంధం ఉన్నట్టు వారి మధ్య సాగిన ఈమెయిళ్ల ద్వారా అవగతం అవుతోంది. తన ఈమెయిళ్లలో ఆమె ఎప్‌స్టీన్‌ను పెద్దన్నగా అభివర్ణించారు. పదవిని వదిలేది లేదని, తన ప్రస్తావన ఉన్న ఈమెయిళ్లతో తనకు సంబంధమే లేదని చెబుతూ వచ్చిన రుయెమ్లర్.. చివరకు తన నిర్ణయాన్ని మార్చుకోక తప్పలేదు. బరాక్ ఒబామా హయాంలో ఆమె శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుని వ్యక్తిగత న్యాయవాదిగా పనిచేశారు. తదనంతర కాలంలో ఎప్‌స్టీన్‌నుంచి ఆమె అనేక ఖరీదైన బహుమతులు అందుకున్నారు. ఆర్థిక సేవల సంస్థలు ప్రైవేటు వ్యక్తుల నుంచి బహుమతులు పొందరాదన్న నియమాన్ని అమెరికా ఆర్థిక సేవల రంగంలో తప్పనిసరిగా పాటిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే రుయెమ్లర్ తన పదవికి రాజీనామా చేయక తప్పని పరిస్థితి తలెత్తింది. 2008లోనే లైంగిక నేరగాడిగా కోర్టు నిర్ధారించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ఎందరో బాలికలను, మహిళలను లొంగదీసుకొని వారిని పలువురు ప్రపంచ నేతలకు ఎరగా వేసిన సంగతి తెలిసిందే. ఎప్ స్టీన్ ఫైళ్ల వ్యవహారం పలు దేశాల్లో రాజకీయ సంక్షోభానికి దారి తీసింది.

## బంగ్లా ప్రయోజనాలే ప్రాధాన్యం

**గెలుపు తరువాత తొలి ప్రసంగంలో తారిఖ్ రెహమాన్**

సార్వత్రిక ఎన్నికల్లో విజయం తర్వాత బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్మన్ తారిఖ్ రెహమాన్ తొలి ప్రసంగం చేశారు. దేశ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం అని వెల్లడించారు. "ఈ విజయం బంగ్లాదేశకు చెందుతుంది. ఇప్పుడు మనమంతా స్వేచ్ఛను పొందాం. హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకున్నాం. ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారికోసం ఈ విజయాన్ని అంకితమిస్తున్నాను. బంగ్లాదేశ్, ప్రజల ప్రయోజనాలే దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయి" అని వెల్లడించారు. భారత్, చైనావంటి ప్రాంతీయ శక్తులతో సంబంధాల్లో సమతుల్యత పాటిస్తామని గతంలో తారిఖ్ వెల్లడించారు. ఇటీవల కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే జమాత్-ఏ-ఇస్లామీ పార్టీని తారిఖ్ దూరం పెట్టడంతో.. మనదేశంతో రెహమాన్ సానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉందనే అభిప్రాయం ఉంది. అలాగే భారత్ ప్రయోజనాలను గౌరవిస్తామని స్వయంగా ఆయనే గతంలో వెల్లడించారు. రెండు దేశాల నిర్ణయాలపై ఆధారపడి తమ బంధం కొనసాగుతుందని చెప్పారు. ఇదిలా ఉంటే.. ప్రమాణస్వీకార కార్యక్రమానికి దక్షిణాసియా దేశాల నేతలకు ఆహ్వానం పంపాలని బీఎన్‌పీ యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

# భారత్-పాక్ మ్యాచ్ రద్దయితే?

టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా భారత్-పాకిస్థాన్ జట్లు కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా ఆదివారం తల పడనున్నాయి. వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. పాక్‌పై గెలిచి గెలుపు జోరును కొనసాగించాలని చూస్తోంది. ఈ మ్యాచ్ కోసం దేశమంతా ఎదురుచూస్తోంది. అవకాశం దొరికినప్పుడల్లా పాక్‌పై పగ తీర్చుకోవాలనుకుంటారు భారత అభిమానులు. మైదానంలో భారత బ్యాటర్లు చెలరేగితే తామే కత్తి పట్టి యుద్ధం చేసినట్టుగా ఫీలవుతుంటారు. అలాంటి రసవత్తర పోరుకు సమయం దగ్గర పడింది. అయితే రేపు జరగనున్న భారత్-పాక్ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉందని వార్తలు వస్తున్నాయి. అదే జరిగి ఈ మ్యాచ్ రద్దైతే పరిస్థితి ఏంటనే దానిపై ఆసక్తి నెలకొంది. రిజర్వ్ డే లేనందున మ్యాచ్ జరగకపోతే మరో రోజు ఈ మ్యాచ్ నిర్వహించే పరిస్థితి లేదు. దీంతో వర్షం పడకుండా ఉండాలని అభిమానులు కోరుకుంటున్నారు.

**నేరుగా సూపర్ 8కు..**

ఒకవేళ వర్షం కారణంగా ఈ మ్యాచ్ రద్దు అయితే భారత్, పాకిస్థాన్‌లకు చెరొక పాయింట్



దక్కుతుంది. ఇప్పటికే ఇరు జట్లు చెరో రెండు మ్యాచ్‌లు గెలిచి నాలుగు పాయింట్లతో ఉన్నాయి. అప్పుడు భారత్, పాక్ ఖాతాల్లోకి 5 పాయింట్లు చేరుతాయి. ఇరు జట్లు నేరుగా సూపర్ 8కి క్వాలిఫై అవుతాయి. గ్రూప్ ఏలోని మిగతా జట్లు యూఎస్ఏ, నెదర్లాండ్స్ మూడు మ్యాచ్‌లు ఆడి ఓ మ్యాచ్‌లో గెలిచాయి. దీంతో వాటి ఖాతాలో తలో రెండు పాయింట్లు ఉన్నాయి. నమీబియా రెండు మ్యాచుల్లోనూ ఓడి సున్నా పాయింట్లతో ఉంది. ఒకవేళ వర్షం వల్ల మ్యాచ్ ఆగిపోయే పరిస్థితే వస్తే.. శ్రీలంక క్రికెట్ బోర్డుకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. టికెట్ల రూపంలో వచ్చే ఆదాయాన్ని కూడా బోర్డు కోల్పోనుంది. ఇప్పటివరకు మ్యాచే ఆడనని మొండిపట్టు పట్టిన

**- కొలంబో పిచ్‌కు వర్షం ముప్పు**

పాక్.. ఎట్టకేలకు ఆడేందుకు ఒప్పుకుందని ఆనందపడేలోపే వరుణుడి రూపంలో మరో ప్రమాదం పొంచి ఉంది. ఈ మ్యాచ్ వర్షార్పణం కాకుండా సాఫీగా జరగాలని అభిమానులు కోరుకుంటున్నారు. కాగా ఈ మ్యాచ్‌లో స్పిన్నర్లు కీలకం కానున్నారు. భారత్‌కు అక్షర పటేల్, వరుణ్‌చక్రవర్తి ఉన్నారు. పాక్ జట్టులో ఉస్మాన్ తారిక్‌తో పాటు అబ్రార్ అహ్మద్, నవాజ్, షాదాబ్ ఖాన్ కీలకం.



## స్కాట్లాండ్‌పై ఇంగ్లండ్ ఘన విజయం



టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఇంగ్లండ్, స్కాట్లాండ్ మధ్య మ్యాచ్ జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో మొదట బ్యాటింగ్ కుదిగిన స్కాట్లాండ్ 19.4 ఓవర్లలో 152 పరుగులకు ఆలౌటైంది. రిచీ బెరింగ్‌టన్ (32 బంతుల్లో 49) తృటిలో అర్ధ సెంచరీ మిస్ చేసుకున్నాడు. అలానే మైకెల్ జోన్స్ (20 బంతుల్లో 33 పరుగులు), టామ్ బ్రూస్ (18 బంతుల్లో 24 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఇంగ్లండ్ బౌలర్ల లో అదిల్ రషీద్ 3 వికెట్లు పడగొట్టాడు. అలానే జోఫ్రా ఆర్చర్, లియామ్ డాసన్ చెరో రెండు వికెట్లు సాధించగా జేమీ ఓవర్టన్, సామ్ కరన్ ఒక్కో వికెట్ తీశారు. అనంతరం ఇంగ్లండ్ 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

## టెన్త్ పరీక్షలకు సిద్ధమవుతున్న సూర్యవంశీ!



భారత క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నాడు. బీహార్‌లోని సమస్తిపుర్‌లోని పోడార్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పరీక్షలకు హాజరుకానున్నాడు. అయితే ఈ విషయంపై స్కూల్ ప్రిన్సిపల్ నీల్ కిశోర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 17 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇది క్రికెట్ మైదానం కాదు.. అకాడ మిక్ పిచ్. అందరి విద్యార్థుల్లాగానే వైభవ్ కూడా పరీక్షలు రాయనున్నాడు. అయితే వైభవ్ క్రికెటర్ కాబట్టి అందుకు తగ్గట్టుగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇతర విద్యార్థులకు పరీక్షలు రాయడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసు కుంటున్నామని ప్రిన్సిపల్ వెల్లడించారు. అండర్ 19 ప్రపంచ కప్ 2026లో వైభవ్ సూర్యవంశీ సంచలన ఇన్నింగ్స్ ఆడిన విషయం తెలిసిందే. హరారే వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్‌లో 15 ఫోర్లు, 15 సిక్సర్ల సాయంతో 80 బంతుల్లోనే 175 పరుగులు చేసి అదరహో అనిపించాడు. అండర్19 వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఇక గతేడాది ఐపీఎల్‌లో రాజస్థాన్ తరపున ఆడిన ఈ బీహార్ కుర్రాడు.. 35 బంతుల్లోనే సెంచరీ చేసి అందరి దృష్టిని ఆకర్షించిన విషయం తెలిసిందే.

# మార్‌క్రమ్ విధ్వంసం

**- న్యూజిలాండ్‌పై దక్షిణాఫ్రికా ఘనవిజయం**





అహ్మదాబాద్: టీ20 ప్రపంచకప్‌లో శనివారం కీలకమైన పోరులో న్యూజిలాండ్‌పై దక్షిణాఫ్రికా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. ఆ జట్టులో చాప్‌మన్ 48, డారెల్ మిచెల్ 31 పరుగులు చేశారు. అనంతరం దక్షిణాఫ్రికా 17.1 ఓవర్ల లోనే కేవలం 3 వికెట్లను మాత్రమే కోల్పోయి టార్గెట్‌ను ఛేదించింది. కెప్టెన్ ఐడెన్ మార్‌క్రమ్ (86 పరుగులు, 8 ఫోర్లు, 4 సిక్సులు) సూపర్ ఇన్నింగ్స్ సఫారీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. క్వింటన్ డికాక్ (20), రికెల్టన్ (21), డేవాల్డ్ బ్రెవిస్ (21), డేవిడ్ మిల్లర్ (24లి) రాణించారు. కివీస్ బౌలర్లలో లాకీ ఫెర్గూసన్, జేమ్స్ నీషమ్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీశారు. కీలకమైన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలుపుతో ఆశలు సజీవం చేసుకుంది.

# చెలరేగిన ఐర్లాండ్ బ్యాటర్లు..

**- 96 పరుగుల తేడాతో ఒమన్‌పై విజయం**



టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో 96 పరుగుల తేడాతో ఐర్లాండ్ ఘన విజయం సాధించింది. ఇవాళ(శనివారం) కొలంబో వేదికగా ఒమన్, ఐర్లాండ్ జట్లు తలపడ్డాయి. ఈ క్రమంలో టాస్ గెలిచిన ఒమన్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్ల లో 5 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసింది. ఐర్లాండ్ బ్యాటర్ లోర్కాన్ టక్కర్(51 బంతుల్లో 94) చెలరేగి ఆడాడు. అనంతరం ఛేదనలో ఒమన్ తడబడింది. 18 ఓవర్లలో 139 పరుగులకు ఆలౌటైంది. ఒమన్ బ్యాటర్లలో అమీర్ కలీమ్ (29 బంతుల్లో 50 పరుగులు), హమ్మద్ మీర్జా (37 బంతుల్లో 46 పరుగులు) మాత్రమే రాణించారు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో జాషువా లిటిల్ 3 వికెట్లు తీసుకున్నాడు. మాథ్యూ హంఫ్రీస్, బారీ మెక్‌కార్తీ చెరో రెండు, జార్జి డాక్రెల్ ఒక వికెట్ తీసుకున్నారు. అంతకంటే ముందు బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 235 పరుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్ లో కెప్టెన్ లోర్కాన్ టక్కర్ (94) తృటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. గారెత్ డెలానీ (30 బంతుల్లో 56 పరుగులు) అర్ధ సెంచరీతో రాణించాడు. టక్కర్, గారెత్ డెలానీ ఐదో వికెట్‌కు 56 బంతుల్లో 101 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. చివర్లో జార్జ్ డాక్రెల్ (9 బంతుల్లో 35 పరుగులు) ఒమన్ బౌలర్లపై విరుచు కుపడ్డాడు. ఆఖరి ఓవర్లో వరుసగా మూడు సిక్స్‌లు బాదాడు. లోరాన్ టక్కర్, జార్జ్ జోడీ 19 బంతుల్లో 70 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ఇక ఒమన్ బౌలర్లలో షకీల్ అహ్మద్ మూడు, నదీమ్ ఖాన్, షా ఫైసల్ తలో వికెట్ సాధించారు. ఐర్లాండ్ బ్యాటర్ లోర్కాన్ టక్కర్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 15 ఫిబ్రవరి 2026 IX


# వారంలో ఓటీటీకి 'చథా పచ్చ'

మలయాళ సినిమా ఇండస్ట్రీనుంచి మరో ఇంట్రెస్టింగ్ మూవీ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లోకి వచ్చేస్తోంది. అద్వైత్ నాయర్ దర్శకత్వంలో అర్జున్ అశోకన్, రోషన్ మాథ్యూ, విషాక్ నాయర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'చథా పచ్చ' ఓటీటీ రిలీజ్ డేట్‌ను నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.30కోట్లకు పైగా వసూళ్లు సాధించి హిట్ అనిపించుకున్న ఈ చిత్రం, ఫిబ్రవరి 19నుంచి స్ట్రీమింగ్ కానుంది.

ఈ సినిమా కేవలం మలయాళంలోనే కాకుండా తెలుగు, హిందీ, కన్నడ మరియు తమిళ భాషల్లోనూ ఒకేసారి అందుబాటులోకి రానుంది. డబ్ల్యుడబ్ల్యుఈ తరహా రెజ్లింగ్ క్లబ్‌ను స్థాపించే ముగ్గురు సోదరుల కథతో సాగే ఈ యాక్షన్ కామెడీ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది.

మెగాస్టార్ మమ్ముట్టి ఈ చిత్రంలో స్పెషల్ క్యామియో రోల్ చేయడం గమనార్హం. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, సినిమా తెలుగు వెర్షన్ ఫిబ్రవరి 13నే థియేటర్లలో విడుదలైంది. అయితే బాక్సాఫీస్ వద్ద దీనికి ఆశించినస్థాయిలో స్పందన లభించలేదు. థియేటర్లోకి వచ్చిన వారం కూడా గడవకముందే ఇది డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లోకి వచ్చేస్తుండటం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. శంకర్–ఎహసాన్–లాయ్ సంగీతం అందించిన సినిమాకు ఓటీటీలో ఎలాంటి ఆదరణ దక్కుతుందో చూడాలి.






# ..ఇది' కొత్త ప్రయోగమే!

'హిట్', 'హిట్ 2', 'సైంధవ్', 'హిట్ 3'వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ తెచ్చుకున్నాడు దర్శకుడు శైలేష్ కొలను. వరుసగా ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్లతో మెప్పించిన ఈ దర్శకుడు.. ఈసారి రూటుమార్చి స్వచ్ఛమైన ప్రేమకథను తెరకెక్కిస్తున్నాడు. వాలెంటైన్స్ డే సందర్భంగా చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. తాజాగా దీనికి సంబంధించి స్పెషల్ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఇక సినిమాలో రోషన్ మేక హీరోగా నటిస్తుండగా 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటిస్తోంది. గ్లింప్స్‌లో హీరో రోషన్, అతని తల్లి పాత్రలో నటించిన దేవ దర్శిని మధ్య సాగే సరదా సంభాషణ ఆకట్టుకుంటోంది. "చూడటానికి ఇంత బాగున్నావు కదా.. ఇంకా సింగిల్‌గా ఎందుకున్నావు?" అని తల్లి అడిగిన ప్రశ్నకు, "నేటికాలంలో మగాళ్లకు పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నాయో" హీరో వివరిస్తాడు. ఇటీవల భార్యల చేతిలో భర్తలు దారుణంగా హత్యకు గురైన సంఘటనలను గుర్తు చేస్తూనే.. సిట్యుయేషన్‌షిప్, రెడ్ ఫ్లాగ్, గ్రీన్ ఫ్లాగ్‌వంటి మోడ్రన్ రిలేషన్‌షిప్ పదాల గురించి మాట్లాడటం యువతను ఆకట్టుకుంటుంది.

గ్లింప్స్ చివర్లో కాఫీ షాప్ నడుపుతున్న హీరోయిన్ ప్రీతి ముకుందన్ ఎంట్రీ ఇవ్వడం, ఇద్దరి మధ్య చూపులు కలవడం సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన ఆహ్లాదకర మైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ దృశ్యాలకు ప్రాణం పోసింది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ దసరా–2026 కానుకగా విడుదల కానుంది.

# ఆ పాత్రకు నన్ను అప్రోచ్ కాలేదు

కథానాయకుడిగానే కాదు, ప్రత్యేక పాత్రల్లోనూ మెరుస్తున్నారు నాగార్జున. ఇటీవల 'కూలీ'లో ప్రతినాయకుడు సిమన్ పాత్రలో నటించి మెప్పించారు. సినిమా ఫలితం ఎలా ఉన్నా, ఆయన పాత్ర, నట నకు మంచి మార్కులు పడ్డాయి. ఈ నేప థ్యంలో నాగార్జున ఓ మంచి అవకాశాన్ని పోగొట్టుకున్నారంటూ సామాజిక మాధ్య మాల వేదికగా వార్తలుహల్‌చల్ చేశాయి. తాజా బాలీవుడ్ సంచలనం 'ధురంధర్'. రణ్‌వీర్ సింగ్ కథానాయ కుడిగా ఆదిత్యధర్ రూపొందించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందు కుంది. ఇందులో రెహమాన్ డెకాయిత్ పాత్రలో అక్షయ్ ఖన్నా అదరగొట్టారు. ఈ పాత్ర కోసం చిత్ర బృందం నాగార్జునను సంప్రదిం చిందని వార్తలు వచ్చాయి. 'కూలీ' కారణంగానే 'ధురంధర్'లో రెహమాన్ పాత్రను వదులుకున్నారంటూ పలు వార్తలు రాసుకొచ్చారు. దీనిపై నాగార్జున స్పందించారు. అక్షయ్ ఖన్నా పాత్రను మీకు ఆఫర్ చేశారట నిజమేనా? అని ప్రశ్నించగా 'అలాంటిదేమీ లేదు. నాకు ఎవరూ ఏ పాత్ర చేయమనీ అడగ లేదు. అయితే, 'ధురంధర్' సూపర్ మూవీ. ఆదిత్యధర్ అద్భుతంగా దర్శ కత్వం వహించారు. ఆయన తీసిన 'ఉరి' మూవీ కూడా ఇష్టమే. 'ధురంధర్'లో అందరూ చక్కగా నటించారు. అక్షయఖన్నా నటన సినిమాకే హైలైట్. సీక్వెల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. అది కూడా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని అన్నారు.



ఇక నాగ్ 100వ సినిమా గురించి అడగ్గా 'మేమేమీ తొందరపడటం లేదు. సినిమా చకచకా పూర్తిచేసేయాలన్న ఆలో చన లేదు.దానిని ప్రత్యేక మూవీగా తీర్చి దిద్దాలనుకుంటున్నాం. 'ధురంధర్' చూసి న తర్వాత ఒక విషయమైతే అర్థమైంది. ప్రేక్షకులు అంతర్జాతీయ ప్రమా ణాలతో తీసిన కథలను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు" అని అన్నారు. ప్రస్తుతం నాగ్ తన 100వ సినిమా కింగ్100'పై దృష్టి సారించారు.

కార్తీక్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న మూవీని యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్నారు. మరోవైపు 'ధురంధర్2' విడుదలకు రెడీ అవుతోంది. మార్చి 19న ఈ మూవీ హిందీతోపాటు, తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల కానుంది.




## హిట్‌పెయిర్‌తో
# 'బ్యాండ్‌మేళం'

టాలీవుడ్ యంగ్ పెయిర్ హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటిస్తున్న లేటెస్ట్ లవ్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ 'బ్యాండ్‌మేళం'. కొత్త దర్శకుడు సతీష్ జవ్వాజి తెరకెక్కిస్తున్న చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ రచయిత కోన వెంకట్ సమర్పిస్తున్నారు. కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్యలు నిర్మిస్తున్న సినిమా ప్రస్తుతం యువ ప్రేక్షకుల్లో మంచి బజ్ సొంతం చేసుకుంది. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్రబృందం 'బ్యాండ్‌మేళం' స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. గ్లింప్స్‌లో హీరో తన ప్రేమను వ్యక్తపరుస్తూ చెప్పిన ఎమోషనల్ డైలాగ్స్ ప్రేక్షకులను హత్తుకునేలా ఉన్నాయి. రొమాంటిక్ టోన్‌తోపాటు భావోద్వేగ సన్నివేశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. విడుదలైన కొన్ని గంటల్లోనే గ్లింప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం విశేషం. 'బ్యాండ్‌మేళం' పూర్తిస్థాయి ప్రేమకథగా ఉండబోతున్నప్పటికీ, ఇందులో కుటుంబ భావోద్వేగాలకు కూడా పెద్దపీట వేసినట్టు గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. యువతను ఆకట్టుకునే రొమాన్స్‌తోపాటు హృదయాన్ని తాకే ఎమోషనల్ కంటెంట్ సినిమాకు ప్రధాన బలంగా నిలవనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇంతకుముందు 'కోర్ట్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రోషన్–శ్రీదేవి జంట మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడం ప్రాజెక్ట్‌కు ప్లస్ పాయింట్. ఆ సినిమాతో ఏర్పడిన క్రేజ్ 'బ్యాండ్‌మేళం'పైనా ప్రభావం చూపుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

## నవ్వించే..
# 'హే భవాన్'?



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న సక్సెస్‌ఫుల్ ద్వయం బన్నీ వాస్, వంశీ నందిపాటి. 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న తాజా చిత్రం 'హే భగవాన్'. సుహాస్, శివానీ నగరం ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రానికి గోపీ అచ్చర దర్శకుడు. ఫిబ్రవరి 20న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత వంశీ నందిపాటి మీడియాతో ముచ్చటించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "ఇది అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్. సినిమాలో 'బిజినెస్' అనే ఎలిమెంట్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఒక కొడుకు తన తండ్రిని అర్థం చేసుకోవడానికి ఆ పాయింట్ ఎలా ఉపయోగపడిందనేది కథ. సినిమాలో ఫన్ ఎంత ఉంటుందో, ఎమోషన్ అంతే ఉంటుంది. ప్రతి ఒక్కరినీ కడుపుబ్బ నవ్విస్తూనే, హృదయానికి హత్తుకునేలా సినిమా సాగుతుంది" అన్నారు. ఇక –సినిమా టైటిల్ విషయంలో సెన్సార్ బోర్డు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు వంశీ వెల్లడించారు. "సినిమాలో తండ్రి పాత్ర పేరు భగవాన్. అందుకే 'హే భగవాన్' అని పెట్టాం. అయితే సెన్సార్ బోర్డు ఇది సెన్సిటివ్ టైటిల్ అని భావిస్తుండటంతో, చర్చలు జరుగుతున్నాయి. అవసరమైతే టైటిల్‌ను 'హే భవాన్'గా మార్చే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు.